

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

19-11-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 289, పేజీలు : 12 వెల : 8.00


గాజాలో 12వేలు దాటిన మృతులు

5లో

ధూమపానంతో యేటా 13 లక్షల కేన్సర్ మరణాలు!

# ఆలయాల్లో అవినీతికి చెక్



● ప్రత్యేక చర్యలు చేపట్టిన ప్రభుత్వం ● కనకదుర్గమ్మ ఆలయానికి రూ. 225 కోట్లు ● అర్చకులకు కనీస వేతనాలు ● ప్రతి గుడిలో సిసి కెమెరాలు: సిఎం జగన్

**విజయవాడ,నవంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** దేవాలయాల్లో అవినీతిని నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలను చేపట్టింది. ఇప్పటికే టెంపుల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. ఈ వ్యవస్థను పకడ్బందిగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంది. సిస్టమ్ అమలు పూర్తి పర్యవేక్షణను ఏర్పాటు చేసింది. దేవాదాయ శాఖాధికారులతో సిఎం జగన్ తరచు ఇంట్రాక్ట్ అవుతున్నారు. ఈ సందర్భంగా జగన్ అధికారులతో మాట్లాడుతూ దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు, అత్యున్నత భావజాలానికి వారసత్వ సంపదలన్నారు. వీటి విశిష్టతను కాపాడుకోవడంతో పాటుగా మరింతగా అభివృద్ధి చేయాల్సి వుందన్నారు.

ఆధ్యాతికత చింతనకు, అలౌకిక భావనానంద చింతనకు ఇవినిలయాలన్నారు. వీటిఅభివృద్ధితో పాటుగా కార్యనిర్వాహణ ఎంతో ముఖ్యమన్నారు. దేవాలయాలకు సంబంధించిన సమాచారంలో పారదర్శకత ఉండాలన్నారు. ఎక్కడా అవినీతికి అవకతవకలకు అవకాశం ఉండకూడదన్నారు. ఆలయాలకు వచ్చే ఆదాయం, అక్కడ దైవపరమైన అన్ని సేవలు, దేవాయాల సమాచారం, ఆన్‌లైన్ సర్వీసులు, యాత్రికులకు అవసరమైన సేవలు, దేవాలయాల ప్రొఫైల్స్, ఆస్తుల నిర్వహణ, క్యాలెండరు, అర్జిత, ఇతర సేవలు, పర్వదినాల నిర్వహణ, ఆదాయం, ఖర్చుల వివరాలు, డాష్‌బోర్డు, సిబ్బంది వివరాలు అన్నికుడా టెంపుల్ మేనేజ్‌మెంట్ వ్యవస్థలో ఉంటాయని తెలిపారు. సిఎం జగన్ ఆదేశాలతో దేవాలయాల్లో అన్ని వసతుల కల్పనతో పాటుగా భద్రత కోసం సిసి కేమెరాల వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చింది. దేవాలయాల్లో భక్తులకు ఇబ్బంది కలుగకుండా సదుపాయాలు అందుబాటులో ఉంచేందుకు సిఎం జగన్ సూచనలను అనుసరించి ఏర్పాట్లు చేసారు. ముఖ్యంగా ఆలయాలపై భద్రతా వర్గాలు నిరంతర నిఘా ఉండాలన్నారు. ప్రతి దేవాలయంలోను విద్యుత్తు, మంచినీటి సమస్యల తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఆలయాల పవిత్రను కాపాడే దిశలో చర్యలు తీసుకోవాలని దేవాదాయశాఖ అధికారులకు సిఎం ఆదేశాలు జారీ చేసారు. ఫలానా దేవాలయంలో సదుపాయాల కొరత వుందనే విమర్శలు పదే. పదే తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు.

దేవాలయాలకు సంబంధించి కార్యనిర్వాహణపై ఎటువంటి విమర్శలకు, అభియోగాలకు తావుండకూడదన్నారు. ఇందులో భాగంగానే ఏ ఆలయంపై అభియోగాలు వచ్చిన ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తోందన్నారు. నిష్పాక్షికంగా విచారణను నిర్వహిస్తోందన్నారు. ఈ విషయంలో ఉపేక్షకు తావులేదన్నారు. ఆలయాల పవిత్రతకు ఇబ్బంది కలిగించినప్పటికి సహించేది లేదన్నారు. రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి పూర్తి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అత్యంత పురాతనమైన, ప్రాచీనమైన ఆలయాలకు పూర్వ

≫2



# నువ్వా..నేనా!

## నేడే వరల్డ్ కప్ మహా సంగ్రామం

ఉత్కంఠ భరితంగా మ్యాచ్

భారత్, ఆస్ట్రేలియా మధ్య హోరాహోరీ

ఆసిస్‌ను చావు దెబ్బ కొట్టేందుకు రోహిత్ సేన సిద్ధం

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** ఎప్పుడా ఎప్పుడా అని క్రికెట్ ప్రియులు ఎదురు చూస్తున్న వరల్డ్ కప్ మహా సంగ్రామానికి సర్వం సిద్ధమైంది. భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య ప్రతిష్టాత్మకంగా హోరా హోరీగా పోరు జరుగనుండడంతో ఈ పోరులో విశ్వకప్ విజేత ఎవరనేది తీవ్ర ఉత్కంఠగా మారింది. ఈ తుది పోరులో అమీతుమీ తేల్చుకునేందుకు రెండు జట్టు సర్వ శక్తులూ ఒడ్డుతున్నాయి. దీంతో యావత్ భారత్‌తో పాటు, ప్రపంచ దేశాల కళ్లన్నీ అహ్మదాబాద్ నరేంద్ర మోడీ స్టేడియంలో ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతున్న 2023 వరల్డ్‌కప్ టైటిల్ పోరు మీదే ఉన్నాయి. భారత్ విజయం కోసం 130 కోట్ల మంది ప్రజలు, పలు ప్రపంచ దేశాలు టెన్షగా ఎదురు చూస్తున్నాయి. వరల్డ్ కప్ ట్రోఫీని దక్కించుకునేందుకు ఇరు జట్లు ఢీ అంటే ఢీ అనేలా తలపడను న్నాయి. ఏమాత్రం ఏమరు పాటు లేకుండా ముచ్చటగా మూడోసారి ప్రపంచ కప్‌ను గెలిచేందుకు రోహిత్ సేన వ్యూహాలకు పదును పెడుతోంది. రోహిత్ జట్టు వరల్డ్ కప్‌ను సాధించాలని యావత్ భారత్ మొత్తం ఆకాంక్షిస్తూ ఆ క్షణాల కోసం నిరీక్షిస్తోంది. ఇప్పటికే 1983, 2011 ఐసీసీ క్రికెట్ వరల్డ్ కప్ ట్రోఫీని కైవసం చేసుకున్న భారత్ ఇప్పుడు మూడోసారి విశ్వకప్ విజేతగా నిలపాలని కెప్టెన్ రోహిత్ శర్మ నేతృత్వంలోని జట్టు పట్టుదలతో ఉంది. ఇందుకు తన చిరకాల శత్రువు ఆస్ట్రేలియాపై కసి తీర్చుకుని విశ్వకప్ విజేతగా నిలవాలనే పట్టుదలతో ఫైనల్ మ్యాచ్‌కు సిద్ధమైంది. గతంలో వివిధ సందర్భాలో ఆసిస్ చేతిలో ఓటమిని చవి చూసిన భారత్ జట్టు ఈ సారి దాన్ని దెబ్బకు దెబ్బ తీయాలని కంకణం కట్టుకుంది.





శనివారం విశాఖలోని ఎఎస్ రాజా గ్రౌండ్స్‌లో జరిగిన సామాజిక సాధికార బస్సుయాత్ర బహిరంగ సభలో పాల్గొన్న మంత్రి సిదిరి అప్పలరాజు, విశ్వరూప్ తదితరులు. అసంఖ్యాకంగా తరలివచ్చిన జనం

# నాలుగున్నరేళ్లలో మెరుగైన పాలన

జగన్ హయాంకు, చంద్రబాబు హయాంకు తేడా చూడండి: మంత్రి విశ్వరూప్

జగన్ హయాంలో పది హార్బర్‌లు, నాలుగు పోర్టులు: మంత్రి అప్పలరాజు

తూర్పులో విజయవంతంగా సామాజిక, సాధికార బస్సుయాత్ర, సభకు వేలాదిగా తరలివచ్చిన ప్రజలు

**విశాఖజిల్లా (ఆరిలోవ) నవంబరు 18, ప్రభాతవార్త :** ఎటు చూసినా జనమే.. అందరి ముఖాల్లో ఆనందమే, ఆటోలు, టాటా మ్యాజిక్ వ్యాన్‌లు, ట్రాక్టర్లు, కార్లు, బైకులు ఇలా అందుబాటులో ఉన్న వాహనాలపై కొందరు ... నడకదారిలో మరికొందరు.. ఆరిలోవ చివరి బస్టాండ్ నుంచి మొదలుకొని వేల సంఖ్యలో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, సామాజిక వర్గానికి చెందిన ప్రజలు వైఎస్సార్ అభిమానులు, ప్రజా ప్రతినిధులు ఏఎస్ రాజా గ్రౌండ్స్‌లో బహిరంగ సభకు చేరుకున్నారు. విశాఖ పార్లమెంట్ సభ్యుడు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ ఆధ్వర్యంలో సామాజిక సాధికరయాత్ర భారీ ర్యాలీ నడుమ విజయవంతంగా జరిగింది. ఆరిలోవ లాస్ట్ బస్టాప్ నుంచి ఎంవిపి ఏఎస్ రాజా గ్రౌండ్ వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా తోటగరువు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో నాడు-నేడు పనులను రీజనల్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, మంత్రి గుడివాడ అమర్నాథ్, వరదు కళ్యాణి, ధర్మశ్రీ, ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్, మేయర్ గొలగాని హరివెంకట కుమారి పరిశీలించారు. అనంతరం పెదగదిలి జంక్షన్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అక్కడనుండిప్రారంభమైన బస్సు యాత్ర హనుమంతవాక జాతీయ రహదారి

≫2

# 'సెర్ప్' కార్యక్రమాలకు 3 స్కోచ్ అవార్డులు

వైఎస్ఆర్ పెన్షన్ కానుకకు ప్లాటినం అవార్డు

**విజయవాడ(గన్నవరం), నవంబరు 18, ప్రభాతవార్త :** గ్రామీణాభివృద్ధిశాఖ, గ్రామీణపేదరికి నిర్మూలనా సంస్థ(సెర్ప్) చేస్తున్న కార్యక్రమాలకు మూడు స్కోచ్ అవార్డులు దక్కాయి. డిల్లీలో స్కోచ్‌గ్రూప్ నిర్వహించిన జాతీయస్థాయి సమావేశంలో దేశంలోని వివిధ రంగాల్లో ప్రతిభ కనపరచిన ప్రాజెక్టులకు అవార్డులు అందచేసారు. మన రాష్ట్రం నుండి వైఎస్ఆర్ పెన్షన్ కానుక ప్లాటినం అవార్డు దక్కింది. వైఎస్ఆర్ చేయూత మహిళా మార్ట్‌లకు బంగారు పతకం, సెర్ప్ సంస్థాగత నిర్మాణం- సామర్థ్యాల పెంపు కార్యక్రమానికి వెండి పతకం లభించింది. శనివారం న్యూఢిల్లీలో జరిగినకార్యక్రమంలో సెర్ప్ సిఇఒ యండి. ఇంతియాజ్ ఈఅవార్డులను అందుకున్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఆధ్వ

≫2



స్కోచ్ అవార్డు అందుకుంటున్న సెర్ప్ సిఇఒ ఇంతియాజ్

# 'ఫైబర్' నిందితుల ఆస్తుల జప్తుపై తీర్పు రేపటికి వాయిదా

**విజయవాడ,నవంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షనేత చంద్రబాబునాయుడు కీలక నిందితునిగా ఉన్న ఫైబర్‌నెట్ కేసులో నిందితుల ఆస్తులను జప్తు చేయాలని సిఐడి అధికారులు దాఖలు చేసిన పిటిషన్‌పై విజయవాడ ఎసిబి కోర్టు తన తీర్పును ఈ నెల20వ తేదికి వాయిదా వేసింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న ఏ-7 తుమ్మలప్రమీల, ఏ-9గా తుమ్మల గోపిచంద్, ఏ-11 టెరాస్టాప్ కంపెనీ, ఏ-23 నెట్‌టాప్ కంపెనీఎండి కనుమూరి కోటేశ్వర రావులకు చెందిన ఆస్తులను జప్తు చేయాలని కొద్ది రోజుల కితం సీఐడీ పిటిషన్ దాఖలు చేసింది. రాష్ట్రంలో గుంటూరు, విశాఖపట్టణం, తెలంగాణలో హైదారాబాద్‌లో ఉన్న రూ.114 కకోట్ల ఆస్తులను జప్తు చేయాలని కోరింది. సీఐడీ తరపున్యాయవాది చైతన్య ఎసిబి కోర్టులో వాదనలు వినిపించారు. ఏయే ఆస్తులను జప్తు చేయదలిచింది తెలిపారు. నిధుల దుర్వినియోగం 2014లో జరిగితే అంతకు ముందు ఉన్న ఆస్తులను ఎలా జప్తు చేస్తారని న్యాయమూర్తి హిమబిందు ఈ సందర్భంగా సిఐడి న్యాయవాదిని ప్రశ్నించారు. దుర్వినియోగమైన నిధుల మొత్తానికి సంబంధించిన ఆస్తులను జప్తు చేసే అధికారం కోర్టు ఉందని చైతన్య బదులిచ్చారు. సిఐడి వాదనలు ముగియడంతో ఈ కేసులో తీర్పును ఈ నెల 20కి వాయిదా వేస్తున్నట్లు న్యాయమూర్తి హిమబిందు తెలిపారు.

ఆరోగ్యశ్రీ బిల్లులు రూ..300కోట్లు విడుదల

2లో



శనివారం గుంటూరు జిల్లాలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

# గుంతల ఎపికి దారేది?

## టిడిపి-జనసేన ఉమ్మడి ఆందోళన

రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల పరిస్థితిపై నిరసనలు

**అమరావతి, నవంబరు 18, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర రోడ్ల దుస్థితికి నిరసనగా టిడిపి-జనసేన ఆధ్వర్యంలో రెండు రోజులపాటు 'గుంతల ఆంధ్ర ప్రదేశ్‌కు దారేది' కార్యక్రమానికి శ్రీకారంచుట్టారు. కాగా మొదటి రోజులో భాగంగా శనివారం రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి-జనసేన నాయకులు, కార్యకర్తలు ఉమ్మడిగా ఆందోళనలు చేశారు. గుంతల రోడ్లపై ప్రయాణించలేక ప్రజలు ఎంత ఇబ్బందులు పడుతున్నారోకళ్లకు కట్టినట్టు వైఎస్సార్సీ ప్రభుత్వానికి చూపెట్టారు.. పలు చోట్ల ధర్మాలు, పాదయాత్రలు, ర్యాలీలు నిర్వహించి తమ నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రోడ్లు దారుణంగా తయారై గుంతలు పడి ప్రజలు అవస్థలు పడుతున్నారని, అయినా పాలకులు ఇవేమీ పట్టించకుకోకుండా ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని నాయకులు ధ్వజమెత్తారు. ఇతర రాష్ట్రాల వారు ఆంధ్రప్రదేశ్‌కు రావాలంటేనే భయపడుతున్నారని పేర్కొన్నారు. నవ్యాంధ్ర ప్రదేశ్‌ను సమస్యల ఆంధ్రప్రదేశ్‌గా జగన్‌రెడ్డి మార్చారని ఆందోళన చేట్టారు.

**రాష్ట్ర వ్యాప్తంగా సాగిన నిరసన కార్యక్రమాలు:** ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరులో మాజీ మంత్రి దేవినేని ఉమ, రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో టిడిపి- జనసేన నాయకులు రహదారిపై పాదయాత్ర చేసి నిరసన తెలిపారు. నందిగామ నియోజకవరనగం కంచికచర్లలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి ఆధ్వర్యంలో రహదారిపై గుంతలను పరిశీలించి జిపిస్సి డస్ట్‌తో పూడ్చి తమ నిరసన వ్యక్తం చేశారు. విజయవాడ 'తూర్పు'లో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, జనసేన నేత అమ్మిశెట్టి వాసు ఆధ్వర్యంలో టిడిపి-జనసేన నేతలు, కార్యకర్తలో ఆందోళనలోపాల్గొన్నారు. పశ్చిమ గోదావరిజిల్లా అత్తిలి మండలం కేసముద్ర పుగట్టులో మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, రామచంద్రరావు ఆధ్వర్యంలోమూడు కిలోమీటర్ల మేర పాదయాత్ర చేసి రహదారి గుంతల ధర్నా చేపట్టార. అనపర్తిలో నల్లిమల్లి, మర్రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి-జనసేన సంయుక్తంగా సైకిల్ ర్యాలీనిర్వహించారు. అచ్చంపేటలో

≫2

# బడుగుల జీవితాలకు వెలుగు



శనివారం పత్తికొండ సావజిక సాధికార బస్సుయాత్ర బహిరంగ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీదేవమ్మ

అణగారిన వర్గాలకు అన్నీ తానైన సిఎం జగన్: డిప్యూటీ సిఎం అంజాద్ బాషా

సామాజిక, మహిళా సాధికారతలకే పెద్దపీట : మంత్రి ఉషాశ్రీ చరణ్

బిసిలను బ్యాక్‌బోన్‌గా మార్చిన సిఎం జగన్ : మంత్రి గుమ్మనూరు జయరాం

కులవివక్షను రూపు మాపిన ఘనత జగనన్నదే : ఎంపి సంజీవ్‌కుమార్

**పత్తికొండ,నవంబరు 18,ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గంలో సామాజిక సాధికారయాత్ర విజయవంతమైంది. వేలాదిగా జనం తరలి వచ్చారు. ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ఆద్వర్యంలో బహిరంగసభ జరిగింది. పత్తికొండ బహిరంగసభలో డిప్యూటీ సిఎం అంజాద్ భాషా, మంత్రులు గుమ్మనూరు జయరాం, ఉషశ్రీ చరణ్, ఆది మూలపు సురేష్, ఎంపి సంజీవ్‌కుమార్, మాజీ ఎంపి బుట్టారేణుక, ఎమ్మెల్సీలు మధుసూదన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సిఎం అంజాద్ భాషా మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు దాటిపోయాయి. సామాజికన్యాయం మాత్రం నినాదంగానే మిగిలిపోయింది. మనరాష్ట్రంలో జగనన్న ముఖ్యమంత్రికాగానే పరిస్థితి మారిపోయింది. సామాజిక సాధికారత అన్నది ఒక విధానం అయింది. తన మంత్రి వర్గంలో 17మందిని అంటే 70శాతం మందికి పైగా ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ వర్గాలకు చోటిచ్చిన జగనన్న. ఐదుమందికి డిప్యూటీ సిఎం పదవుల్లో.. నాలుగింటిని బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలకు కేటాయించారు. అణగారిన వర్గాలను చేయిపట్టి ముందుకు నడిపిస్తున్న జగనన్న, నేనున్నానంటూ అండగా నిలుస్తున్నారు. 14ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబుకు ఏనాడు బిసిలు ఎస్‌సి, ఎస్‌టిలు గుర్తుకు రాలేదు. అలాంటిది ఇప్పుడు బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ అంటే నమ్మేదెవరు..? హామీలిచ్చి ఎగ్గొట్టే నైజం చంద్రబాబుదన్నారు.

మంత్రి ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ.. మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగనన్న సామాజిక సాధికారతకు ఎంతోప్రాధాన్యత ఇస్తున్నారు. బిసిల కులగణనకు అంగీకరించిన జగనన్న.. బిసిలందరికి న్యాయం చేయాలని భావిస్తున్నారు. చంద్రబాబు హయాంలో మన ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ వర్గాల వారిని చులకనగాచూశారు. నేడు జగనన్న పాలన మంచికి, మానవత్వానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు.

మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ.. జగనన్న పాలనలో అవినీతి రహిత సమాజాన్ని చూస్తున్నాం. జగనన్న నాలుగున్నరేళ్ల పాలనలో మన తలరాతలు మారాయి. చట్టసభల్లో ఎప్పుడూ అడుగుపెట్టని కొన్ని కులాలను పార్లమెంటు వరకు తీసుకెళ్లిన ఘనత జగనన్నది. అంబేద్కర్, పూలే ఆదర్శాలతో మన చేతులు పట్టుకుని రాజ్యాధికారం వైపు నడిపిస్తున్న మనసున్న నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. ఈ పాలనలో అందుతున్న సంక్షేమ పథకాలు పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతు

≫2

## ప్రత్యేక ఆకర్షణగా ఫైనల్ మ్యాచ్

-'ఆట'లో


శనివారం సింగపూర్‌లోని శ్రీనివాస పెరుమాళ్ ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్

# నాలుగున్నరేళ్లలో మెరుగైన పాలన

≫ మీదుగా ఎంవిపి కాలనీ ఏఎస్ రాజా గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభకు విచ్చేశారు. అనంతరం పలువురు మంత్రులు ఎమ్మెల్యేలు, ముఖ్యనాయకులు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలే చిత్రపటానికి నివాళులర్పించి అంజలి ఘటించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రులు సిదిరి అప్పలరాజు, గుడివాడ అమర్నాథ్, విశ్వరూప్, మూడు జిల్లా రీజనల్ కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, ప్రభుత్వవిప్ మాజీ మంత్రి ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్, విప్ కరణం ధర్మశ్రీ, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ తదితర ముఖ్యులు ఈ సభలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా సభలో మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ 14 యేళ్లు ఎంగా పని చేసిన చంద్రబాబు పాలనకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో నాలుగున్నర యేళ్ల పాలనకు తేడా చూడండన్నారు. సామాజిక న్యాయానికి ఛాంపియన్ సిఎం వైఎస్ జగన్ అని కొనియాడారు. జగన్ పాలన దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. రైతు డ్వాక్రా రుణమాఫీ చేస్తామని చెప్పి చంద్రబాబు ప్రజలను మోసం చేశారన్నారు. రైతు రుణ మాఫీకి చంద్రబాబు తూట్లు పొడిచారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా రుణమాఫీ జగన్ చేశారన్నారు.
మంత్రి సిదిరి అప్పలరాజు మాట్లాడుతూ.. దశాబ్దాలుగా బడుగు బలహీనవర్గాల వారు సంక్షేమ అభివృద్ధికి దూరంగా ఉన్నారని, బిసి, ఎస్సీ ఎస్టీలు మైనార్టీలను కూరలో కరివేపాకులా చూసేవారన్నారు. మత్స్యకారులకు చంద్రబాబు బెదిరించారన్నారు. 150 కోట్లతో హార్బర్‌ను ఆదునికరిస్తున్నారని, జగన్ పాలనలో పది హార్బర్‌లు, నాలుగు పోర్టులు నిర్మిస్తున్నారని తెలిపారు. మత్స్యకారులకు రాజ్యసభకు పంపిన ఘనత జగన్‌దేనని, అణగారిన వర్గాల ఆత్మ గౌరవంను జగన్ కాపాడారని తెలిపారు. జగన్ పాలనలో కులాలు, మతాలు అతీతంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, విశాఖ పరిపాలన రాజధానిగా జగన్ చేస్తే ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందని విశాఖను రాజధాని చేశారన్నారు. ఈ సభలో మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ చంద్రబాబు పాలన చేసిన పాలనకు, సిఎం జగన్ నాలుగున్నరేళ్ల పాలనకు మధ్య వ్యత్యాసాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. మైనార్టీలకు, గిరిజనులకు మంత్రి పదవి నాలుగున్నరేళ్లు పాటు చంద్రబాబు ఇవ్వకుండా సామాజిక అన్యాయం చేశారన్నారు. జగన్ మరోసారి సీఎం కాకపోతే బీసీలు, ఎస్సీ, ఎస్టీలు , మైనార్టీలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్రాలో 14 లక్షల పెన్షన్లను స్వర్గీయ వైఎస్ ఆర్ 60 లక్షలకు పెంచారని, జగన్ సిఎం అయ్యాక వారందరికీ ఫించన్ మొత్తాన్ని 2750కి పెంచి, త్వరలో 3వేల రూపాయలు అందించనున్నారన్నారు. సిఎం జగన్ పాలనలో సంక్షేమానికి దిశ, దశను నిర్దేశం చేశారన్నారు. ఇచ్చిన వాగ్దానాలను అమలుచేసిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేసిన నిజాయితీ గత నేత జగన్ అని ఆయన కొనియాడారు.

**టిడిపిది బ్రాందీ పరిపాలన, మాది గాంధీ పరిపాలన : కరణం ధర్మశ్రీ**

ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ, ఉత్తరాంధ్రకు అన్యాయం చేసే వారిని విశాఖ తూర్పు నియోజకవర్గంలోమళ్లీ ఎన్నుకుంటే ఉపాధి కోసం వలస పోవాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. విశాఖలోని ముడసర్లోవ, మేఘాద్రి గెడ్డ, రైవాడ రిజర్వాయిర్‌ల నుంచి ప్రజలకు తాగు, సాగు నీరు అందించకుండా మద్యం డిస్టలరీస్ నీరు కేటాయింపులు చేసేందుకు టీడీపీ హయాంలో ప్రయత్నించారన్నారు. ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆశలు, ఆశయాలు, సాధనకు బీసీలంతా ఏకమై మళ్లీ వైసీపీ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

# ఆలయాల్లో అవినీతికి చెక్

≫ వైభవం తీసుకుని వస్తామన్నారు.దేవాలయాల అభివృద్ధితో పాటు సిబ్బంది సమస్యలపైన దృష్టి పెట్టామన్నారు.అర్చకుల ఇబ్బందులను గుర్తించి కనీస వేతన మొత్తాలను పెంచామన్నారు. ఇందుకు సంబంధించి కార్యచరణను అమలు చేస్తున్నామన్నారు. దేవాదాయ,ధర్మాదాయ పనుల టెండర్లల్లో .పారదర్శకతకు పెద్దపీటవేసే విధంగా పలు నిర్ణయాలు తీసుకున్నామన్నారు.రాష్ట్రంలోని పలు దేవాలయా అభివృద్ధికి రూ.వందల కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు. రూ.225 కోట్లుతో విజయవాడ శ్రీకనకదుర్గమ్మ ఆలయాన్ని, రూ.150కోట్లు శ్రీశైలం భ్రమరాంబిక మల్లిఖార్జునస్వామి వారి ఆలయం అభివృద్ధి చేస్తున్నా మన్నారు,శ్రీకాళహస్తి,కాణిపాకం,అన్నవరం దేవాలయాలను అభివృద్ది చేస్తున్నామన్నానరు. రాష్ట్రంలో 3వేల చిన్న దేవాలయాలను ఒక్కోటి రూ.10లక్షలతో అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రంలో 175 ఆలయాలను ఆన్‌లైన్ చేసామన్నారు. శ్రీశైలంలో ఆర్టీసీ డిపో నిర్మాణానికి 4 ఎకరాల కేటాయించా మన్నారు. గదులు కట్టి ్టంచడానికి దాతల సహకారం తీసుకుంటామన్నారు.స్థలం కేటాయిస్తే అన్నదాన సత్రాలు,భక్తులకు విశ్రాంతి గదులు నిర్మిస్తామని 18 మంది ముందుకు వచ్చినట్లు చెప్పారు. దుర్గగుడిలో కేశఖండనశాల, దుర్గాఘాట్ అభివృద్ధికి శాశ్వత ప్రతినపాదికన చర్యలు తీసుకుంటామని తెలిపారు.రా ష్ట్రంలోని ప్రతి దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ధార్మిక సంస్థల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. రాష్ట్రంలో జీర్ణోద్ధరణ స్థితికి వచ్చిన ఆలయాలకు అభివృద్ధి చేస్తామన్నారు.

# ఆరోగ్యశ్రీ బిల్లులు రూ..300కోట్లు విడుదల

**విజయవాడ,నవంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** పెండింగులో ఉన్న ఆరోగ్యశ్రీ బిల్లుల మొత్తాలను ప్రభుత్వం విడుదల చేసింది.రూ.300కోట్లుకుపైగా నిధులను విడుదల చేసింది. ఎపి ప్రభుత్వం ప్రతి త్రైమాసికం లోపుగా ఆరోగ్యశ్రీ నెట్ వర్కు ఆస్పత్రులకు బిల్లులు విడుదల చేస్తూ వస్తోంది.పిన్‌టుపిన్ వేసే ఆరోగ్యశ్రీ నెట్ వర్కు బిల్లుల చెల్లింపులో జాప్యం ఉండకూడదనే ప్రభుత్వం నిర్ణయం.క్యాన్సర్ వ్యాధి గ్రస్తులకు అపరిమిత సేవలను అందిస్తోంది.ఈ క్రమంలో ఆరోగ్యశ్రీ పరిధిలోకి సిఎం జగన్ 3600వరకు ప్రొసిజర్లు అమలులోకి తీసుకుని వచ్చారు.వీటిని తగిన రీతిలో ప్యాకేజీతో కూడిన బిల్లులు చెల్లించాలని ఆరోగ్యశ్రీ నెట్‌వర్కుల ఆస్పత్రుల అసోషియేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.ఈ క్రమంలో ఆరోగ్యశ్రీ బిల్లులు రూ.1100కోట్లు చెల్లించాల్సి వుందని,ఈ నెల 27వ తేదిలోపు వాటిని చెల్లించకపోతే,ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేస్తామని అసోషియేషన్ హెచ్చరించినట్లు కథనాలు అందుబాటులోకి వచ్చాయి.ప్రభుత్వ వైద్య, ఆరోగ్య శాఖ ఈ అంశాన్ని తీవ్రంగా ఖండించింది.బిల్లుల చెల్లింపులు,అంత భారీ మొత్తాల్లో బకాయిలు లేవనే విషయం తెలిపింది.తమకు బిల్లుల చెల్లింపు అంశానికి ప్రభుత్వానికి ఎటువంటి హెచ్చరిక చేయలేదని కొన్ని నెట్‌వర్కు ఆస్పత్రులు నేరుగా ప్రకటించాయి.డెడ్‌లైన్లు ఇచ్చామనడం నిజం కాదని స్పష్టం చేసాయి.

# 3 స్కోచ్ అవార్డులు

≫ర్యంలో 2000 సంవత్సరంలో మన రాష్ట్రంలో మహిళలు వారి కాళ్ళపై వాళ్ళు నిలబడి స్వయం సంవృద్ధి సాధించాలనే లక్ష్యంతో మహిళాసంఘాలు ఏర్పాటు చేసారు. అప్పటి నుండి మహిళా సంఘాలు బలోపేతం అవుతూ సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి సాధించారు. 23 సంవత్స రాలుగా విజయపథంలో పయనిస్తూ ఎన్నో విజయాలను నమోదు చేసారు. ప్రస్తుతం రాష్ట్రవ్యా ప్తంగా 8.49లక్షల స్వయం సహాయక సంఘాల్లో 90లక్షల మంది సభ్యులు ఉండగా, గ్రామస్థాయిలో 27,420 గ్రామసమాఖ్యలు ఏర్పాటు చేయగా, 660 మండలసమాఖ్యలు, 26జిల్లా సమాఖ్యలు ఏర్పాటు అయ్యాయి. ఈమొత్తం నెట్‌వర్క్ దేశంలోనే అతిపెద్దనెట్‌వర్క్‌గా గుర్తింపు పొందటమే కాకుండా ఇతర రాష్ట్రాల వారికి ఆదర్శంగా నిలి చింది. అవార్డులు రావటం పట్ల మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# గుంతల ఎపికి దారేది?

≫ఎన్టీఆర్ విగ్రహం వద్ద టిడిపి-జనసేన నాయకులు కలిసి రోడ్ల దుస్థితికి నిరసనగా ఆందోళన చేపట్టారు.. మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, జనసేన ఇన్‌చార్జి వేగుళ్ల లీలాకృష్ణ రోడ్ల దుస్థితిపై పాదయాత్రగా ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఉంగుటూరు నియోజకవర్గం నిడమర్రులో ఏలూరుజిల్లా టిడిపి అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, జనసేన ఇన్‌చార్జి పత్సమట్ల ధర్మరాజు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుంచి మండలపర్రు కాలువ వరకు గుంతలు పడ్డ రోడ్ల వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. రామచంద్రాపురం నియోజకవర్గంలో స్థానిక టిడిపి ఇన్‌చార్జి రెడ్డి సుబ్రహ్మణ్యం, జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వెల్ల వంతెన నుంచి ద్రాక్షారామ వెళ్లే రోడ్డు వరకు మరియు, తాళ్లపాలెం నుంచి దాక్షారామ వరకు పాదయాత్రచేశారు. రాజాంనియోజకవర్గం మాజీ మంత్రి కొండ్రు మురళీమోహన్ ఆధ్వర్యంలో రాజాం టిడిపి కార్యాలయం నుంచి డోలపేట జంక్షన్ వరకు టిడిపి-జనసేననాయకులు,కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీచేపట్టారు.. నరసరావుపేట మండలం రావిపాడు గ్రామంలో టిడిపి విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర అధ్యక్షుడు పూదోట ఆంథోనీ ఆధ్వర్యంలో పిడుగురాళ్ల వెళ్లే రహదారిపై ఉన్నగుంతలను కంకర వేసి పూడ్చారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో టిడిపి ఇన్‌చార్జి మాదినేని ఉమామహేశ్వర నాయుడు ఆధ్వర్యంలో బ్రహ్మ సముద్రం మండలం ముప్పలకుంట గ్రామంలో టిడిపి-జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్దర్యాలీ చేశారు.


పత్తికొండ బహిరంగసభకు హాజరైన అశేష జనసందోహం

## వారం - వర్జ్యం

తేది : 19-11-2023, ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
షష్ఠి ఉ.7.23, సప్తమి తె.5.21,
శ్రవణం రా.10.48,
వ.రా.2.34-4.05,
దు.సా.4.01-4.46, విశాఖ కార్తె
శుభసమయం ఉ.6.00-6.40
రాహుకాలం సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** రాజకీయ, పారిశ్రామిక వర్గాలలోని వారికి ప్రోత్సాహం లభిస్తుంది. స్వల్ప ధనలాభ సూచన.

**వృషభం :** ఒకటికి రెండుసార్లు ఆలోచించి జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకుంటారు.

**మిథునం :** ఆర్థిక పరమైన విషయాలు ప్రధాన ప్రస్తావనాంశాలవుతాయి. కీలకమైన నిర్ణయాలను తీసుకుంటారు.

**కర్కాటకం :** గృహంలేక వాహనం మరమ్మత్తులను జరుపుతారు. నడవడిక వలన లబ్ధిని పొందుతారు.

**సింహం :** కుటుంబంలోని పెద్దల, వృద్ధుల విషయమై అధికశ్రద్ధను కనబరుస్తారు.

**కన్య :** అప్రయత్నంగా ఓకార్యంలో సఫలత లభిస్తుంది. నిరుద్యోగులకు నూతన ఉద్యోగావకాశాలు.

**తుల :** స్వల్పమైన విషయాలకు కూడా ఎక్కువగా ఆందోళనపడతారు. విహారయాత్రలు చేస్తారు.

**వృశ్చికం :** గృహోపకర వస్తువులను కొనుగోలు చేస్తారు. సామాజిక సేవా కార్యక్రమాలలో పాలుపంచుకుంటారు.

**ధనుస్సు :** బంధుమిత్రుల సమాగమనం సంతోషం కలిగిస్తుంది. దైవ దర్శనం చేసుకుంటారు.

**మకరం :** విలాసవంతమైన వస్తువులను కొనుగోలు చేస్తారు. ఆశించిన ఋణాలు లభిస్తాయి.

**కుంభం :** మధ్యవర్తి వ్యవహారాలు, రాయబారాలు, చర్చాగోష్ఠులను సాగిస్తారు.రాజకీయాలు ఆకర్షిస్తాయి.

**మీనం :** ఋణాల మీద వడ్డీని తగ్గించుకోవడానికి చేసే ప్రయత్నాలు కలిసి వస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## జీవితాలకు వెలుగు

≫ న్నాయి. జగనన్న లాంటి నాయకుడు మరొకరు లేరు. మళ్లీ రారు. జగనన్నను నమ్మాం. నమ్మినందుకు ఆయన మనకు ఎంతో మేలు చేసి చూపారు. గతంలో చంద్రబాబును నమ్మినందుకు..ప్రజలకు ఎంత మోసం చేశారో అందరికి తెలుసు అన్నారు.
మంత్రి గుమ్మనూరు జయరాం మాట్లా డుతూ.. నేడు ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు పెద్ద పీఠ వేసింది జగనన్ననే. మన తల రాతలు మారుస్తోంది జగనన్నే. అట్టడుగు వర్గాలకు చెందిన మనకు నాయకులయ్యే అవకాశం జగనన్న వచ్చాకే వచ్చింది. స్వాతంత్ర్యం వచ్చినప్పుడు రాలేదు. మన రాష్ట్రంలో బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలకు మాత్రం జగనన్న వచ్చాకే స్వాతంత్ర్యం వచ్చింద న్నారు.
ఎంపి సంజీవ్‌కుమార్ మాట్లా డుతూ.. ఇది పేదల రాజ్యం. బిసిల రాజ్యం, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీల రాజ్యం. ఇప్పుడు మన తలరాతలు మారుతు న్నాయి. మన పెద్దలు కులవివక్షతో ఎన్ని బాధలు పడ్డారో మనకు తెలుసు. పనుల కోసం మనల్ని అగ్రవర్గాల వారు వాడుకున్నారు. కానీ ఇప్పుడు కాలం మారింది. మనకు జగనన్న ఉన్నారు. బిసి,ఎస్‌సి,ఎస్‌టి, మైనార్టీలకు కథలు చెప్పి మోసం చెయ్యడానికి చంద్రబాబు మళ్లీ వస్తున్నాడు. వారిని తరిమేద్దాం. అణగారిన వర్గాల ప్రభుత్వాన్ని నిలుపు కొందామన్నారు.ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మాట్లాడుతూ.. సామాజిక సాధికారత జగనన్న వల్లే సాధ్యమైంది. బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ వర్గాలకు అండగా నిలిచి, అధికారంలో భాగస్వామ్యం కల్పించిన ఏకైక సిఎం జగన్ మోహన్‌రెడ్డి. సంక్షేమ పథకాల వెల్లువతో బలహీన వర్గాల కుటుం బాల్లో వెలుగులు నింపారన్నారు.

### హైదరాబాద్‌లో ఆరు కార్ల్లు..

# ఏడున్నర కోట్లు

## సినీ ఫక్కీలో వెంటాడి పట్టుకున్న పోలీసులు

## ఖమ్మం జిల్లానేతకు చెందినట్లు సమాచారం

## ఓఆర్ఆర్‌పై మరింత పకడ్బందీగా నిఘా






**హైదరాబాద్, (మొయినాబాద్) నవంబర్ 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా 11 రోజుల గడువు వున్న వేళ నగర శివార్లలోని మొయినాబాద్ మం డలం అజీజ్‌నగర్ వద్ద శనివారం మధ్యాహ్నం ఆరు కార్లలో తరలిస్తున్న ఏడు కోట్ల 40 లక్షల రూపాయల నగదును గస్తీ పోలీసులు పట్టుకున్నారు. ఈ నగదు ఖమ్మం జిల్లాకు చెందిన ఓ ముఖ్య నాయకుడికి చెందినవిగా పోలీసులు భావిస్తున్నారు. ఈ దిశగా పోలీసుల విచారణ సాగుతోంది. నగర శివార్లలోని మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్‌లో ఆరు కార్లలో తరలిస్తున్న ఏడున్నర కోట్ల రూపాయలను పోలీసులు సినీ పక్కీలో వెంటాడి పట్టుకున్నారు. పోలీసులకు ముందస్తుగా వున్న సమాచారం ప్రకారం అవుటర్ రింగు రోడ్డు మీదుగా వెళుతున్న ఆరు కార్లలో కోట్లాది రూపాయల నగదు తరలి వెళుతోంది. దీంతో పో లీసులు శంషాబాద్ వైపుతో పాటు గచ్చిబౌలి వైపులోనూ వరుసగా కార్లపై నిఘా వుంచారు. మధ్యాహ్నం రెండున్నర గంటల సమయంలో ఆరు కార్లు వేగంగా రాగా వీ టిని పోలీసులు గమనించి ఓఆర్ఆర్‌పైనే నిలిపేందుకు యత్నించగా అవి ఆగకుండా నేరుగా తెలంగాణ పోలీసు అకాడమి జంక్షన్ (టిఎస్‌పిఎ) జంక్షన్ వద్ద వేగంగా దిగి మొయినాబాద్ మండలంలోని అజీజ్‌నగర్ వైపు వెళ్లాయి. దీంతో పోలీసులు కూడా వేగంగా ఆ కార్లను వెంటాడి అజీజ్‌నగర్ వద్ద బలవంతంగా ఆపి తనిఖీలు చేబట్టగా వాటిలో ఏడు కోట్ల 40 లక్షల రూపాయల నగదు పట్టుబడింది. ఈ వాహనాలలో డ్రైవర్లతో పాటు సహాయకులు వున్నారు. ఈ నగదు ఎవరిదనే విషయం వారు చెప్ప లేక పోయారు. ఇదే సమయంలో నగదు ఎక్కడి నుంచి ఎక్కడికి తరలిస్తున్నారనే దానిపైనా సమాధానం ఇవ్వలేక పోయారు. నగదుకు సంబంధించిన ఎలాంటి పత్రాలు కూడా చూపలేక పోయారు. దీంతో తనిఖీలు నిర్వహించిన పోలీసులు ఆరు వాహనాలతో పాటు వాటిలో వున్న నగదును జప్తు చేశారు. దీనిపై మొయినాబాద్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసి విచారణ చేబట్టారు. కార్లలో వున్న వారిని పోలీసులు విచారిస్తున్నారు. పట్టుబడ్డ నగదును ఆదాయపు పన్ను శాఖ అధికారులకు అప్పగించా రు. అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగిన తరువాత శివార్లలో ఒకేసారి ఆరున్నర కోట్ల రూపాయల నగదు పట్టుబడడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. అయితే ఈ నగదు ఖమ్మం జిల్లాకు చెందిన ఓ ముఖ్య నాయకుడికి చెందినవిగా వార్తలు వస్తుండడంతో ఆ దిశగా పోలీసులు విచారించసాగారు.

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:18/11/23

DAY - SINGAM SERIES Dr No:213
1st Prize Rs.100000/- 135153
2nd Prize Rs.7000/- 77966
3rd Prize Rs.3500/-
05240 12414 19981 21923 54937
59199 61856 65491 67893 97034
4th Prize Rs.200/-
0268 0881 1137 1744 2708 3670 4290
5330 7067 8541
5th Prize Rs.100/-
0267 1667 2140 3603 4591 5916 6540
6694 8177 8397
6th Prize Rs.50/-
0002 1132 2141 4054 5724 7642 9220
0039 1139 2295 4089 5893 7842 9284
0057 1223 2439 4127 5969 7907 9298
0134 1226 2701 4131 6149 8006 9311
0221 1260 2935 4389 6322 8164 9317
0240 1367 3041 4482 6444 8274 9491
0354 1401 3047 4826 6604 8366 9533
0388 1515 3146 4952 6842 8384 9687
0583 1516 3158 5186 6934 8568 9766
0679 1534 3165 5304 7153 8573 9841
0817 1651 3205 5452 7187 8758
0820 1719 3360 5514 7415 8909
0822 1762 3430 5573 7461 9009
0907 2072 3639 5582 7507 9152
0934 2138 3786 5593 7590 9180

DAY - KUIL SERIES Dr No:213
1st Prize Rs.100000/- 573879
2nd Prize Rs.7000/- 74707
3rd Prize Rs.3500/-
19909 31439 32439 35104 53574
56196 58814 74892 97436 97950
4th Prize Rs.200/-
1865 1923 2235 2790 3382 6123 6160
6297 8617 9031
5th Prize Rs.100/-
0135 1215 1408 3578 4560 4585 5929
6717 7142 8154
6th Prize Rs.50/-
0286 1293 2915 4281 5551 7266 8426
0324 1714 3131 4450 5641 7415 8462
0379 1820 3414 4547 5838 7440 8626
0591 2029 3435 4676 5848 7464 8779
0684 2078 3453 4717 5874 7490 8885
0700 2087 3471 4950 5947 7524 9034
0704 2165 3599 4975 6130 7542 9094
0803 2263 3759 5012 6370 7609 9622
0866 2392 3792 5055 6375 7839 9693
0905 2431 3812 5057 6583 7934 9928
0970 2507 4105 5122 6719 7977
1023 2539 4159 5139 6751 7999
1099 2618 4210 5270 6776 8010
1115 2735 4234 5486 7171 8169
1213 2909 4259 5527 7192 8218

### ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:18/11/23

DAY - ROSA SERIES Dr No:213
1st Prize Rs.100000/- 186316
2nd Prize Rs.7000/- 50580
3rd Prize Rs.3500/-
01291 05984 07530 08061 11611
36597 58096 65855 74316 77849
4th Prize Rs.200/-
0101 1625 3646 3731 3910 5170 5996
7300 7939 8641
5th Prize Rs.100/-
0835 1041 2471 2540 2732 3156 5078
6776 9683 9941
6th Prize Rs.50/-
0179 1439 2706 4335 5669 7652 9133
0328 1481 2868 4572 5709 7710 9157
0336 1490 3067 4605 6428 7722 9164
0384 1508 3110 4697 6750 7860 9232
0444 1610 3195 4751 6786 7935 9370
0450 1652 3312 4764 6791 8216 9754
0529 1756 3457 4772 6908 8350 9805
0570 2237 3630 4848 6918 8567 9920
0622 2393 3695 4997 6919 8595 9974
0959 2423 3760 5105 7164 8605 9998
1063 2438 3829 5128 7209 8663
1204 2505 3840 5139 7252 8823
1216 2547 3889 5457 7461 8848
1235 2666 4108 5584 7642 8917
1349 2684 4111 5648 7647 9124

DAY - DEAR SERIES Dr No:213
1st Prize Rs.100000/- 176238
2nd Prize Rs.7000/- 32612
3rd Prize Rs.3500/-
00089 04798 04852 40896 61162
66368 67120 76222 81655 82145
4th Prize Rs.200/-
0260 0320 1431 1723 1933 2086 2839
3726 7034 7743
5th Prize Rs.100/-
1200 1564 2832 3566 3900 4672 4961
5841 7833 9656
6th Prize Rs.50/-
0010 0718 1596 3347 5036 6824 8751
0094 0799 1600 3475 5101 7033 8910
0126 1015 1643 3503 5120 7069 9133
0143 1020 1751 3824 5157 7077 9214
0227 1044 1861 3968 5167 7145 9215
0243 1067 1888 4071 5273 7422 9271
0244 1155 1958 4211 5673 7622 9392
0250 1179 1971 4303 5682 7649 9613
0292 1300 2375 4315 5923 7817 9837
0301 1359 2662 4328 5985 8388 9904
0336 1377 2697 4416 6196 8389
0468 1387 2698 4501 6235 8405
0522 1443 2705 4855 6611 8439
0573 1529 2745 4858 6627 8533
0654 1546 3018 4863 6721 8564

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:18/11/23

DAY - THANGAM SERIES Dr No:213
1st Prize Rs.100000/- 599595
2nd Prize Rs.7000/- 67919
3rd Prize Rs.3500/-
08211 12540 25022 44083 53021
55288 62574 67315 74039 99573
4th Prize Rs.200/-
1438 2790 3544 4870 5203 5631 6880
7670 7746 9769
5th Prize Rs.100/-
1601 2467 2995 3139 4119 4702 7677
7714 8256 8479
6th Prize Rs.50/-
0029 1373 2991 5219 6028 7526 8282
0043 1684 3104 5333 6205 7544 8351
0093 1841 3257 5354 6300 7581 8637
0117 1985 3383 5380 6363 7582 8654
0254 2085 3432 5388 6451 7652 8745
0295 2087 4011 5592 6466 7733 9292
0298 2473 4249 5706 6556 7750 9360
0380 2474 4356 5729 6602 7784 9575
0393 2511 4524 5801 6716 7827 9578
0509 2694 4569 5804 6980 7871 9989
0559 2752 4692 5821 7027 8000
0585 2773 4718 5869 7095 8164
1166 2804 4880 5878 7132 8180
1211 2811 4967 5931 7472 8199
1299 2820 5062 5988 7480 8242

DAY - VAIRAM SERIES Dr No:72
1st Prize Rs.50000/- 214456
2nd Prize Rs.7000/- 91254
3rd Prize Rs.3500/-
04269 11625 21568 22803 25129
30212 31637 33414 44776 69199
4th Prize Rs.200/-
1096 1595 3888 4444 6362 6903 7151
8744 8954 9608
5th Prize Rs.100/-
0095 0707 0860 1072 1892 3265 4064
4574 4920 9411
6th Prize Rs.50/-
0053 1487 3165 4988 6388 7815 9617
0055 1547 3256 5163 6513 8077 9673
0088 1555 3280 5173 6614 8093 9711
0117 1661 3307 5340 6617 8171 9761
0313 1662 3527 5352 6653 8434 9799
0417 2078 3557 5368 6811 8446 9852
0559 2097 3604 5421 6825 8470 9862
0582 2186 3653 5443 6970 8641 9886
0728 2205 4131 5634 6992 8736 9926
0729 2512 4192 5706 7155 8926 9963
0778 2620 4393 5735 7191 9041
0799 2672 4419 6018 7248 9256
1203 2723 4745 6021 7503 9407
1222 2905 4932 6174 7627 9559
1307 3118 4951 6329 7637 9585

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:18/11/23

DAY - NALLANERAM SERIES Dr No:213
1st Prize Rs.50000/- 255811
2nd Prize Rs.7000/- 64098
3rd Prize Rs.3500/-
02522 19320 28022 34732 46188
73842 83105 90966 93574 98940
4th Prize Rs.200/-
1377 2104 2223 3994 4952 6571 7257
7903 9313 9845
5th Prize Rs.100/-
0266 1348 3664 4435 4577 6744 7143
8332 9087 9204
6th Prize Rs.50/-
0236 1807 2453 4365 5223 7016 8888
0445 1843 2498 4387 5246 7196 8906
0527 1913 2583 4507 5291 7392 9110
0615 1976 2618 4570 5488 7870 9285
0618 2008 2771 4635 5508 7889 9396
0944 2059 3068 4670 5644 7953 9472
1059 2110 3160 4694 5694 7973 9486
1110 2176 3221 4848 5744 8089 9532
1139 2301 3423 4871 5851 8238 9598
1238 2303 3468 4877 5905 8280 9720
1242 2305 3514 4948 5922 8330
1260 2341 3543 5095 6279 8353
1308 2359 3582 5123 6288 8422
1441 2363 3829 5139 6517 8781
1683 2400 4309 5194 6997 8879

DAY - MANI SERIES Dr No:72
1st Prize Rs.50000/- 514678
2nd Prize Rs.7000/- 69972
3rd Prize Rs.3500/-
13629 25216 25958 26680 34194
37760 60912 67668 84416 84517
4th Prize Rs.200/-
1398 2031 3575 6066 6449 8022 8614
9039 9624 9910
5th Prize Rs.100/-
1029 2215 3106 3615 3795 5831 6269
7683 9503 9847
6th Prize Rs.50/-
0016 1190 2715 4563 5925 6895 8183
0060 1206 2812 4613 5977 6994 8294
0114 1415 2858 4908 5993 7023 8715
0122 1420 2898 4929 6021 7052 8916
0189 1516 3353 4930 6203 7097 9356
0507 1623 3393 5002 6327 7146 9375
0571 1665 3434 5021 6330 7274 9399
0606 1765 3583 5083 6377 7279 9426
0744 1772 3609 5092 6466 7312 9656
0812 1919 3749 5149 6479 7556 9984
0830 2122 3993 5492 6589 7762
0896 2160 4038 5571 6638 7896
0961 2316 4088 5667 6648 8034
1113 2411 4162 5705 6671 8116
1178 2413 4410 5812 6718 8148

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:18/11/23

DAY - KUMARAN SERIES Dr No:213
1st Prize Rs.50000/- 158427
2nd Prize Rs.7000/- 36498
3rd Prize Rs.3500/-
11558 33354 36199 55737 63398
66875 77254 79124 84339 94264
4th Prize Rs.200/-
0397 1153 2133 3724 4205 5213 5867
7323 7927 8405
5th Prize Rs.100/-
2102 3059 3308 3338 4720 5359 6852
6970 9320 9918
6th Prize Rs.50/-
0140 1046 2659 4073 5686 7481 9110
0143 1069 2775 4442 5758 7654 9138
0180 1243 2823 4455 5776 7670 9154
0210 1388 2848 4474 6302 7672 9209
0513 1434 2985 4525 6383 7709 9306
0589 1629 3058 4666 6483 7781 9325
0598 1698 3224 4762 6502 7858 9608
0693 1776 3312 4900 6708 7868 9653
0814 1786 3352 5100 6915 7911 9856
0845 1868 3404 5195 7048 8122 9947
0851 2001 3504 5255 7064 8321
0939 2032 3534 5350 7076 8334
0953 2213 3557 5459 7226 8632
1013 2382 3613 5578 7384 8717
1042 2385 3645 5645 7414 8894

DAY - VISHNU SERIES Dr No:213
1st Prize Rs.50000/- 335892
2nd Prize Rs.7000/- 43167
3rd Prize Rs.3500/-
01220 05127 06640 09329 23257
39921 62445 65608 68562 73396
4th Prize Rs.200/-
0588 0909 1939 2618 4206 5737 7071
7639 8903 9358
5th Prize Rs.100/-
0558 1445 1738 2326 2775 3268 6643
6834 8773 9566
6th Prize Rs.50/-
0148 0954 2765 3436 4926 7408 9029
0191 0982 2835 3611 4943 7457 9048
0254 1025 2849 3710 5122 7681 9174
0259 1056 2872 3748 5271 7870 9188
0342 1114 2940 3789 5695 8025 9300
0393 1217 3032 3958 5725 8036 9454
0446 1269 3042 4269 5800 8157 9489
0447 1389 3057 4392 6167 8421 9584
0459 1550 3105 4469 6257 8422 9725
0503 2274 3143 4481 6274 8486 9747
0531 2344 3185 4491 6445 8603
0700 2524 3198 4600 6454 8751
0768 2575 3239 4809 6526 8789
0878 2652 3292 4858 7288 8872
0902 2729 3358 4916 7405 8920

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:18/11/23

SWARNALAXMI SERIES Dr No:213
1st Prize Rs.50000/- 672430
2nd Prize Rs.7000/- 94620
3rd Prize Rs.3500/-
11567 14769 23378 34738 38758
66478 69425 74939 96502 97974
4th Prize Rs.200/-
0325 3140 3653 4247 4810 5117 5238
7794 8881 9594
5th Prize Rs.100/-
1231 2664 3264 4629 5641 7660 8582
8925 9040 9457
6th Prize Rs.50/-
0016 1131 2914 4795 5566 7455 8661
0020 1182 2923 4874 5570 7461 8777
0171 1281 3013 4901 5676 7663 8924
0301 1312 3265 4902 5734 7685 8997
0474 1315 3528 4993 5826 7743 9277
0494 1342 3667 4997 5844 7835 9294
0496 1614 3876 5002 5905 7889 9371
0533 1775 3944 5010 6015 7911 9501
0575 1958 4126 5072 6056 7944 9532
0681 2012 4209 5199 6246 7950 9993
0882 2165 4252 5241 6329 7954
0892 2189 4421 5300 6639 8086
0982 2196 4489 5350 6889 8597
0984 2460 4514 5478 6912 8619
1099 2568 4765 5483 7086 8635

DAY - LION SERIES Dr No:72
1st Prize Rs.50000/- 469574
2nd Prize Rs.7000/- 71245
3rd Prize Rs.3500/-
13542 24894 31789 33245 42734
54839 56803 69710 84661 94638
4th Prize Rs.200/-
1124 1527 1664 4160 6465 6734 7698
8058 8141 9396
5th Prize Rs.100/-
0048 0796 1388 2624 2983 3048 3383
3604 3736 5187
6th Prize Rs.50/-
0173 1400 2589 4134 5668 6992 9017
0235 1541 3034 4268 5671 7285 9046
0242 1592 3167 4337 5705 7355 9289
0294 1623 3170 4374 5726 7376 9334
0718 1845 3221 4468 5823 7397 9546
0724 2035 3389 4621 5825 7441 9632
0765 2145 3472 4630 5864 7460 9698
0772 2189 3526 4782 6165 7577 9746
0949 2295 3660 5281 6294 8170 9828
0976 2296 3668 5285 6378 8264 9996
1149 2349 3814 5352 6627 8309
1180 2400 3945 5401 6736 8690
1217 2406 4028 5444 6819 8942
1238 2509 4036 5540 6886 8957
1315 2554 4091 5615 6914 8970

# సాయినామస్మరణతో పులకిస్తున్న పుట్టపర్తి

## వేణుగోపాలస్వామి రథోత్సవంతో ప్రారంభమైన జయంతి ఉత్సవాలు, రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై సమీక్షించిన సిఎస్ జవహర్ రెడ్డి



వేణుగోపాల స్వామి ఉత్సవ విగ్రహాన్ని పల్లకీలో తీసుకెళుతున్న రత్నాకర్, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తదితరులు



రాష్ట్రపతి పర్యటించే ప్రదేశాలను పరిశీలిస్తున్నట్లు జిల్లాకలెక్టర్, అరుణ్‌బాబు, ఎస్‌పి మాధవ రెడ్డి, ఆర్.జె.రత్నాకర్ తదితరులు

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆధ్యాత్మిక క్షేత్రమైన పుట్టపర్తిలో భగవాన్ సత్యసాయి జయంత్యుత్సవాల వేడు కలు శనివారం వేణుగోపాలస్వామి రథోత్సవంతో వైభవంగా ప్రారంభమయ్యాయి. పచ్చటి తోరణాలు, శోభాయమానంగా తీర్చిదిద్దిన ప్రశాంతి నిలయం దేదీప్యమానంగా వెలిగిపోతూ పండుగ వాతావరణంలో జరిగిన రథోత్సవానికి భక్తులు వేలాదిగా తరలిరావడంతో పుట్టపర్తి పురవీధులు సాయినామస్మరణతో మారుమ్రోగాయి. శ్రీసత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె. రత్నాకర్ పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, సేవాదళ్ సభ్యులు, బాబా భక్తులు సాయినామ్మరణ చేసుకుంటూ ఉదయం 09:20 గంటలకు పెదవెంకమరాజు కల్యాణ మండపం నుండి వేణుగోపాల స్వామి రథాన్ని లాగుతూ ఉత్తర గోపురం వద్దకు తీసుకొని వచ్చారు. ప్రశాంతి నిలయం నుండి సీతారా ములు, వేణుగోపాల స్వామి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువచ్చి రథంలో కొలువు తీర్చారు. పట్టణ ప్రధాన వీధిలో రథోత్సవం సాగుతుండగా, ఇరు వైపుల నుండి భక్తులు పెద్ద ఎత్తున పూలుచల్లి మొక్కులు తీర్చుకున్నారు. రథం ముందు గరాటా నృత్యాలు, కీలు గుర్రాలు, గురువయ్యలు, కోలాటం, నెమలినృత్యం, బాలవికాస్ మరియు సాయిగీత పాఠశాల విద్యార్థులు, శ్రీకృష్ణగోపికల వేషధారణలు భక్తులను విశేషంగా ఆకట్టుకు న్నాయి. సుమారు 11:30 గంటలకు రథయాత్ర హనుమాన్ సర్కిల్‌లో పాత మందిరానికి చేరుకోగా, వేద పండితులు నిర్వహించిన మహా మంగళ హారతితో రథోత్సవం ముగిసింది. సాయికుల్వంత్ సభామండపంలో సత్యసాయి మహాసమాధిని శోభాయమానంగా తీర్చిదిద్ది ఘనంగా సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. ఈ వ్రతాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో ఆచరించారు. ఒకే వేదికపై సత్యసాయి, సత్యనారాయణ స్వామి, సీతారాములు, వేణుగోపాల స్వామి విగ్రహాలను ఉంచి భక్తిశ్రద్ధలతో చేసిన ఈ సత్యనారాయణ వ్రతంగా భక్తులకు నేత్రానందభరితమైంది. ఈ కార్యక్రమంలో పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, మున్సిపల్ ఛైర్మన్ తుంగా ఓబుళపతి, వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర సిఇసి సభ్యులు కొత్తకోట సోమశేఖర్ రెడ్డి, వైస్ ఛైర్మన్‌లు శ్రీలక్ష్మి, మాతాంగి తిప్పన్న, నాయకులు నారాయణ రెడ్డి, కౌన్సిలర్లు చెరువు భాస్కర్ రెడ్డి, సాయిగీత, సూర్యగౌడ్, టిడిపి నాయకులు సామకోటి ఆదినారాయణ, సిఐ కొండారెడ్డి, కోటా సత్యం, సేవా సంస్థల రాష్ట్ర కో ఆర్డినేటర్లు కోటేశ్వర రావు, లక్ష్మణరావు, చలం, మొదలగు అధికారులు, సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

### రాష్ట్రపతి పర్యటనపై సమీక్షించి సిఎస్

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌లు ఈ నెల 22వ తేది భగవాన్ సత్యసాయి బాబా డీమ్డ్ యూనివర్శిటీ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు పుట్టపర్తి విచ్చేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహార్ రెడ్డి వీడియా కాన్ఫరెన్స్ ద్వారా ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ, ద్రౌపది ముర్ము ఈనెల 22న మధ్యాహ్నం 12:30 గంటలకు బెంగళూరునుండి భారత వాయు సేన విమానంలో పుట్టపర్తి విమానాశ్రయం చేరుకుంటారని, అక్కడి నుండి ప్రశాంతినిలయం చేరుకొని శ్రీసత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్‌లర్నింగ్, 42వ స్నాతకోత్సవంలో పాల్గొంటున్నందున విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డిలు సిఎస్‌తో మాట్లాడుతూ, రాష్ట్రపతి పర్యటనకు తీసుకుంటున్న ప్రోటోకాల్, నిబంధనల ప్రకారం తీసుకుంటున్న చర్యలకు సిఎస్‌కు వివరించారు. అలాగే బందో బస్తు ఏర్పాట్లపై పోలీస్ డైరెక్టర్ జనరల్ కె.వి.రాజేంద్రనాథ్‌తో ఆయన సమీక్షించారు. రాష్ట్రపతి పర్యటనలో వైద్యఆరోగ్యశాఖ ద్వారా చేపడుతున్న చర్యలను జిల్లాకలెక్టర్, ఎస్‌పిలతో కలిసి పర్యవేక్షించాలని డిఎంఇని ఆదేశించారు. పర్యటన ప్రోగ్రాం సహా ఆహ్వాన కార్డులు సక్రమంగా అందరికీ అందేలా చూడాలని రాష్ట్ర ప్రోటోకాల్ డైరెక్టర్ ఎం.బాలసుబ్రమణ్యం రెడ్డిని ఆదేశించారు. అనంతరం మధ్యాహ్నం పుట్టపర్తిలో రాష్ట్రపతి పర్యటించే ప్రదేశాలు విమానాశ్రయం, సాయి హీరా గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్, సాయిశ్రీనివాస్ అతిథి గృహం, సాయిశ్రీనివాస్ అతిథిగృహం తదితర ప్రదేశాలను జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి, శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్‌లు పరిశీలించారు.

# దేశంలోనే నం.1 ఐఐటిగా తిరుపతి: డైరెక్టర్ సత్యనారాయణ

## ఐఐటిలో ఓపెన్ స్కూల్ డే: విశేష సంఖ్యలో విద్యార్థులు



సమావేశంలో మాట్లాడుతున్న ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ

**ఏర్పేడు(శ్రీకాళహస్తిరూరల్), నవంబర్ 18 ప్రభాతవార్త:** తిరుపతి ఐఐటి ఏర్పేడులో శనివారం ఓపెన్ స్కూల్‌డేను నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్, ఉల్లాస్ ట్రస్టు సహకారంతో ఐఐటిలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ మాట్లాడుతూ తిరుపతి పేరుతో వచ్చిన ఈ ఐఐటి విద్యార్థులను జాతీయ స్థాయిలో తీర్చి దిద్ది దేశంలోనే నెంబర్ వన్ ఐఐటిగా తీర్చి దిద్ద టమే లక్ష్యంగా పనిచేస్తుందని వివరించారు. శనివారం ఐఐటిలో ఏర్పాటు చేసిన ఓపెన్‌డే స్కూల్ కార్యక్రమాలకు ఆయనముఖ్య అతిధిగా హాజరయ్యారు. తిరుపతి ఐఐటిని భారత దేశంలోనే' నెంబర్ వన్‌గా తీర్చి దిద్దుటకు చర్యలు తీసుకుంటున్నామని, దుస్సాధ్యాలను సుస్సాధ్యాలు చేయటమే లక్ష్యంగా' పని చేస్తున్నామని తెలిపారు. అందుకు ఐఐటి ప్రణాళికలను రూపొందించుకొని ఆచరిస్తుందని వివరించారు.

**విద్యలో పోటీ తత్వం పెంచుకోవాలి: గోల్ సాధించాలి:** తిరుపతి ఐఐటి సామాజిక కార్యక్రమాలతో పాటు విద్యార్థులను ఐఐటికి సంబంధించి అవగాహన, రాబోవు రోజుల్లో విద్యలో పోటీ తత్వాన్ని పెంపొందించుటకు ఐఐటి వినూత్న ప్రయోగాన్ని చేపట్టింది. ఈ నేపథ్యంలో ఐఐటికిసంబంధించి విద్యార్థిదశ నుంచి ఉత్సాహం పెంపొందించుటకు ప్రయత్ని స్తున్నారు. విద్యార్థి వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ ఎన్ఎస్ మూర్తి, ఎన్ఎస్ఎస్ ఫ్యాకల్టీ సలహాదారు దేబాశిష్ల్ మోండల్, ప్రోగ్రాంఆఫీసర్ మహేష్‌కుమార్ సారధ్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ముఖ్యవక్తగా డైరెక్టర్ కె.ఎన్.సత్యనారాయణ హాజరై ప్రసంగించారు. విద్యలో పోటీతత్వాన్ని పెంచుకొని నెంబర్‌వన్‌గా నిలవాలన్నారు.

**వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు:** ఏర్పేడులోని తిరుపతి ఐఐటిలో ఏర్పాటు చేసిన ఓపెన్ స్కూల్ దేకార్యక్రమాలకు శ్రీకాళహస్తి నియోజక వర్గంలోని వివిధ పాఠశాలల నుంచి సుమారు 250మందికి పైగా విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ సిబ్బంది ఐఐటిలో సదుపాయాలను వివరిస్తూ ఇక్కడి విద్యావిధానం, రీసెర్చ్ తిలకిం పజేసారు. కార్యక్రమాలు ఉల్లాస్ ట్రస్టు కేరీర్ గైడెన్స్ సెషన్‌తో ప్రారంభమైంది. ఈ సెషన్‌లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు అధ్యాపకులతో చర్చించారు. స్వల్పకాల వ్యవధిలో తిరుపతి ఐఐటి సాధించిన ప్రగతి ని అడిగి తెలుసుకున్నారు. ఫిజిక్స్, కెమిస్ట్రీ విభాగాలు వివిధ సైన్స్ ప్రయోగాలను ప్రదర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ మాట్లాడుతూ తిరుపతి పేరుతో వచ్చిన ఈ ఐఐటి విద్యార్థులను జాతీయ స్థాయిలో తీర్చి దిద్ది దేశంలోనే నెంబర్ వన్ ఐఐటిగా తీర్చి దిద్దటమే లక్ష్యంగా పని చేస్తుందని వివరించారు. విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకోవటానికి ఐఐటి ఎంతో దోహదపడుతుందని విద్యార్థులు పోటీ తత్వాన్ని పెంపొందించుకొని పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తే ఇక్కడ చేరటం సులభమన్నారు. ఈ ఐఐటిలో అత్యాధునిక సౌకర్యాలు కల్పించబడ్డాయన్నారు. విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకోనుటకు కేంద్ర ప్రభుత్వం ఇక్కడ ఓ చక్కటి అవకాశం కల్పించారన్నారు. మన ప్రాంతం విద్యార్థులు విజ్ఞానంలో ఎవ్వరికి తీసి పోరని అయితే ఎపోటీ తత్వంతో ఏదైనా సాధించవచ్చునన్నారు. ఈ సందర్భంగా ఆయన మహాత్మా గాంధీ పట్టుదలను వివరించారు. నేడు అమెరికాలో అందిస్తున్న విజ్ఞానం అంతా మన వాళ్లే అని గుర్తించాలన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్, ఉల్లాస్ ట్రస్టు సంయుక్త కార్యక్రమాలను సత్యనారాయణ అభినందించారు.

## పలాస రైల్వే స్టేషన్ వద్ద విషాదం

# రైలు కింద పడి ప్రేమికుల ఆత్మహత్య

**శ్రీకాకుళం, నవంబర్ 18 ప్రభాతవార్త ప్రతినిధి:** పలాస రైల్వేస్టేషన్ వద్ద విషాదం చోటు చేసుకుంది. గూడ్సు రైలు కింది పడి ప్రేమికులు ఆత్మహత్య చేసుకున్నారు. ప్రేమికులను పశ్చిమ బెంగాల్ రాష్ట్రం డార్జిలింగ్ ప్రాంతానికి చెందిన షేరింగ్ తాషి సెప్రా, రంజనారాయ్‌గా పోలీసులు గుర్తించారు. ఇద్దరు ప్రేమికులు శుక్రవారం రాత్రి గూడ్సు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. పలాస రైల్వే పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. పశ్చిమ బెంగాల్ రాష్ట్రం డార్జిలింగ్ ప్రాంతానికి చెందిన షేరింగ్ తాషి సెప్రా, రంజనా రాయ్ పలాస రైల్వే స్టేషన్ మూడో ప్లాట్‌ఫాంపై చాలా సేపు వేచి ఉన్నారు. అనంతరం శుక్రవారంరాత్రి గంటల సమయంలో విశాఖపట్నం నుంచి పలాస వైపు వస్తున్న గూడ్సు రైలు కింద ఇద్దరు ప్రేమికులు తలపెట్టి ఆత్మహత్యకు పాల్పడ్డారు.

మృతదేహాలు గూడ్సు రైలు పక్కన పడి ఉండడాన్ని చూసిన కొంత మంది రైల్వేపోలీసులకు సమాచారం అందించారు. మృతులు ఎక్కడ నుంచి వచ్చారు? ఏ ప్రాంతానికి చెందిన వారు? ఎందుకు ఆత్మహ త్యకు పాల్పడ్డారు తదితర అంశాలపై పోలీసులు ఆరా తీశారు. చివరకు మృతుల లగేజ్ పరిశీలిం చినప్పుడు వారి ఆధార్ కార్డు ఆధారంగా పశ్చిమ బెంగాల్ రాష్ట్రం డార్జిలింగ్ ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పలాసప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై షరీఫ్ తెలిపారు.

## పసిడి పతకాలను సాధించిన వారిని అభినందించిన సిఎస్




ఆసియా రోలర్ స్కేటింగ్‌లో పసిడి పతకాలను సాధించిన పి,చైత్రదీపిక, కె.కైవల్యలను అభినందిస్తున్న సీఎస్ జవహార్‌రెడ్డి

**విజయవాడ,నవంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** ఆసియా రోలర్ స్కేటింగ్‌లో పసిడి పతకాలను సాధించిన పి,చైత్రదీపిక, కె.కైవల్యలు శనివారం విజయవాడలో ప్రభుత్వ ప్రధానకార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహార్‌రెడ్డిని ఆయన మజిలీ కార్యాలయంలో కలుసుకున్నారు. ఇటీవల బీజింగ్‌లో జరిగిన 19వ ఆసియా రోలర్ స్కేటింగ్ చాంపి యన్‌షిప్‌లో బంగారు పతకాలను సాధించారు. సీఎం జగన్ ఇప్పటికే ప్రశంసించి. వారు ఈ క్రీడలో రాణించడానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, కొన్ని క్రీడాప్రోత్సహకాలను అందిస్తోందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో వారు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవ హార్‌రెడ్డిని కలుసుకున్నారు. తాము రోలర్ స్కే టింగ్‌లో సాధించిన బంగారు పతకాలు, ప్రశంసాపత్రాలను ఆయనకు చూపించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ సహకారంతో ప్రభుత్వం వారు ఈ క్రీడలో రాణించడానికి మరింత సహకారం అందిస్తుందని సిఎస్ డాక్టర్ కెఎస్ జవహార్‌రెడ్డి తెలిపారు.

# ఘనంగా కృష్ణవేణి సంగీత నీరాజనం నిర్వహిద్దాం

## కేంద్ర పర్యాటక శాఖ కార్యదర్శి విద్యావతి



కేంద్ర పర్యాటక శాఖ కార్యదర్శి వి విద్యావతికి మెమొంటో అందజేస్తున్న రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్యకార్యదర్శి రజిత్ భార్గవ, కలెక్టర్ ఢిల్లీరావు, సబ్‌కలెక్టర్ అధితిసింగ్

**విజయవాడ, నవంబరు 18, ప్రభాతవార్త:** కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 10 నుండి 12 వరకు విజయ వాడలో నిర్వహించనున్న కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలం దించాలని కేంద్ర పర్యాటక శాఖ కార్యదర్శి వి విద్యావతి కోరారు. నగరంలోని ఓ హోటల్‌లో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్యకార్యదర్శి రజిత్ భార్గవ్, జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు, సబ్ కలెక్టర్ అధితి సింగ్, మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, తదితర ఉన్నతాధికారులతో కలిసి ఈ కార్యక్రమానికి చేస్తున్న ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యావతి మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాల్లో తెలుగు భాష గొప్పదనాన్ని వారసత్వాన్ని చాటి చెప్పడానికి పురాతన కళలైన హరికథ, నామసంకీర్తనలపై ప్రజల దృష్టి పునరుద్ధరించేలా ఈ కార్యక్రమం నిర్వహించాలని కేంద్ర ప్రభు త్వం నిర్ణయించిందన్నారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో జీవం పోసుకున్న కర్ణాటక సంగీతాన్ని సంగీత నీరాజనం ద్వారా తెలుగువారికి చాటి చెప్పేందుకు నిష్ణాతులైన కర్ణాటక సంగీత విద్వాంసులు, కళాకారులతోదాదాపు 30 మంది గురువులు, వారి శిష్యబృందం సంగీత ఉత్సవాలను పండుగ వాతావరణం తలపించేలా నిర్వహిస్తామన్నారు. సంగీత వాయిద్య ప్రదర్శనలతో పాటు తెలుగు వారి వంటకాలతో ఫుడ్‌కోర్టులను రాష్ట్రంలో పేరెన్నిగన్న కలంకారి, ఉప్పాడ, వెంకటగిరి, గద్వాల్, పోచంపల్లి, మంగళగిరి వంటి సంప్రదాయక చేనేత ఉత్పత్తుల ప్రదర్శనలు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. తుమ్మల పల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం, బెరంపార్క్, దుర్గాఘాట్లు వేదకలుగా వుంటాయన్నారు. విజయవాడతో పాటు విజయనగరం, బొబ్బిలి, విశాఖపట్నం, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, ఒంగోలు, కర్నూలు నగరల్లో కృష్ణవేణి సంగీత నీరాజనం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమం ప్రజలందరికి చేరువయ్యేలా పలు ప్రసార మాద్యమాల ద్వారా తెలియజేయాలన్నారు. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి రజిత్ భార్గవ మాట్లాడుతూ తెలుగు సంస్కృతి సంప్రదాయాలను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు కేంద్ర ప్రభుత్వానికి ఆయన అభినందనలు తెలిపారు. 700 సీట్ల సామర్థ్యమున్న తుమ్మల పల్లి కళాక్షేత్రం సంగీత నీరాజనానికి అనువుగా వుంటుందన్నారు. అలాగే బెరంపార్కు, దుర్గా ఘాట్లలో నిర్వహించే కార్యక్రమాలు కనువిందు చేస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని శాఖల అధికారులు పూర్తి సహాయ సహకారాలందిస్తామన్నారు. అనంతరం కేంద్ర పర్యాటక శాఖ కార్యదర్శి వి విద్యావతి ఇంద్రకీలాద్రి చేరుకుని అక్కడ దుర్గమ్మను దర్శించుకున్నారు. తదుపరి సంగీత నీరాజనం నిర్వహించే తుమ్మలపల్లి కళాక్షేత్రం, బెరంపార్కు, దుర్గాఘాట్లను పరిశీలించారు. సమావేశంలో పర్యాటక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం



## పద్మావతి అమ్మవారికి రూ.2.5కోట్ల విలువైన

# బంగారుకాసుల మాల

## శాస్త్రోక్తంగా శ్రీవారి నుండి దేవేరికి సారె

**తిరుమల,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి పట్టపురాణి తిరుచానూరులో కొలువైన పద్మావతిఅమ్మవారి కార్తీకబ్రహ్మోత్సవాల్లో చివరిదైన పంచమీతీర్థంకు తిరుమల ఆలయం నుండి శాస్త్రోక్తంగా సారే తిరుచానూరుకు తీసుకెళ్ళారు. శ్రీవారి ఆలయం నుండి 2.5కోట్లు రూపాయలు విలువైన 5కిలోల బరువు ఉన్న కాసులమాల, యజ్ఞోపవీతం అమ్మవారికి కానుకగా సమర్పించారు. కార్తీకమాసంలో తిరుచానూరు పద్మావతి అమ్మవారికి అంగరంగవైభవంగా జరిగే తొమ్మిది రోజుల బ్రహ్మోత్సవాల్లో చివరిఘట్టమైన పంచమీతీర్థం ఉత్సవానికి దేవదేవుడు వేంకటేశ్వరుని నుండి సారే తీసుకెళ్ళడం సంప్రదాయం. ఇదే ఆనవాయితీని కొనసాగిస్తూ శనివారం వేకువజామున 2.30గంటల నుండి నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలి గడ్డ తదితర సుగంధద్రవ్యాలు కలగలిపిన పరిమళాన్ని విమానప్రాకారంలో ఊరేగింపు చేశారు. అనంతరం శ్రీవారి వక్షస్థల లక్ష్మిఅమ్మవారికి ఏకాంతంగా తిరుమంజనం నిర్వహించారు. ఉదయం 4.30గంటలకు తిరుమల ఆలయం నుండి పసుపు, కుంకుమ, ప్రసాదాలు, తులసి, వస్త్రాలు, ఆభరణాలతో సారేను ఏనుగు లపై ఆలయ నాలుగు మాఢ వీధుల్లో ఊరేగించి కాలినడకన భక్తితో తిరుమల నుండి తిరుపతి అలిపిరి వద్దకు తీసుకెళ్ళారు. ఊరేగింపుగా తిరుపతి నగరవీ ధుల్లో నుండి తిరుచానూరుకుచేర్చారు. అక్కడ సారేను టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి జెఇఒ వీరబ్రహ్మంకు అందజేశారు. పద్మ పుష్కరిణిలో పద్మావతిఅమ్మవారికి సారే సమర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఢిల్లీ స్థానిక ఆలయాల సలహామండలి ఛైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు, విఎస్ఒ నందకిశోర్ పాల్గొన్నారు.



# సిరులతల్లికి స్నపనతిరుమంజనం

## వేడుకగా జరిగిన పద్మావతి పంచమీతీర్థం

**తిరుపతి,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** అమ్మలగన్నఅమ్మ అలిమేలుమంగమ్మకు కార్తీక బ్రహ్మోత్సవాల్లో చివరిఘట్టమైన పంచమీతీర్థం ఉత్సవానికిముందు శనివారం ఉదయం విశేషంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. పంచమీతీర్థం మండపంలో మండపం వద్ద ఒక టన్ను పుష్పాలతో ఏర్పాటుచేసిన మండపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. పంచమీ తీర్థం మండపంలో అమ్మవారి ఉత్సవ మూర్తికి, చక్రత్తాళ్వార్‌కు పాలు, పెరుగు, తేనే, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో వేడుకగా విశేష స్నపనతిరుమంజనం నిర్వహించారు. అమ్మవారికి అలంకరించిన పచ్చచామంతులు, యాలకులు, ఆఫ్రికన్ గ్రేప్స్, ఎరుపు, పసుపు రోజాలు, వట్టివేరు, తులసిమాలలు, కిరీటాలు భక్తులకు కనువిందుచేశాయి. పద్మావతి అమ్మవారు జన్మించిన పంచమితిథిని పురస్కరించుకుని అశేషభక్త జనవాహిని పద్మపుష్కరిణిలో మధ్యాహ్నం 12గంటల నుండి 12.10గంటల వరకు పంచమీతీర్థంవేడుకగా జరిగింది. చక్రత్తాళ్వార్‌తోబాటు భక్తులు పెద్దసంఖ్యలో పుణ్యస్నానాలాచరించారు. ఈ ఘట్టం ప్రశాంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, జెఇఒలు సదా భార్గవి, వీరబ్రహ్మం, టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్, తిరుపతిజిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి, బోర్డుసభ్యులు, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖ కుమార్, టిటిడి సిఇ నాగేశ్వరరావు, డిప్యూటీ ఇఒలు గోవిందరాజన్, లోకనాథం, భక్తులు పాల్గొన్నారు. అత్యంత పటిష్ట భద్రత నడుమ పక్కా ప్రణాళికలతో భక్తులకు చిన్నపాటి అసౌకర్యం కలగకుండా ప్రశాంతంగా ముగించారు.



# పటిష్ట ప్రణాళికలు...భక్తుల సహకారం

## పోలీసుల సంయమనంతో పంచమీతీర్థం ప్రశాంతం

**తిరుపతి,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** వేలాదిగా తరలివచ్చిన అశేషభక్తులు, సుమారు 12-14గంటలపైగా పటిష్టప్రణాళికలు....భారీ పోలీసు బందోబస్తు....వెరసి భక్తుల సహకారంతో తిరుచానూరు పద్మావతిఅమ్మవారి పంచమీతీర్థం పుణ్యస్నానాలు ప్రశాంతంగా ముగిశాయి. సరిగ్గా మధ్యాహ్నం 12-12.10 గంటల మధ్య తిరుచానూరులోని పవిత్రమైన పద్మపుష్కరిణిలో చక్రత్తాళ్వార్‌తో బాటు ఆలయ అర్చకులు, భక్తులు ఒక్కసారిగా పుణ్యస్నానాలాచరించేలా చూడటంలో తిరుపతి జిల్లా పోలీసు యంత్రాంగం, టిటిడి విజిలెన్స్ సిబ్బంది పనితీరు అభినందనీయం. తొమ్మిదిరోజుల అమ్మవారి బ్రహ్మోత్సవాలు శనివారం మధ్యాహ్నం ప్రశాంతంగా ముగియడంతో అందరూ సంతృప్తి చెందారు. ఎక్కడా ఎలాంటి చిన్న ఇబ్బందులు కలగకుండా అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా భద్రతా ఏర్పాట్లను తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్, తిరుపతి అదనపు ఎస్పీలు కులశేఖర్, విమలకుమారి, డిఎస్పీలు, సిఐలు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రశాంతంగా క్యూలైన్ల నిర్వహణ, పుష్కరిణాలో పవిత్ర పుణ్యస్నానాలాచరించేలా చూశారు. అమ్మవారి పంచమీతీర్థంకు అశేషంగా భక్తులు విచ్చేస్తారని ముందుగానే ఊహించిన పోలీసులు హోల్డింగ్ పాయింట్లు ఏర్పాటు చేసి నేరుగా అక్కడ నుండి పుణ్యస్నానం ఆచరించడానికి పంపారు. అనంతరం బయటకు వెళ్లేలా సాఫీగా ప్రవేశ నిష్క్రమణ మార్గాలు నిర్వహిం చారు. ప్రశాంతంగా సుమారు1.50లక్షలమంది భకులుపుణ్యస్నానాలాచరించినట్లు టిటిడి అంచనా.

'గత ఏడాది మిరప, పత్తి పంటలు బాగా పండాయి. మాకు పని కూడా దొరికింది. అయితే ఈ సారి వర్షాలు లేక పంటలు వేయలేదు. మాకు పనుల్లేవు. బేల్దారి పని కోసం హైదరాబాద్ వచ్చాం. సంక్రాంతి వరకూ ఈ సారికి అంతే. నేను,నా భార్యకూడా వచ్చేశాం. పిల్లలు మాత్రం మా పెద్దోళ్లతో ఉన్నారు. పొట్ట గడుపుకోవడానికి వలస తప్పడం లేదు. కృష్ణా జిల్లా ఏకొండూరు మండలం మాధవరంగ్రామానికి చెందిన అర్జునుడు. 8,6 తరగతులు చదువుఉన్న వారిపిల్లలు ఊళ్లో ఉండగా, తల్లిదండ్రులు మాత్రం పనుల కోసం హైదరాబాద్ వలస వెళ్లారు.ఈవిధంగా ఆ గ్రామం నుండి సుమారు 20కుటుంబాల వారు ప్రస్తుతం హైదరాబాద్‌లో పనిచేసుకుంటున్నారు. "వర్షాభావ పరిస్థితులతో మా ప్రాంతంలో కరవు విలయ తాండవం చేస్తోంది.చుక్కనీరు లేక నేలనెర్రెల ఇచ్చి పంటలు ఎండిపోతున్నాయి. పొలాలు బీలువారి, మొక్కలు జీవంకోల్పోయి ఎండిపోయాయి.ఉరవకొండ మండలం పేక్షానిపల్లి వివిధ పంట సాగుకు పెట్టిందిపేరు.సుమారు 2వేల ఎకరాల్లో మిరప, వేరుశనగ, వరి, మొక్కజొన్నతో పాటు, అనేక పంటలు వేశాం.విత్తు నాటింది మొదలు మాకు వరుణుడు చుక్కలు చూపించాడు.ఖర్చు తడిసి మోపెడై ఆర్థికభారం పెరిగినాపంటలకు తడులు అందలేదు.చేసేదేమీ లేక చాలామంది రైతులు ఎండిన పంటలను తొలగించారని రైతు వెంకటేశ్వరావు కన్నీటి పర్యాంతమయ్యారు. ఇవన్నీ ఆంధ్రప్రదేశ్‌లోని వివిధప్రాంతాల్లో కరవు పరిస్థితుల తీవ్రను చూపుతున్నాయి. ఉపాధి దొరక్కపోవడంతో వర్షాభావ మండలాలనుండి పలువురు దూరప్రాంతాలకు వలసవెళుతున్నారు. తగినన్ని వానలులేక రాష్ట్రంలోని వివిధప్రాంతాల్లో వ్యవసాయ కార్యకలాపాలు నిలిచిపోయాయి. రైతులు అవస్థలు పడుతున్నారు. ఇదే పరిస్థితి రబీసాగకు కూడా తప్పడంలేదు. ఇక తెలంగాణ విషయానికివస్తే అంతతీవ్రంగా లేకున్నా, వర్షాభావ పరిస్థితులు మాత్రంసాగుపై చూపుతోంది. పరిస్థితి ఒక్కవానాకాలనికే కాకుండా ప్రధానంగా యాసంగి సీజనులోకూడా సాగునీటిసమస్య తీవ్ర రూపందాల్చే పరిస్థితులు తప్పడం లేదు.

# ఆంధ్రప్రదేశ్‌లో సాగీసాగని సాగు

**సిహెచ్ వి వి రఘుబాబు**

అన్నదాతలకు వర్షాలు సహకరించడం లేదు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లో ఈ సారి సాగు సంక్షోభం తలెత్తే ప్రమాదం ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్‌లో ఖరీఫ్ సీజనులో కరవు పరిస్థితులు నెలకొనగా,రబీలోనూ ఇదే పరిస్థితులు తప్పడం లేదు.అలాగే తెలంగాణలో రిజర్వాయర్ల లో నీటి నిల్వలు లేక వానాకాలం (ఖరీఫ్)సాగు ఒకింత దెబ్బ తినగా, ప్రస్తుత యాసంగి (రబీ)సాగుకు కూడా నీటి సమస్య ఉత్పన్నమవుతోంది. ఖరీఫ్ సీజనులో ఆశించిన వర్షాలు కురియకపోవడంతో ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల్లోని రిజర్వాయర్లలో నీటిమట్టాలు గణనీయంగా తగ్గిపోయాయి. వర్షాభావ పరిస్థితులతో ఆంధ్రప్రదేశ్‌లో పలుజిల్లాల్లో కరవు పరిస్థితులు ఏర్పడ్డాయి. నైరుతితో పాటు, ఈశాన్య రుతుపవనాలు కూడా ఆశాజనకంగా లేకపోవడంతో దేశవ్యాప్తంగాతో పాటు, తెలుగు రాష్ట్రాల్లోనూ వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆంధ్రప్రదేశ్ లో అధికారిక లెక్క ప్రకారం 17 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైంది. కేవలం 9జిల్లాల్లో మాత్రమే సగటు వర్షపాతానికి చేరువలో కనిపిస్తోంది.రాష్ట్రవ్యాప్తంగా 742.22 మిల్లీ మీటర్ల వర్షం కురియాల్సి ఉండగా, ఈ సారి కేవలం 501.57 మిల్లీ మీటర్ల వర్షపాతంతో 32.42శాతం లోటు వర్షపాతం నమోదైంది. 2018 తర్వాత గడచిన ఐదేళ్లలో ఇలాంటి పరిస్థితి ఇదే తొలిసారి. అంతకు ముందు వరుసగా 2015 నుండి 2018 వరకూ యేటా కరవు సమస్య ఉండేది. ఈసారి లోటు వర్షపాతం మూడో వంతు ఉండటంతో సమస్య తీవ్రంగా కనిపిస్తోంది. దీంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్టోబరు 31 రాత్రి 103 మండలాల్లో కరవు సమస్య ఉన్నట్లు ప్రకటించింది. 80 మండలాల్లో తీవ్రమైన, మరో 23 మండలాల్లో ఓ మోస్తరు కరవు ఉందంటూ గెజిట్ నోటిఫికేషన్‌లో పేర్కొంది. కర్నూలు జిల్లాలో 22, నంద్యాలలో 5, అనంతపురంలో 28, సత్యసాయిలో 7,అన్నమయ్యలో 2, చిత్తూరు జిల్లాలో 2 మండలాలను తీవ్ర కరవు మండలాలుగా గుర్తించింది. వాటితో పాటు, ఎన్టీఆర్ జిల్లాలో 2, కర్నూలులో 2, నంద్యాలలో 1, అన్నమయ్యలో 2, చిత్తూరులో 2, సత్యసాయి జిల్లాలో 14 మండలాలను ఒక మోస్తరు కరవు మండలాలు ఉన్నాయి. దీంతో రాష్ట్రంలో ఖరీఫ్‌లో 72 లక్షలకు పైగా ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేయాల్సి ఉండగా, సుమారు 25 లక్షల ఎకరాల్లో సాగు ముందుకు సాగలేదు. గ్రామీణ ప్రాంతాల్లో తాగు నీటి కొరత, కొన్ని ప్రాంతాల్లో సాగు నీటి సరఫరా సమస్య ఏర్పడుతోంది. పత్తి, పొగాకు, మిరప వంటి పంటలు ఎండిపోయాయి. కృష్ణా డెల్టాలో వరి సాగుదారులకు నీటి కష్టాలు తప్పలేదు. ముఖ్యంగా కృష్ణా, బాపట్ల జిల్లాల్లో ఈ సమస్య ఎక్కువగా



ఉంది. వరి పొలాలు బీటలు వారడంతో ఏలూరు, పల్నాడు జిల్లాల్లో కూడా రైతుల్లో ఆందోళన నెలకొంది. కరవు కారణంగా సాగు లేక, ఉపాధి లభించక కూలీలు వలస వెళ్లాల్సి వస్తోంది. రాయలసీమలో ప్రధాన పంట వేరుశెనగ వర్షాభావంతో లక్షలాది ఎకరాల్లో సాగు తగ్గింది. ఇక ప్రస్తుత రబీ విషయానికి వస్తే రాష్ట్రంలో 23 లక్షల ఎకరాల్లో సాగు చేయాలనే లక్ష్యానికి ఇప్పటి వరకూ 12 శాతం మేర 2,68,177 ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. గత ఏడాది ఇదే సమయానికి 3,22,947 ఎకరాల్లో సాగైంది. కరవు నేపథ్యంలో ఈ రబీలో వేరుశెనగ, వరి తదితర పంటల సాగు విస్తీర్ణం తగ్గుతుందని అంచనా. ఇక తెలంగాణలో ఆశించిన స్థాయిలో వర్షాలు లేక దాని ప్రభావం వానాకాలం, యాసంగి సాగుపై తీవ్రంగా చూపుతోంది. ప్రధానంగా కృష్ణా నదికి వరదలు రాకపోవడంతో నాగార్జున సాగర్ పరిధిలో పంటల సాగుకు తీవ్ర అవాంతరాలు ఏర్పడ్డాయి. సాగర్‌లో నీరు డెడ్ స్టోరేజీకి చేరడంతో ఎడమ కాలువ పరిధిలోని ఆయకట్టుకు వానాకాలం పంటకు నీటిని అందించలేకపోయారు. ఈ యాసంగిలో కూడా పంటలకు సాగు నీటిని ఇచ్చే పరిస్థితి కన్పించడం లేదు. సాగర్ లెఫ్ట్ కెనాల్ కింద నల్లగొండ, సూర్యాపేట్, భువనగిరి, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలలోని సుమారు 10.40 లక్షల ఎకరాలకు సాగు నీటిని అందించాల్సి ఉంది. అయితే కృష్ణా బేసిన్‌లో వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో పాటు, ఎగువ నుండి వరద నీరు సైతం రాకపోవడంతో రిజర్వాయర్‌లో నీరు డెడ్ స్టోరేజీకి చేరింది. కాగా ఎనిమిది సంవత్సరాలుగా ప్రతీ సీజనులో సాగర్ ఆయకట్టు పరిధిలోని పంటలకు రెండు పంటలకు నీటిని విడుదల చేస్తున్నారు. ఈ ఏడాది అగస్టు, సెప్టెంబరులో తుపానులు, వాయుగుండాల ప్రభావంతో సాగర్‌లోకి నీరు చేరితే మొదటి జోన్ కైనా సాగు నీటిని విడుదల చేయవచ్చని భావించినా సాగర్‌లోకి చుక్క నీరు చేరలేదు. దీంతో ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో దాదాపు 4.10 లక్షల ఎకరాలు పడావు పడ్డాయి. ఇందులో నల్లగొండ, సూర్యాపేట్ జిల్లాల్లో 2.10 లక్షల ఎకరాలు, ఖమ్మం జిల్లాలో మరో 2లక్షల ఎకరాల్లో ఏ పంటలూ సాగు కాలేదు.ఈ యాసంగి సీజనులో కూడా సాగర్ కింద ఆయకట్టుకు సాగుకు నీటిని ఇచ్చే అవకాశం కనిపించడం లేదు. సాగర్‌తోపాటు, మేడిగడ్డ ప్రాజెక్టు పిల్లర్లు దెబ్బతినడంతో రిజర్వాయర్‌లోని నీరంతటినీ వదిలివేశారు. అసలే వర్షాభావ పరిస్థితుల్లో రిజర్వాయర్‌లోకి నీటిమట్టం ఆశాజనకంగా లేకపోగా, ఉన్ననీటిని కూడా వృధాగా వదిలివేయడంతో దీనికింద ఆయకట్టుకు యాసంగిలో సాగునీటి సమస్య ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఈ పరిస్థితుల్లో తెలుగు రాష్ట్రాల్లో వరి పంట సాగు కన్నా ఇతర పంటలే వేస్తేనే మంచిదని ప్రభుత్వాలు భావిస్తున్నాయి. వరి సాగుకు నీరు, ఖర్చులు, ఎరువులు, పురుగు మందులు తదితర వాటికి కింద ఎక్కువ ఖర్చు చేయాల్సిన అవసరం ఉందని, అదే కూరగాయలు, వాణిజ్య పంటల సాగు అయితే అవన్నీ మిగులుతాయనేది శాస్త్రవేత్తల సూచన. ఎకరంలో వరి సాగుకు అవసరమయ్యే నీటితో సీతాఫలం పంటను 7.50 ఎకరాల్లో వేయవచ్చు. ఈ సాగుకు ఎకరానికి రూ.57,900 ఖర్చవుతుండగా, 65 నుండి 75 క్వింటాళ్ల వరకూ దిగుబడి వస్తుంది. ఎకరానికి రూ.2.80 లక్షల ఆదాయం వస్తుంది. దీంతో ఖర్చులు పోను నికర ఆదాయం రైతుకు ఎకరానికి రూ.2.20 లక్షల వరకూ మిగులుతుంది.అదే వరి సాగు చేస్తే ఎకరానికి నికరఆదాయం రూ.12,500 మాత్రమే వస్తుంది.అంతేకాకుండా వరిసాగుకు ఎకరానికి రోజుకు 60 వేల లీటర్ల నీరు అవసరం ఉండగా, రూ.25వేల వరకూ సాగు ఖర్చవుతుంది.అలాగే పత్తి సాగుకు ఎకరానికి రోజుకు 28 వేల లీటర్ల మేర నీరు అవసరం ఉం డగా, ఎకరానికి రూ.30 వేలు ఖర్చువుతుంది. నికర ఆదాయం రూ.14 వేలు రైతుకు మిగులుతుంది. అల్లం సాగుకు ఎకరానికి రోజుకు 32 వేల లీటర్ల నీరు కావాల్సి ఉండగా, సాగు వ్యయం రూ.69 వేలు అవుతుండగా, ఖర్చులు పోను నికర ఆదాయం రూ.2,16,000 ఉంటుంది. బెండ సాగుకు ఎకరానికి 32 వేల లీటర్ల సాగు నీరు అవసరం ఉండగా, రూ.50 వేలు ఖర్చవుతుండగా, రూ.1,03,000 నికర ఆదాయం లభిస్తుంది. ఈ విధంగా వర్షాభావ పరిస్థితుల్లో పండ్లు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు వంటి ఏ ఇతర పంటలు తీసుకున్నా వరి పంట కన్నా తక్కువ నీటితో ఎక్కువ ఆదాయం సంపాదించ వచ్చనేది వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. ●

# నల్ల తెరలు..

ఢిల్లీ

**ఎ.వి.వి ప్రసాద్**

నగరాలపై నల్లతెరలు పరచుకొంటున్నాయి. కొన్ని చోట్ల అవి పట్టణాలకూ వ్యాపిస్తున్నాయి. నల్లటి పొగలు నలు దిశలా నర్తిస్తున్నాయి. అవి మామూలు పొగలుకాదు. వాయుకాలుష్యం తీవ్రస్థాయికిచేరుతున్న పొగలు. స్వచ్ఛమైన గాలి అనేమాట పుస్తకాలలో చదువుకొనడానికి మాత్రమే పరిమితమైనదనిపిస్తోంది. గతవారం ఢిల్లీతోపాటు ముంబాయి, కోల్‌కతా కూడా వాయుకాలుష్యంతో ఉక్కిరిబిక్కిరయ్యాయి. దీపావళి తర్వాతైనా వాయుకాలుష్యం తగ్గవచ్చని భావించిన ఢిల్లీవాసుల ఆశలు ఆవిరయ్యాయి. గతవారం ఆరంభం నుంచే ఢిల్లీలో వాయు నాణ్యత సూచి (ఎక్యూఐ) 392 నుంచి 450 దాకా చేరిందంటే అక్కడి ప్రజలు ఎంత దుర్భరమైన జీవనం గడపవలసి వస్తున్నదో అర్థమవుతుంది. స్వచ్ఛమైన గాలికూడా కరవైతే మనుషులు గాని, ఇతర ప్రాణులుగాని ఎలా బతకగలవన్నదే ప్రస్తుతం మిలియన్ డాలర్ ప్రశ్న.ఢిల్లీలో ఏ ప్రాంతంలో చూసినా నల్లతెరలే. ఫలానా చోట మంచిగాలి దొరుకుతుందనే ఆశే లేదు. కృత్రిమంగా ఏ ఆక్సిజన్ ట్యూబులో పట్టుకొని తిరగడం వేరు, మంచి గాలి సహజంగా దొరికే చోట జీవించడం వేరు. కానీ ఢిల్లీలో అటువంటి వాతావరణమే కనిపించడం లేదంటే దేశరాజధాని పరిస్థితి ఎంత శోచనీయంగా ఉన్నదో తెలుస్తుంది.అక్కడి గాలిపీల్చితే రోజుకు పది సిగరెట్లు కాల్చడంతో సమానమని వైద్యులు అంటున్నారంటే పరిస్థితి ఎంతగా చేయిదాటిపోతున్నదో అర్థమవుతుంది. దీర్ఘకాలం ఆ గాలిని పీల్చితే ఊపిరితిత్తుల వ్యాధులు తప్పవని కూడా డాక్టర్లు అంటున్నారు. ఓస్విస్ కంపెనీ ఐక్యుఎయిర్ అంచనా ప్రకారం గతవారం అత్యంత కాలుష్యపూరిత నగరాలుగా ఢిల్లీ,ముంబయి, ఢాకా, లాహోర్ నిలిచాయి.తర్వాత స్థానాల్లోకోల్‌కతా, అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నై,హైదరాబాద్ కూడా ఉన్నాయి. అయితే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే బెంగళూరు, హైదరాబాద్ కూడా ఉన్నాయి. అయితే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే బెంగళూరు, హైదరాబాద్‌వంటి నగరాల్లో పరిస్థితిని అదుపులోకి తేవచ్చు. కానీ ఢిల్లీ, ముంబయి నగరాలే ఎక్కువ ఆందోళన కలిగిస్తున్నాయి. ఢిల్లీలో వాయుకాలుష్యాన్ని భరించలేక శ్రీమతి సోనియాగాంధీ గతవారం గోవా వెళ్లారంటే ఎంత హృదయవిదారకరమైన పరిస్థితిలో ప్రజలు అల్లాడుతున్నారో స్పష్టమవుతుంది.వాయు నాణ్యత సూచి500-550 మధ్య ఉంటే ప్రజారోగ్యం అత్యంత ప్రమాదంలో పడిందనిచెప్పవచ్చు.అప్పటికే వివిధ వ్యాధులున్న వారికి ఇది మరింత సమస్యాత్మకం అవుతుంది. ముఖ్యంగా ఆస్మా వంటి దీర్ఘకాలిక రుగ్మతలతో బాధపడుతున్న వారికి ఈ వాయుకాలుష్యం ప్రాణాంతకమవుతుందని కూడా డాక్టర్లు చెబుతున్నారు. మనదేశంలోని మొదటి పదిప్రధాన నగరాలలో ఎక్యుఐ 100 నుంచి 450 దాకా ఉన్నదంటే ఆ ప్రాంతాలు ఇక వాసయోగ్యం కావనే భావించవలసివస్తుంది.



వాహన కాలుష్యం

హర్యానా, రాజస్థాన్, యుపి, పంజాబ్ రాష్ట్రాల్లో పంట వ్యర్థాల కాల్చివేతల కారణంగా ఢిల్లీ నగరం కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరయిందనే విషయం కనుగొనడంతో సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని ఆయాప్రభుత్వాలకు తక్షణ ఆదేశాలను జారీచేసింది. పంట వ్యర్థాల దహనాన్ని ఆపేందుకు కఠినచర్యలు తీసువాలనీ, అవసరమైతే కొన్ని ప్రోత్సాహకాలు ప్రకటించాలనీ సుప్రీంకోర్టు సూచించింది. దీపావళి రోజున ఢిల్లీలో బాణాసంచా కాల్చవద్దని కూడా హెచ్చరించింది.అయితే ఢిల్లీ ప్రభుత్వం ఈ నివారణ చర్యలలో సరైన విధంగా వ్యవహరించలేదనే విమర్శలు వస్తున్నాయి. రాజధానిలో వాహన కాలుష్యాన్ని తగ్గించడానికి ఎటువంటి చర్యలను తీసుకొంటున్నారో చెప్పాలని ఢిల్లీ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. దానిపై ఢిల్లీ ప్రభుత్వం గతవారం ఒక నివేదిక సమర్పించింది గాని, సుప్రీంకోర్టు దానిపై పెదవి విరిచింది. ఇంతేనా?అని ప్రశ్నించింది. ఆ వెంటనే ఢిల్లీ ప్రభుత్వం వాహనాలకు సరి, బేసి విధానం ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించింది. ఆ విధానం గతంలో ఒకసారి ప్రవేశపెట్టినప్పుడు తీవ్ర విమర్శలపాలైంది. దానివల్ల వాతావరణ కాలుష్యం తగ్గకపోగా, మరింత గజిబిజి పరిస్థితులేర్పడ్డాయంటూ విమర్శలు వచ్చాయి. ఇప్పుడు మళ్లీ అటువంటి గందరగోళ పరిస్థితే ఢిల్లీలో నెలకొంది.కాలుష్య తీవ్రత వల్ల చిన్నపిల్లలు తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటుండడంతో విద్యాసంస్థలకు ఓవారం రోజులు సెలవులు కూడా ప్రకటించారు.కానీ పరిస్థితి ముదరడంతో ఆ సెలవుల్నిపొడిగించాలని అనుకుంటున్నారు.కాలుష్య నియంత్రణకు కృత్రిమవానలు కురిపించాలని కొందరు నిపుణులు సూచించడంతో ఢిల్లీప్రభుత్వం ఆ ప్రయత్నమూ చేస్తోంది. కానీ ఈ ప్రక్రియకు ఖర్చు ఎక్కువ అవుతుంది. ఇవన్నీ తాత్కాలిక చర్యలే. నియంత్రణ చర్యలు తీసుకొంటున్నారని చెప్పడానికి మినహా వాటి వల్ల ఎక్కువ ప్రయోజనం లేదని నిపుణులు కూడా పేర్కొంటున్నారు.వాయు కాలుష్య సమస్యకు 'అత్యవసర పరిష్కారం' కనుగొనడానికి ఎన్ని మార్గాలున్నాయో అన్నిటిని పరిశీలించాలని సుప్రీంకోర్టు చేసిన సూచన ఎన్ని రాష్ట్రప్రభుత్వాలకు వినిపించిందోమరి! కేంద్ర వైద్య, ఆరోగ్యశాఖ కూడా తక్షణమే స్పందిస్తూ వాయుకాలుష్యాన్ని అరికట్టడానికి రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి ప్రణాళికలు కూడా రూపొందించుకోవాలని సూచించింది.దానిని మరింత ముందుకు తీసుకువెళ్తూ నగర, పట్టణస్థాయి ప్రణాళికలు కూడా రూపొందించుకోవడం అవసరం. 'సూక్ష్మ'స్థాయిలో కృషి జరిగినప్పుడే రాష్ట్రస్థాయిలో పరిస్థితి మెరుగుపడుతుంది. అలాగే వాయుకాలుష్య సంబంధ ఆరోగ్యసమస్యలకు చికిత్స అందించే ఆస్పత్రులను కూడా విస్తరించాలి.అటువంటి ఆస్పత్రులు ఎంత ఎక్కువగా ఏర్పాటైతే అంత చక్కని వైద్య సదుపాయాలు ప్రజలకులభిస్తాయి. వాయుకాలుష్యాన్ని ఎదుర్కొనడానికి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకొనకపోతే చాలా దగ్గరలోనే తీవ్ర పరిస్థితులేర్పడి మరణాలు కూడా పెరుగుతాయి. ●

# లాభమా! నష్టమా?

బ్రిటన్

**గన్ని మోహన్**

అగ్రరాజ్యమే అయినా, అంతగా వార్తలలోకి రాని బ్రిటన్ ప్రధాని గతవారం మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ పేరుతో కొందరు మంత్రులను తొలగించడం, మరికొందరిని చేర్చుకోవడం ద్వారా సంచలనం సృష్టించారు. ఇటీవలే యేడాది పాలన పూర్తి చేసుకొన్న రిషీసునాక్ ఆకస్మికంగా తీసుకొన్న ఈ చర్య ఆయన కన్జర్వేటివ్‌పార్టీకి లాభమా, లేక దేశానికి ప్రయోజనమా? అనే అంశంపై విశ్లేషకులు రకరకాలుగా వ్యాఖ్యానిస్తున్నారు. కానీ జాగ్రత్తగా పరిశీలిస్తే, సునాక్ ఏదో 'అభద్రతా వాతావరణం'లో ఉన్నట్లు స్పష్టమవుతుంది. ఆ అభద్రత ఆయనకు పార్టీలోని సీనియర్ల వలన వస్తున్నదా, లేక విదేశాంగ విధానం లోపభూయిష్టంగా ఉండడం వల్ల వస్తున్నదా అన్నది పరిశీలించవలసి ఉంది. ఆయన తొలగించిన కీలక మంత్రి సుయెలా బ్రేవర్మన్ ఇటీవల 'తిరుగుబాటుదారు'గా పార్టీలో చర్చనీయాంశమవుతున్నారు. కొద్ది రోజులుగా ఆమె చేస్తున్న వివాదాస్పద ప్రకటనలు పార్టీని మరోమారు రెండు వర్గాలుగా చీల్చే ప్రమాదాన్ని కూడా సూచించాయి. ఈ దశలోనే ప్రధాని సునాక్ ఆమెను తొలగించినట్లుగా చెబుతున్నారు.యుకెలో తొలిహిందూ ప్రధానిగా పేరుతెచ్చుకున్న సునాక్‌కు మొదటి నుంచి పెద్ద వ్యతిరేక వర్గమే ఉంది. కానీ బ్రెగ్జిట్ రిఫరెండం తరువాత దేశంలో ఏర్పడిన అనిశ్చిత పరిస్థితి వల్ల ఏ ఒక్కప్రధాని పూర్తికాలం పదవిలో కొనసాగలేకపోతున్నారు. బ్రెగ్జిట్ ఫలితంగా ప్రధాని పదవి నుండి వైదొలగిన డేవిడ్ కామెరాన్ తాజా పునర్వ్యవస్థీకరణలో విదేశాంగ మంత్రిగా నియమితులు కావడమూ విశేషమే. హౌజింగ్ మంత్రి రేచల్ మెక్లీన్‌ను కూడా సునాక్ పదవి నుంచి తప్పించారు. మరో ఆరుగురు జూనియర్ మంత్రులు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. అయితే ఈ మార్పులలో బ్రేవర్మనేను తొలగించడం, కామెరాన్‌ను తీసుకోవడమే ఎక్కువ సంచలనం సృష్టించింది. సునాక్ మాదిరే, భారతీయ మూలాలున్న మరో నేత బ్రేవర్మన్. ఆమెకు ఇటువంటి ఉద్వాసన ఇది రెండోసారి. గాజా-ఇజ్రాయెల్ యుద్ధంలో పాలస్తీనా తీరుపై ఆమె చేసిన వ్యాఖ్యలు ఇటీవల చాలా సంచలనం సృష్టించాయి. కన్జర్వేటివ్ పార్టీ విధానాలకు విరుద్ధంగా ఆమె వ్యవహరిస్తున్నారనే విమర్శలు కూడా వినిపించాయి. లండన్‌లో జరిగిన పాలస్తీనా మద్దతుదారుల ర్యాలీని నియంత్రించడంలో పోలీసులు విఫలమయ్యారంటూ ఒక విమర్శా వ్యాసాన్ని 'దిటైమ్స్' పత్రికలో బ్రేవర్మన్ ప్రచురించడంతో అది మరింతగా సంచలనం సృష్టించింది. ఇంటా బయటా మళ్లీ విమర్శలువెల్లువెత్తాయి. హోంమంత్రిగా ఉండి ఇలాంటి వ్యాఖ్యలు బాహాటంగా చేయడం మంచిది కాదంటూ విపక్షాలతోపాటు అధికార కన్జర్వేటివ్ సీనియర్ నాయకులు కూడా మండిపడ్డారు. అప్పటి నుంచి సునాక్‌పై ఒత్తిడి పెరిగింది. ఆమె రాజీనామా చేయాలనే డిమాండ్ అధికార పార్టీ నేతల నుండి సైతం వచ్చింది. గతవారం సునాక్ ఆమెకు ఫోన్ చేసి



రిషీ సునాక్

రాజీనామా చేయవలసిందిగా కోరారనీ,అందుకు ఇచ్చిన 48గంటల గడువు పూర్తికాగానే ఆయన ఆమెను తొలగించారనీ చెబుతున్నారు. సునాక్‌కు ముందు లిజ్‌ట్రస్ ప్రధానిగా ఉన్నప్పుడు కూడా బ్రేవర్మన్ (43)మంత్రిగా ఉన్నారు. అప్పుడు కూడా ఇటువంటి వివాదాలలోనే చిక్కుకొని ఉద్వాసనకు గురయ్యారు.ట్రస్‌కు, బ్రేవర్మన్‌కు పడేదికాదనీ, అందుకే ప్రధానిని ఆమె తీవ్రంగా వ్యతిరేకించేవారనీ అప్పట్లో అనుకొనేవారు. ఆ తర్వాత లిజ్‌ట్రస్ కూడా ప్రధాని పదవికి రాజీనామాచేయడం, ఆస్థానంలో సునాక్ ప్రధాని పదవి చేపట్టడం, మళ్లీ బ్రేవర్మన్‌నే హోంమంత్రిగా నియమించడం జరిగాయి. మొదట్లో బ్రేవర్మన్ సునాక్‌కు చాలా సన్నిహితంగా ఉన్నట్లు కనిపించినా, ఎందుకో కొద్ది కాలానికే విభేదాలు మొదలైనట్లుగా చెబుతున్నారు. బ్రేవర్మన్‌ను తొలగించడానికి సునాక్ చాలా ఆలోచించారనీ, భవిష్యత్తులో ఆమెనుంచి ఎదురయ్యే సవాళ్లను స్వీకరించడానికి సిద్ధపడే తొలగించారనీ అంటున్నారు.ఉద్వాసనకు గురైన తర్వాత ఆమె చేస్తున్న విమర్శలను చూస్తే భవిష్యత్తులో సునాక్‌కు మరిన్ని సమస్యలు ఎదురు కావచ్చనే అనిపిస్తుంది.మరో విచిత్రమైనఅంశం -బ్రెగ్జిట్ రిఫరెండంలో ఓటమి తర్వాత 2016జూన్‌లో ప్రధానిపదవికి రాజీనామా చేసిన డేవిడ్ కామెరాన్ ఏడేళ్ల 'నిశ్శబ్దం' తరువాత సునాక్ కేబినెట్‌లోవిదేశాంగ మంత్రిగా చేరడం, అప్పట్లో కామెరాన్ కేబినెట్‌లో సునాక్ మంత్రిగా ఉండగా,ఇప్పుడు సునాక్ కేబినెట్‌లో కామెరాన్‌మంత్రి అయ్యారు. అప్పట్లో వారిద్దరి మధ్య చాలావిభేదాలు వెలుగులోకి వచ్చాయి. ఒక మాజీ ప్రధానిని ఇలా మంత్రివర్గంలోకి తీసుకోవడం కూడా బ్రిటన్‌లోచాలా అరుదనేచెప్పాలి.నిజానికి ప్రస్తు తం ఆయన ఎంపీ కూడా కాదు. అయినా ఆయనను ఎగువసభ అయిన 'హౌస్‌ఆఫ్ లార్డ్స్'లోకి తీసుకొన్నారు. ఇలా ఎగువసభ నుంచి విదేశాంగ మంత్రిని నియమించడం కూడా 40 యేళ్ల తరువాత ఇదే మొదటిసారి. 'గతంలో రిషితో నేను విభేదించిన మాట వాస్తవమే. కానీ ఇప్పుడాయన సమర్థవంతంగా ప్రధాని పదవిలో ఉన్నాడు'అంటూ ఇటీవలే కామెరాన్ చేసిన ఒక ప్రకటన తర్వాత కొద్ది రోజులకే విదేశాంగ మంత్రి సీటులో కూర్చున్నారు. ఇక సునాక్, కామెరాన్ కలిసి పనిచేస్తారా, లేక పార్టీలో గట్టిపట్టున్న కామెరాన్ తరిగిచక్రం తిప్పుతారా అన్నది చూడవలసి ఉంది. కేబినెట్‌లో సునాక్ చేసిన తాజా మార్పుల వల్ల ఆయనకు లాభమా, నష్టమా? అనే చర్చ ఇప్పుడు ఎక్కువగా జరుగుతోంది. మరో యేడాదిలో సాధారణ ఎన్నికలు జరగనుండడంతో సునాక్ తనస్థానాన్ని పదిలం చేసుకొనడానికే ఈ మార్పులు చేపట్టారని మెజారిటీ విశ్లేషకులు భావిస్తున్నారు. విపక్ష లేబర్ పార్టీకి ప్రజాదరణ పాయింట్లు పెరిగిన నేపథ్యంలో కన్జర్వేటివ్‌లను ఎన్నికలవైపు తీసుకువెళ్తున్న సునాక్ ఎంతవరకు సఫలీకృతులవుతారో చూడాలి.పార్టీలో గట్టిపట్టు ఉన్న బ్రేవర్మమన్ ఏం చేయబోతున్నారన్నదికూడాఆసక్తికరమైన విషయమే.●

# నిట్టనిలువుగా చీలుతున్న ఆర్థిక ప్రపంచం

**బి. లలితానంద ప్రసాద్**

పోరు నష్టం పొందులాభం, కలిసి ఉంటే కలదు సుఖం, ఐక్యమత్యమే మహాబలం, ఏకకాలంలో కుటుంబానికి,వసుధైక కుటుంబానికి ఇవి వర్తిస్తాయి. ప్రపంచీకరణ పేరుతో ఏక ధ్రువ ప్రపంచం కలిసినట్లే కలిసిమరల విడిపోతున్న విపరిణామాలు మానవాళిని విపత్తుల దిశగా పయనింపచేస్తుంది. రకరకాల రూపు, స్వభావాల సంకుచితత్వంతో విశ్వమానవుడు ఖండ ఖండాలుగా విడిపోతున్నాడు. ఒకే మనిషి రాజకీయ దృష్టిలో కేవలం ఓటరు. వర్తకం దృష్టిలో వినియమదారి. ఉన్మాదులకు శలభం. దోపిడీదారులకు బలిపశువు. కపట కబంధహస్తాలలో కీలుబొమ్మ. పీడకుల చేతిలో తోలుబొమ్మ. వెరసి ప్రాణుల్లో ఉత్కృష్టుడల్లా కొందరి నీచ ప్రవృత్తులతో నికృష్టుడుగా రూపాంతరం చెందటం ఎంతైనా విచారకరం. ఇవి అనేక రూపాల్లో అనునిత్యం మనకు సాక్షాత్కరిస్తున్నాయి. వీటన్నింటికి మించి మనిషిని మారకపు వస్తువుగా చేసిన ఆర్థికం నిట్టనిలువుగా చీలి ఏరీతిలో ప్రభావితం గావిస్తుందో గమనించి సరిదిద్దుకోవడం అత్యంత అవశ్యకం. విభజించి పాలించడం రాజకీయాలకే పరిమితం గాక ఆర్థికానికి విస్తరించడం శోచనీయం. గత నాలుగు దశాబ్దాల స్వేచ్ఛవాణిజ్యంతో చైనా ఓ ముఖ్యమైలురాయిని దాటింది. అది అమెరికా, యూరోప్, జపాన్ల సమిష్టి కన్నా మిన్నగా, చైనా అమెరికా పశ్చిమ దేశాల భిన్న ధ్రువాలవైపు యానానికి ఇది స్పష్టమైన సూచిక. సహజంగానే ఇది బహురూపాల ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య, సాంకేతిక, భద్రతపరమైన సంక్లిష్టత తావిచ్చే రీతిలో కొనసాగుతుండడం గమనార్హం. దశాబ్దాల తరబడి అమెరికా పశ్చిమ దేశాలు తమ నేతృత్వంలో చైనా ఓ భాగస్వామిగా, అతిపెద్ద వినిమయదారుగా తమ ఏకైక ఆర్థిక నాయకత్వంలో ఉండాలని ధనిక దేశాలు ఆశించాయి. కానీ ప్రస్తుతం అందుకు భిన్నంగా వాణిజ్యం,పెట్టుబడులు పరస్పర విరుద్ధ దిశగా నూతన పద్ధతుల్లో ఇరువురు పోటీదారుల కేంద్రంగా నిర్మితమవుతున్నాయి. ఈ ద్వైపాక్షిక విడిన ప్రపంచంలో అమెరికా ఉన్నఉద్రిక్తతల వేడి పెంచుతూ పెట్టుబడులపై, చైనా వారి ఎగుమతులపై ఆంక్షలు పెంచుకుంటపోతుంది. దీనికి ప్రతిగా లేక మరో మార్గం లేక చైనా కూడా తన ఆర్థిక విధానాలని, పశ్చిమానికి దూరంగా వర్ధమాన ప్రపంచంపై కేంద్రీకరించడం ప్రారంభించింది. ఈ విభజనతో చైనా సరఫరా గొలుసులపైన ఆధారపడనందున దానిస్థానంలో యూరోప్ అమెరికాలు లబ్ధిపొందాయి. కానీ దీనివలన ప్రపంచం అనేకసవాళ్లను ఎదుర్కోక తప్పని పరిస్థితి ఎదురైంది. వాటిలో వృద్ధి రేటు ప్రపంచవ్యాప్తంగా మందగించడంతోపాటు దీని వలన పొందిన ప్రయోజనాల కన్నానష్టాలే ఎక్కువగా ఉంటాయని ఆర్థికవేత్తలు ఆందోళన చెందుతున్నారు. చైనా ఫ్యాక్టరీలలో రసాయనాలు, యంత్ర పరికరాలు లాంటివి పశ్చిమ దేశాలకు బదులు అభివృద్ధి చెందుతున్న దేశాల నుండి ప్రారంభించాయి. ఆగ్నేయాసియాతో చైనా వాణిజ్యం 2019లో అమెరికాను అధిగమించింది. చైనా ఇప్పుడు రష్యాతో ఇంతకుముందుటి జర్మనీ కన్నా ఎక్కువ వాణిజ్యం చేస్తుంది. కొద్ది కాలంలోనే ఇదే పరిస్థితి బ్రెజిల్ విషయంలోనూ జరగనుంది. ప్రస్తుతం చైనా అధికపెట్టుబడులు వనరులు సమృద్ధిగా గలఇండోనేషియా, మధ్యప్రాచ్యంలకు అమెరికాకి బదులు మరలిస్తుంది. పశ్చిమదేశాల్లో పెద్ద కంపెనీలు అయిన ఆపిల్, స్టెల్లాంటీస్, హెచ్‌పి లాంటివి చైనా నుండి తరలించడానికి సంసిద్ధంఅయినాయి.అలాగే ఆర్థికసంస్థలు సెక్కువయా క్యాపిటల్ లాంటివి వారి కార్యకలాపాలను తగ్గించడం లేక చైనాకు సంబంధించి పరిమితులు విధిస్తున్నాయి. చైనాలోని అమెరికా కంపెనీలకు ప్రాతినిధ్యం వహిస్తున్న అమెరికా చైనా బిజినెస్ కౌన్సిల్ సర్వేలో పాల్గొన్న మూడింట ఒకవంతు ప్రకారం వారు చైనాలో గతంలో ఎన్నడూ లేనంతగా గత సంవత్సరం 22 శాతం పెట్టుబడులు తగ్గించడం లేక విరామం ఇచ్చారు. ఈ రెండు అగ్రరాజ్యాల మధ్య ఆర్థికవిభజన ఈసంవత్సరం ప్రపంచ ఆర్థిక రికవరీపై ప్రభావం చూపుతుందని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ అక్టోబరులో తెలియపరిచింది. ఈ రెండు దేశాలేగాక వారి నేతృత్వంలోని గ్రూపుల కారణంగా ప్రపంచ జిడిపి ఏడు శాతం నష్టపోతుంది. దీనివిలువ ట్రిలియన్ల డాలర్లుగా ఆ సంస్థ రీసెర్చ్ విభాగం సూచించింది. ఈ విభజన వలన ఆయా సంస్థలకు గల అందుబాటులోని సాంకేతిక సహకారం, మార్కెట్లు, పెట్టుబడులు కారణంగా లభించిన లాభాలన్నీ ఈ వృద్ధిమాంద్యంలో కూరుకుపోతాయి.లేక గణనీయంగా తగ్గుతాయి.ఇప్పటికీ పెద్ద కంపెనీలకు ఖర్చులు అధికమయ్యాయి. అందునా జర్మనీ లాంటి యూరోపి



యన్ దేశాలకు మరింతగా.అవి ఇటీవలి దశాబ్దాల్లో చైనాలో ఆటోమొబైల్, పెద్ద యంత్రాలు తయారీ పెంచాయి. జర్మనీ, జపాన్ వారి వోక్సా వ్యాగన్, టొయెట, చైనా ఆటోమార్కెట్లో 30 శాతం కలిగి ఉన్నాయి.మూడు సంవత్సరాల క్రితం అయితే 50 శాతం. ఇది చైనా వారి బ్రాండ్స్ పెరిగినందున. చైనా ఆటోమొబైల్ అసోసియేషన్ ప్రకారం. చైనా వారిప్రకారం వారి ఆర్థికవృద్ధి ప్రభావం ఆశించినంత అధికంగా లేకపోవడానికి దాని కేంద్రీకృత విధాన ప్రభావం, దీర్ఘకాల స్తబ్దత,బర్త్‌డేట్ తగ్గటం, అధిక రుణభారంగా అంచనా లేస్తున్నారు. చైనా విజయాల వెనుక పశ్చిమ దేశాలు అధిక వినియోగదారులతోపాటు వారి సాంకేతికత అందుబాటులో ఉండటం కారణంగా నిపుణులు భావిస్తుంటారు.2018లోఅమెరికా మొత్తం దిగుమతుల్లో చైనావి 22శాతం ఉండేవి. ఇంతకు ముందు 12 నెల్లో గత ఆగస్టుకి 14 శాతానికి తగ్గాయి. డాలర్ రూపంలో ద్వైపాక్షిక వాణిజ్యం పెరిగినప్పటికీ ఇవిసెన్సస్‌బ్యూరో ప్రకారం పశ్చిమ దేశాల పెట్టుబడులు, ఫ్యాక్టరీలు, ఆఫీసులలోని కొన్ని చైనా నుండి మరలి మెక్సికోకి, ఇండియాకి వెళ్తున్నాయి. ఇవి గత సంవత్సరం చైనాకి వెళ్లిన వాటికన్న నాలుగు రెట్లు ఎక్కువ. ఫిన్లాండ్‌కు చెందిన 'కేంప్వర్' విద్యుత్ ఫాస్ట్ ఛార్జర్స్ తయారీకి అమెరికాలో ఐదుసంవత్సరాల్లో 40 మిలియన్ డాలర్ల పెట్టుబడులకు ప్రణాళికలు వేస్తుంది. ఆ సంస్థ ప్రకారం అమెరికా వారికి యూరోప్ లాంటిదే. వారు చైనా విద్యుత్ వాహనాలు మార్కెట్లో ప్రవేశించదలచలేదు. అక్కడ రాజకీయ వాతావరణం మారిపోయింది. చైనాలో తాము కేంద్రీకరించి దలచలేదు అని స్పష్టం చేశారు.అలాగే జర్మనీ కేంద్ర ఫోర్లిఫ్ట్ ట్రక్‌తయారీ కంపెనీ తన వ్యూహాత్మక ఎజెండాలో 2020లో ప్రకటించిన దానిలో తన విస్తరణలో అధిక ప్రాధాన్యత చైనాకిఇచ్చింది.తాజాగా దానిస్థానంలో అమెరికా వచ్చింది.ఇదే సమయంలో చైనా పెద్దమొత్తంలో ఇండోనేషియాలో నిఖిల్ ఫ్యాక్టరీలో పెట్టుబడి పెడుతుంది. వారి విద్యుత్ వాహనాల నిమిత్తం. అక్కడి సాంకేతిక సంస్థలైన టెన్సెంట్, ఆలీబాబాలు ఆసియా, ఆఫ్రికా, లాటిన అమెరికాలకు విస్తరించాయి. లాటిన్ అమెరికా, ఆఫ్రికా, ఆసియా అభివృద్ధి చెందుతున్న మార్కెట్లో మొత్తం చైనా వాణిజ్యం వాటా 36 శాతం.అదే అమెరికా వాణిజ్యం యూరోప్, జపాన్లలో 33శాతం. ఇది చైనీస్ కస్టమ్స్ డేటా ప్రకారం వాల్‌స్ట్రీట్ జర్నల్ విశ్లేషణ. ఇటీవల లాగానే గత వేసవిలో కూడా ఈ అడ్వాన్స్ మార్కెట్లలో చైనా వాటా గరిష్టంగా ఉంది. దీనికి కారణం చైనాలో ఫ్యాక్టరీలు వియత్నాం, ఇండియా, మెక్సికో లాంటి చోట్లకు తరలివెళ్తున్నాయి. అమెరికా వినియోగదారుల అవసరాలు తీర్చేందుకు, వారి సుంకాల బరువు తగ్గించుకునేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించుకుంటున్నాయి. కానీ చైనా నైపుణ్య సామర్థ్యం, చౌక ధరలు, వారి స్మార్ట్‌ఫోన్లు, కార్లు, యంత్రాలు లాంటివి వర్ధమాన దేశాల వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. వారి పశ్చిమ పోటీదారులకు అవకాశాలు లేకుండా చేస్తున్నాయి. ఈనిట్టనిలువుచీలిక గండి విస్తృతి పెరిగే ముందు దశాబ్దాల ఐక్యతఉంది.చైనా విశాల ప్రపంచానికి ద్వారాలు తెరిచిన 1980 అనంతరం 2001లో ప్రపంచ వాణిజ్యసంస్థల్లో ప్రవేశంతో ప్రపంచీకరణ కొత్తపుంతలు తొక్కింది. ఇక చైనాలోకి ప్రపంచ పెట్టుబడులు వెల్లువలా వచ్చిపడ్డాయి. అదే సందర్భంలో పశ్చిమ వినియోగదారులకి అతిచౌకగా సమస్తము చేతుల్లోకి వచ్చాయి. ఇది ఇలావుంటే ఎప్పుడైతే పశ్చిమ దేశాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ఈ ప్రభావం చూపడం ప్రారంభం అయిందో అవి ప్రశ్నించడం ప్రారంభించాయి. మరోపక్క సంపన్న దేశాల కంపెనీలు తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని చైనాకి వారి మార్కెట్ అవకాశాలు వినియోగించుకోవడానికి ఇవ్వక తప్పడం లేదని ఆరోపించడం ప్రారంభించాయి. ఈ చీలిక కారణంగా ఏర్పడిన భిన్నకూటముల కారణంగా ఆయా వస్తు,సేవలు వినియోగదారులకు గతంలోలాగా సరైన నాణ్యత గల, సరైనధరలకు, సరైన సమయంలో, కావలసిన అవసరాలకు తగినంతగా లభించవు. వీటిలోఅనేకం ప్రాణావసర, నిత్యావసర, అత్యవసరాలుంటాయి. వీటికొరత అలభ్యతల ప్రభావం, పర్యవసానాలు, ఫలితాలు ఎన్నెన్నో విధాల విపరీత పరిణామాలకు దారితీస్తాయి. నిష్కారణంగా వారి ప్రమేయం ఏమాత్రం లేకున్నా అమాయక ప్రజలు అన్ని చోట్ల అలవిగాని అవస్థల పాలవుతారు. ఇంతకాలం సునాయాసంగా లభించేవి ఇకముందు కష్టంగా మారుతాయి. అత్యంత ఖరీదు అవుతాయి. అందుబాటులో ఉండవు. వీటిపై ఆధారపడ్డ అనేక కార్యకలాపాలు అనిశ్చితిని ఎదుర్కొంటాయి. అనంతరం అత్యవసర ఉత్పత్తి పంపిణీలు నిలిచిపోతాయి. తన అత్యవసరాలు తీర్చుకోవడంలో మనిషి విఫలమవుతాడు. సర్వత్రా మనిషి తనకు తెలియని కారణాలతో సంక్షోభానికి గురై క్షణక్షణం ఉక్కిరిబిక్కిరి అవుతాయి. దైనందిన జీవితం దుర్భరం అవుతుంది. ●

# గాజాలో 12వేలు దాటిన మృతులు

## పలు ప్రాంతాల్లో బాంబుల వర్షం కురిపిస్తున్న ఇజ్రాయెల్

## దక్షిణ ప్రాంతంలోనూ దాడులు ఉధృతం



**గాజా, నవంబరు 18:** హమాస్‌ను సమూలంగా నాశనం చేయడమే లక్ష్యంగా భీకర దాడులకు పాల్ప డుతున్న ఇజ్రాయెల్ సైన్యం (ఐడిఎఫ్).. ప్రస్తుతం దక్షిణ గాజా ప్రాంతంపై దృష్టి సారిస్తోంది. ఈ క్రమంలోనే కీలకమైన ఖాన్ యూనిస్, రఫా, అల్-షిఫా ఆస్పత్రి ప్రాంతాల్లో పలుచోట్ల బాంబుల వర్షం కురిపిస్తోంది. శనివారం జరిపిన దాడుల్లో దాదాపు 32 మందికిపైగా పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయినట్లు గాజా ఆరోగ్య విభాగం వెల్లడించింది. దక్షిణ ప్రాంతంలో దాడులను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించిన ఇజ్రాయెల్ సైన్యం.. ఆ ప్రాంతంలోని పాలస్తీనీయులు వెంటనే పశ్చిమ ప్రాంతం వైపు వెళ్లిపోవాలని హెచ్చరికలు జారీ చేసింది. దీంతో ఖాన్ యూనిస్ పట్టణంలో నివసిస్తున్న దాదాపు 4 లక్షల మంది ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. 'సాధారణ ప్రజలకు ముప్పు పొంచిఉన్న తరుణంలో వాళ్లను ముందే హెచ్చరించాం. సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని సూచించాం. హమాస్‌తో జరుగుతున్న యుద్ధంలో సామాన్యులు బలవ్వకూడదు. క్రాస్‌ఫైర్‌లో వాళ్ల ప్రాణాలు కోల్పోకూడదు.' అని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు అత్యంత సన్నిహితుడు మార్క్ రెజెవ్ మీడియకు తెలిపారు. మరోవైపు ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించిన తర్వాత శుక్రవారం వరకు 12 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు గాజా ఆరోగ్య విభాగం వెల్లడించింది. ఇందులో 5వేల మంది చిన్నారులు ఉన్నట్లు తెలిపింది. ఈ గణాంకాలను ఐక్యరాజ్య సమితి విశ్వసించినప్పటికీ.. సమాచారాన్ని సేకరించడంలో ఇబ్బందులు తలెత్తుతున్న కారణంగా ఎప్పటికప్పుడు వివరాలు నమోదుకావడం లేదని అభిప్రాయపడింది. మరోవైపు శుక్రవారం రాత్రి కాన్ యూనిస్ పట్టణంలోని రెండు అపార్ట్‌మెంట్‌లపై జరిగిన దాడుల్లో 26 మంది పాలస్తీనీయులు ప్రాణాలు కోల్పోగా.. 23 మంది తీవ్రంగా గాయపడినట్లు అక్కడి వర్గాలు వెల్లడించాయి. రాత్రిపూట దాడులకు పాల్పడుతుండటం వల్ల భారీ సంఖ్యలో సామాన్యులు ప్రాణాలు కోల్పోతున్నట్లు తెలుస్తోంది.

మరోవైపు అల్-షిఫా ఆస్పత్రిలో మృత్యు ఘంటికలు మోగుతున్నాయి. ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఐసియు)లో చికిత్స పొందుతున్న 22 మంది రోగులు మృత్యువాత పడినట్లు ఆస్పత్రి డైరెక్టర్ మహమ్మద్ అబు సల్మియా తెలిపారు. మిగిలిన రోగులూ త్వరలోనే చనిపోయే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అల్-షిఫా మరణాలకు అమెరికా అధ్యక్షుడు జోబైడెనే బాధ్యుడని హమాస్ ఒక ప్రకటన విడుదల చేసింది. ఆహార సంక్షోభం దిశగా గాజా ప్రయాణిస్తోందని ఐక్యరాజ్య సమితి సంస్థలు హెచ్చరించాయి. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ యుద్ధ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. రఫా సరిహద్దు గుండా గాజాలోకి రోజుకు రెండు డీజిల్ ట్యాంకర్ల ప్రవేశానికి అంగీకరించింది.

**గాజా కిండర్‌గార్టెన్‌లో రాకెట్ లాంచర్లు!**

ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం ఇప్పట్లో ఆగేలా లేదు. యుద్ధం ప్రారంభమై నెల రోజులు గడిచిపోయింది. గాజాస్ట్రిప్‌లో ఇజ్రాయెల్ దాడులు మరింత తీవ్రం చేస్తున్నది. ఇప్పటివరకు 12 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. అయితే, ఐక్యరాజ్య సమితి, పాలస్తీనా ప్రభుత్వం గాజాస్ట్రిప్‌లో మానవతా సాయం అందించేందుకు కాల్పుల విరమణను ప్రకటించాలని ఇజ్రాయెల్‌పై ఒత్తిడి తెస్తున్నాయి.

ఇటీవల ఐడిఎఫ్ గాజాలో అల్ షిఫా ఆస్పత్రిని ఆధీనంలోకి తీసుకున్నాయి. ఆస్పత్రిలోకి సైన్యం ప్రవేశించడంపై విమర్శలు వ్యక్తమయ్యాయి. అయితే, ఆస్పత్రి, పాఠశాలల్లో హమాస్ కార్యకలాపాలు కొనసాగిస్తుందంటూ ఆస్పత్రిలో పెద్ద ఎత్తున ఆయుధాలను దాచిపెట్టినట్లు పేర్కొంది. ఈ మేరకు ఆయుధాలకు సంబంధించిన ఫొటోలను విడుదల చేసింది. తాజాగా కిండర్ గార్టెన్‌లోనూ రాకెట్ లాంచర్లు, మోర్టార్ షెల్స్ ఉన్న ఫొటోలను ఇజ్రాయెల్ సైన్యం విడుదల చేసింది. 'కిండర్‌గార్టెన్‌లలో బొమ్మలు భద్రపరచాలి.. మారణాయుధాలు కాదు' అంటూ ఇజ్రాయెల్ సైన్యం విడియోను సోషల్ మీడియాలో పోస్టు చేసింది. విడియోలో ఇరుకైన గది మూలలో మోటార్ షెల్స్ కనిపించాయి. మరోపాఠశాలలో రాకెట్ లాంచర్లు, మందు గుండు సామగ్రి కనిపించాయి. అయితే, యుద్ధం నేపథ్యంలో వందలాది మంది ఆస్పత్రుల్లో ఆశ్రయం పొందుతున్నారు. హమాస్ పౌరులను మానవ కవచంగా ఉపయోగించుకుంటోందని, పాఠశాలలు.. ఆస్పత్రుల్లో దాచిపెడుతుందని ఇజ్రాయెల్ ఆరోపిస్తున్నది.



## ఇక భారత్‌లోనే ఎల్‌సిఎ మార్క్-2

# ఫైటర్ జెట్ ఇంజిన్ల తయారీ

## జనరల్ ఎలక్ట్రిక్‌కు అమెరికా గ్రీన్ సిగ్నల్!

**న్యూఢిల్లీ, నవంబరు 18:** భారత్‌లో ఎల్‌సిఎ మార్క్-2 ఫైటర్ ఎయిర్ క్రాఫ్ట్ జెట్ ఇంజిన్ల తయారీకి మార్గం సుగమమైంది. జనరల్ ఎలక్ట్రిక్ సహకారంతో ఇకపై దేశంలో ఫైటర్ జెట్ల ఇంజిన్ల తయారీకి అమెరికా అన్ని వసతులు జారీ చేసింది. ఈ సందర్భంగా డిఆర్‌డిఒ చైర్మన్ డాక్టర్ సమీర్ వి కామత్ మాట్లాడుతూ ఎల్‌సిఎ మార్క్-2 ఇంజిన్లు స్వదేశీ అధునాతన మీడియం కంబాట్ ఎయిర్ క్రాఫ్ట్‌లోని మొదటి రెండు స్క్వాడ్రన్‌లను అమెరికన్ కంపెనీ జనరల్ ఎలక్ట్రిక్ సహకారంతో హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ తయారు చేస్తుందని తెలిపారు. ఇందుకు సంబంధించిన అన్ని అనుమతులను అమెరికా ఇచ్చిందని పేర్కొన్నారు. జూన్‌లో ప్రధాని మోడీ అమెరికా పర్యటన సందర్భంగా రక్షణ తయారీ రంగంలో ఇరు దేశాల మధ్య పలు ముఖ్యమైన ఒప్పందాలు జరిగిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా భారతీయ కంపెనీ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్‌తో కలిసి అమెరికా కంపెనీ జనరల్ ఎలక్ట్రిక్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్లను తయారు చేయనుంది. జనరల్ ఎలక్ట్రిక్ సంయుక్తంగా యుఎస్ కాంగ్రెస్‌లో ఫైటర్ ఇంజిన్లను తయారుచేసేందుకు అనుమతి కోరుతూ దరఖాస్తు చేసింది.

ఇప్పుడు అమెరికా ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని డిఆర్‌డిఒ చీఫ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ సహకారంతో జనరల్ ఎలక్ట్రిక్ ఎఫ్-414జెట్ ఇంజిన్లను తయారీ చేయనున్నది.

రెండు కంపెనీలు కలిసి భారత్‌లో 99 ఇంజిన్లను తయారు చేయనున్నాయి. దీని ధర బిలియన్ డాలర్ల కంటే తక్కువగా ఉంటుందని అంచనా. ఎల్‌సిఎ ఎంకె-2ను సిద్ధం చేయడానికి హిందుస్థాన్ ఏరోనాటిక్స్‌కు మూడేళ్లు పట్టే అవకాశం ఉందని అంచనా.

## రాహుల్‌గాంధీపై పరువు నష్టం దావా వేసిన బిజెపి నేతకు

# అధిష్ఠానం కీలక పదవి



**న్యూఢిల్లీ,నవంబరు 18 :** మోడీ ఇంటి పేరు వ్యవహారంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై పరువునష్టం కేసు పెట్టిన బిజెపి నేతకు కీలక పదవి దక్కింది. రాహుల్‌పై సూరత్‌కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన పూర్ణేశ్ మోడీని దాద్రా నగర్ హవేలీ -ధామన్ దయ్యూలో పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్‌ఛార్జిగా అధిష్ఠానం నియమించింది. ఈ విధంగా మరో బిజెపి నేత దుష్యంత్ పటేల్‌కు కో -ఇన్ చార్జిగా పదవి లభించింది. బిజెపి జాతీయాధ్యక్షుడు జెపి నడ్డా ఈ నియామకాన్ని చేపట్టినట్లు పార్టీ ఓ ప్రకటనలో పేర్కొంది. 2019లో కర్ణాటలోని కొల్లార్‌లో జరిగిన ర్యాలీలోరాహుల్ గాంధీ మోడీ ఇంటిపేరును ప్రస్తావిస్తూ చేసిన వ్యాఖ్యలు తీవ్రదుమారం రేపాయి. దాంతో రాహుల్‌పై బిజెపి ఎమ్మెల్యే పూర్ణేశ్ మోడీ సూరత్ న్యాయస్థానంలో పరువునష్టం దావా వేశారు. ఈ కేసులో రాహుల్ న్యాయస్థానం రెండేళ్ల శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చింది. దీంతో లోక్‌సభ సచివాలయం ఆయనపై అనర్హత వేటువేసింది. తర్వాత దిగువస్థాయికోర్టు విచారించి జైలుశిక్షపై కోర్టు స్టే విధించడంతో రాహుల్ లోక్ సభ సభ్యత్వాన్నిపునరుద్ధరించారు.

# ధూమపానంతో యేటా 13 లక్షల కేన్సర్ మరణాలు!



**న్యూఢిల్లీ, నవంబరు 18:**ధూమపానం కారణంగా కేన్సర్ బారినపడి భారత్ సహా ఏడు దేశాల్లో 13 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నట్లు తాజా అధ్యయనంలో వెల్లడైంది. ఈ వివరాలు ప్రముఖ వైద్య పత్రిక 'ద లాన్సెట్స్ ఇ క్లినికల్ మెడిసిన్ జర్నల్'లో ప్రచురితమయ్యాయి. ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ రీసెర్చ్ ఆన్ కేన్సర్, క్వీన్స్ మేరీ యూనివర్సిటీ ఆఫ్ లండన్, కింగ్స్ కాలేజ్ శాస్త్రవేత్తలు ఈ పరిశోధనలో పాలుపంచుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా యేటా సంభవిస్తున్న కేన్సర్ మరణాల్లో సగానికి పైగా..భారత్, చైనా, రష్యా, అమెరికా, బ్రిటన్, బ్రెజిల్, దక్షిణాఫ్రికా దేశాల్లోనే సంభవిస్తున్నాయని ఈ కథనం తెలిపింది. ధూమపానం, మద్యపానం, ఊబకాయంతోపాటు హ్యూమన్ ప్యాపిలోమా వైరస్ (హెచ్‌పివి) ఇన్ఫెక్షన్లు వంటి ముప్పు అంశాల వల్ల యేటా 20 లక్షల మందికిపైగా బలవుతున్నట్లు వివరించింది. ఇవి నివారించదగ్గ కారణాలేనని పేర్కొంది. వీటితో చోటుచేసుకుంటున్న అకాల మరణాల వల్ల యేటా 3 కోట్ల యేళ్ల జీవన కాలానికి గండిపడుతున్నట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. కేవలం ధూమపానం వల్లే 2.08 కోట్ల సంవత్సరాల జీవన కాలాన్ని ప్రజలు కోల్పోతున్నారని పేర్కొన్నారు.

**నివేదికలోని ముఖ్యాంశాలు ఇవీ..**

ప్రపంచ వ్యాప్తంగా గర్భాశయ ముఖద్వార కేన్సర్‌తో ప్రతి రెండు నిమిషాలకు ఒకరు చొప్పున చనిపోతున్నారు. ఇందులో 90 శాతం మరణాలు అల్ప, మధ్యాదాయ దేశాల్లోనే సంభవిస్తున్నాయి. సమగ్ర స్క్రీనింగ్, హెచ్‌పివి, టీకా కార్యక్రమాలతో వీటిని బాగా తగ్గించొచ్చు. భారత్‌లో పురుషుల్లో తల, మెడ కేన్సర్‌తో ఎక్కువ మంది చనిపోతున్నారు. మహిళల్లో పునరుత్పత్తి వ్యవస్థల్లో సంభవించే కేన్సర్లతో అధిక శాతం మంది ప్రాణాలు కోల్పోతున్నారు. మిగతా దేశాలు, ధూమపానం కారణంగా సంభవిస్తున్న కేన్సర్లతో ఎక్కువ జీవన కాలాన్ని నష్టపోతున్నాయి. అమెరికా, బ్రిటన్ వంటి దేశాలతో పోలిస్తే భారత్, దక్షిణాఫ్రికాల్లో గర్భాశయ ముఖద్వార కేన్సర్ స్క్రీనింగ్ తక్కువగా జరుగుతోంది.

# కాంగ్రెస్ ఎక్కడికి వెళితే అక్కడ నేరాలు, ఘోరాలు

## ప్రధాని మోడీ సంచలన వ్యాఖ్యలు

**జైపూర్,నవంబరు 18 :** భారత ప్రధాని నరేంద్ర మోడీ మరోసారి కాంగ్రెస్ పార్టీపై సంచనల వ్యాఖ్యలు చేశారు. ఆ పార్టీ ఏ రాష్ట్రంలో అడుగు పెడుతుందో.. అక్కడ నేరాలు, అవినీతి రాజ్యమేలుతాయని ఆరోపణలు చేశారు. ఓవైపు భారత్ ఈ ప్రపంచానికి ఒక నాయకుడిలా ఎదిగితే రాజస్థాన్ మాత్రం అవినీతి, అల్లర్లు నేరాలు పెచ్చు మీరిపోయాయని పేర్కొన్నారను. డిసెంబర్3వ తేదీన రాజస్థాన్ నుంచి కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతుందని జోస్యం చెప్పారు. రాజస్థాన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భరత్‌పుర్‌లో నిర్వహించిన ర్యాలీలో మోడీ ఈమేరకు వ్యాఖ్యానించారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్‌ని ప్రధాని మోడీ టార్గెట్ చేస్తూ.. మంత్రగాడు అయిన అశోక్ గెహ్లాట్‌కు ఓటు వేయకూడదని రాజస్థాన్ ప్రజలు నిర్ణయించుకున్నారనిఈ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ రాష్ట్రం నుంచి మాయమవుతుంది. ఏ విధంగా ఒక మంత్రగాడు తన మ్యాజిక్ ట్రిక్స్‌తో వస్తువుల్ని మాయం చేస్తాడో, అలాగే రాజస్థాన్ నుంచి కాంగ్రెస్ కనుమరుగవుతుంది. ఒకవైపు భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఎదుగుతుంటే.. మరోవైపు రాజస్థాన్ రాష్ట్రాన్ని గత ఐదేళ్ల అవినీతి, అల్లర్లు, నేరాల్లో కాంగ్రెస్ అగ్రగామిగా నిలిపింది. అందుకే.. రాజస్థాన్ మాంత్రికుడు గెహ్లాట్‌కు ఈ సారి ఓట్లు పడవని రాజస్థాన్ ప్రజలు చెప్తున్నారు' అని అన్నారు.



# చిన్నారుల మృతి పట్ల ఎర్డోగన్ ఆందోళన

## ఇజ్రాయెల్‌పై మండిపాటు



**ఇస్తాంబుల్,నవంబరు 18 :** గాజాపై దాడులు కొనసాగిస్తున్న ఇజ్రాయెల్‌పై తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్ మండిపడ్డారు. యుద్ధకారణంగా చిన్నారులు మరణిస్తుండడంపై ఆందోళన వ్యక్తం చేశారు.ఇజ్రాయెల్ చేస్తున్న దాడులతో గాజా ప్రజలు ప్రాణ భయంతో వణికిపోతున్నారు. హమాస్‌ను లక్ష్యంగా చేసుకున్న ఇజ్రాయెల్ దళాలు ఆస్పత్రులపై కూడా దాడులు కొనసాగిస్తున్నాయి. ఫలితంగా ఇప్పటివరకు ఎంతో మంది మృత్యువాత పడ్డారు. మృతుల్లో చిన్నారులు కూడా ఉండడంపై తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్ ఆందోళన వ్యక్తం చేశారు. అంతే కాకుండా, ఇజ్రాయెల్ చర్యలను తీవ్రంగా తప్పు బట్టారు. 'ప్రార్థనా మందిరాలు, పవిత్ర స్థలాలు, ఆస్పత్రులపై ఇజ్రాయెల్ దాడులు చేయడం బాధాకరం. యుద్ధంలో భాగంగా ఆస్పత్రులను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసి చిన్నారులను చంపడం ఏమాత్రం సమంజసం కాదు. అలా చేయాలని పవిత్ర గ్రంథాల్లోనూ చెప్పలేదు. ఈ చర్యలు మానవ హక్కులకు హాని కలిగించడమే అవుతుంద్ణి అపి ఎర్డోగాన్ అన్నారు. ఇజ్రాయెల్‌కు మద్దతుగా ఉన్న జర్మనీపై కూడా ఆయన విమర్శలు గుప్పించారు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇజ్రాయెల్ ప్రభుత్వానికి జర్మనీ మద్దతిస్తోంది. ఇజ్రాయెల్‌కు రుణపడి ఉన్నామని భావించే వారు దాని చర్యలపై స్వేచ్ఛగా మాట్లాడలేరని ఎర్డోగాన్ అన్నారు. 'మేము ఏ విషయంలోనూ ఇజ్రాయెల్‌కు రుణపడి లేము. ఎందుకంటే మానవత్వం పట్ల మాకున్న గౌరవం భిన్నమైంది. అందుకే స్వేచ్ఛగా మా అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాంణ్ణ అని తుర్కియే అధ్యక్షుడు అన్నారు. ఇదిలా ఉండగా.. ఇప్పటి వరకు ఉత్తర గాజాపై దాడులు కొనసాగిస్తున్న ఇజ్రాయెల్ దక్షిన గాజాపై కూడా విరుచుపడుతోంది. దీంతో ప్రజలను పశ్చిమ ప్రాంతానికి పారిపోవాలని హచ్చరికలు జారిచేసింది.

# క్రికెట్ సహా అన్నింటినీ కాషాయీకరిస్తున్న బిజెపి

## పశ్చిమబెంగాల్ సిఎం మమతా బెనర్జీ



**కోల్‌కతా, నవంబర్ 18:** కేంద్రంలోని బిజెపి సర్కార్ భారత క్రికెట్ జట్టుతోపాటు దేశంలోని పలు సంస్థలను కాషాయీకరిస్తున్నదని పశ్చిమ బెంగాల్ సిఎం మమతా బెనర్జీ విమర్శించారు. భారత క్రికెట్ జట్టు సభ్యులు ఆరెంజ్ కలర్ జెర్సీ ధరించి ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొంటున్నారని చెప్పారు. అదేవిధంగా మెట్రో స్టేషన్లను కూడా భారతీయ జనతాపార్టీ జెండా రంగులోకి మారుస్తున్నారని ఆరోపించారు.

దేశం మొత్తాన్ని ఆరెంజ్ రంగులోకి మార్చడానికి ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచకప్‌లో మన జట్టు బాగా ఆడుతున్నదని, తప్పకుండా కప్పు గెలుస్తుం దని ఆశాభావం వ్యక్తంచేశారు. మొత్తం జట్టులోని సభ్యులు ఉత్తమమైన ప్రదర్శన కనబరుస్తున్నారని, వారిని చూస్తే గర్వంగా ఉందన్నారు. అయితే వారు ప్రస్తుతం కాషాయ రంగులో ఉన్న జెర్సీతో ప్రాక్టీస్ చేస్తున్నారని ఇది ఎంత మాత్రం సమ్మతం కాదన్నారు. కేంద్రంలోని పాలకులు తమ విగ్రహాలను పెట్టుకోవడం పట్ల తనకేమీ అభ్యంతరం లేదన్నారు. కానీ ప్రతిదాన్ని కాషాయీకరిస్తున్నారని విమర్శించారు. అప్పుడెప్పుడో మాయావతి తన విగ్రహాలను పెట్టుకోవడాన్ని తాను చూశానని, మళ్లీ చూడలేదన్నారు. ఇలాంటివి ఎప్పుడూ ఉపయోగపడవని చెప్పారు. అధికారం శాశ్వతం కాదని, అది వస్తుంది పోతుందని విమర్శించారు. దేశం ప్రజలదని, జనతాపార్టీ కాదని బిజెపిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.



# పాక్‌నూ కాటేస్తున్న వాయుకాలుష్యం

**ఇస్లామాబాద్, నవంబరు 18:** భారత్ మాత్రమే కాదు, పాకిస్తాన్‌లోనూ గాలి అత్యంత విషపూరితంగా మారింది. పాక్‌లోని రెండో అతిపెద్ద నగరమైన లాహోర్ పొగమంచు సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. నగరంలోని లక్షలాది మంది ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. పలువురి జీవనోపాధి దెబ్బతింటోంది. స్విస్ ఎయిర్ క్వాలిటీ టెక్నాలజీ కంపెనీ తెలిపిన వివరాల ప్రకారం లాహోర్‌లో గాలి నాణ్యత ప్రపంచంలోనే అధ్వాన్నంగా ఉంది.

ఇక్కడి ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ప్రమాదకర స్థాయిని సూచిస్తూ 470 వద్ద ఉంది. పాక్ మీడియా డాన్ పేర్కొన్న వివరాల ప్రకారం వాహన ఉద్గారాలు, పారిశ్రామిక కాలుష్యం, పంటలను కాల్చడం కారణంగానే కాలుష్యం కమ్ముకుంది. పొగమంచు కారణంగా లాహోర్ నగరంలో దృశ్యమానత తగ్గింది. వైమానిక కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడింది. లాహోర్‌కు చెందిన పలువురు విషపూరితమైన గాలి కారణంగా శ్వాసకోశ సమస్యలు, కంటి ఇన్ఫెక్షన్లు, చర్మ వ్యాధుల బారిన పడ్డారని తెలుస్తోంది. పొగమంచు నుండి తప్పించుకునేందుకు కొందరు నగరాన్ని విడిచిపెట్టారు.

పాక్‌లోని లాహోర్, పంజాబ్‌లలో పొగమంచు సంక్షోభం కొత్త విషయం కాదు. ప్రతి సంవత్సరం అక్టోబర్, నవంబర్, డిసెంబర్‌లలో ఇటువంటి పరిస్థితులే కనిపిస్తుంటాయి.

# ఛత్తీస్‌గఢ్‌లో బాంబు పేలి జవాను మృతి

**రాయపూర్,నవంబరు 18 :** మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లో శాసన సభ ఎన్నికలు ముగిశాయి. మధ్యప్రదేశ్‌లో మొత్తం 230 అసెంబ్లీ స్థానాలుండగా ఒక దశలో, ఛత్తీస్‌గఢ్‌లో చివరిదశలో భాగంగా 70 అసెంబ్లీస్థానాలో శుక్రవారం పోలింగ్ నిర్వహించారు. రెండు రాష్ట్రల్లో అక్కడక్కడా ఘర్షణలు చోటు చేసుకున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో నక్సలైట్లు అమర్చన బాంబు పేలి ఐటిబిపి హెడ్ కానిస్టేబుల్ మరణించాడు. సాయంత్రం 5గంటకు మధ్యప్రదేవ్‌లో 76శాతం, ఛత్తీస్‌గఢ్‌లో 70.59శాతం పోలింగ్ నమోదైందని కేంద్ర ఎన్నికల సంఘం ప్రటించింది. మారుమూల ప్రాంతాలనుంచి సమాచారందలేని పోలింగ్ శాతం మరింత పెరిగేఅవకాశం ఉందని తెలియ జేసింది. మధ్యప్రదేశ్‌లో 230స్థానాల్లో సాయంత్రం 6గం.కు పోలింగ్ ముగిసింది. సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్, మాజీ సీఎం కమల్‌నాథ్, పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలతో సహా 2,533 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఎన్నికల సందర్భంగా రాష్ట్రాలో హింసా కాండ చోటు చేసుకుంది. మేగావ్ నియోజక వర్గపరధిలోని మనహాడ్ పోలింగ్‌కేంద్రం బయట పరస్పరం రాళ్లు రువ్వుకున్నారు. దిమాని స్థానంలో కాంగ్రెస్, బిజెపి కార్యకర్తలమధ్య జరిగిన గొడవల్లో ఇద్దరు గాయపడ్డారు. ఇండోర్‌లోనూ ఉద్రిక్తత చోటు చేసుకుంద.ఇ ఇరుపార్టీల కార్యకర్తలు ఘర్షణతోపోలీసులు చెదరగొట్టారు. బిజెపి నేతల వాహనాలు గుర్తు తెలియని వారు ధ్వంసం చేశారు. జబల్పూరులో ఘర్షణలు జరిగాయి. ఛత్తీస్ గఢ్‌లో పోలీసు బలగాలు పోలింగ్ సామాగ్రి తో తిరిగి వెళ్తుంటే ప్రైజర్ బాంబు పేలి ఒక జవాను మృతి చెందారు, మరోజవానకు తీవ్రగాయాలయ్యాయి. ఛత్తీస్ గఢ్‌లోని గరియాబంద్ జిల్లాలో ఈఘటన చోటు చేసుకుంది. అటవీ మార్గంద్వార వస్తుండగా పోలీసు బలగాలను లక్ష్యంగా చేసుకుని నక్సలైట్లు ఏర్పాటుచేసిన ప్రెజర్‌బాంబు ఐటిబిపి చెందిన హెడ్‌కానిస్టేబుల్ పొరబాటున తొక్కడంతో తీవ్ర గాయాలై అక్కడిక్కడే మరణించాడు. వెనకనున్న జవానుకు గాయాలయ్యాయి.

# గవర్నర్ తిరస్కరించిన బిల్లులకు

# తమిళ అసెంబ్లీ 'ప్రత్యేక' ఆమోదం



**చెన్నై, నవంబరు 18 :** అసెంబ్లీ తీర్మానించిన బిల్లులకు ఆమోదం తెలపకుండా గవర్నర్ జాప్యం చేస్తున్నారంటూ గత కొంతకాలంగా ఆరోపిస్తున తమిళనాడు ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. అసెంబ్లీని ప్రత్యేకంగా సమవేశ పరిచి గత తీర్మానించిన 10 బిల్లులను ఏకగ్రీవంగా మరోసారి ఆమోదించింది. ఎలాంటి కారణాలు చెప్పకుండా గవర్నర్ ఆర్.ఎన్.రవి వెనక్కి పంపిన బిల్లులను ఆమోదించిన గవర్నర్‌కు తిరిగి పంపాలని ముఖ్యమంత్రి స్టాలిన్ నిర్ణయించడంతో అసెంబ్లీని ప్రత్యేకంగా సమావేశపరిచారు. తాజాగా ఆమోదం పొందిన బిల్లులలో 2022లోనే ఆమోదించినవి ఉన్నాయి. ఇందులో వైస్ ఛాన్సలర్ల నియామకంలో గవర్నర్ అధికారాలను తొలగించేలా తీసుకొచ్చిన తీర్మానం కూడా ఉంది. వర్శిటీల వీసీలను రాష్ట్ర ప్రభుత్వమే నియమించేలా తమిళనాడు విశ్వవిద్యాలయాల చట్టంలో సవరణలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈ బిల్లు తీసుకొచ్చింది. బిల్లులపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి స్టాలిన్ మాట్లాడుతూ .. గవర్నర్‌పై విమర్శలు గుప్పించారు. ఎలాంటి కారణం చూపకుండా బిల్లులను నిలిపివేయడం ఆమోదయోగ్యం కాదని అన్నారు. 'కేవలం ఆయన వ్యక్తిగత కారణాలతోనే బిల్లులకు ఆమోదం తెలపకుండా వెనక్కి పంపారు. ఇది అప్రజాస్వామికం.

ప్రజా వ్యతిరేకం' అని స్టాలిన్ అన్నారు. బిజెపి యేతర పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో గవర్నర్లను అడ్డం పెట్టుకొని కేంద్రం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. తమిళనాడులో అధికార డీఎంకే ప్రభుత్వానికి, గవర్నర్ ఆర్.ఎన్. రవికి గత కొంతకాలంగా పొసగడం లేదు. జనవరి4న చెన్నైలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో గవర్నర్ చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారాన్ని రేపాయి. 'దేశం మొత్తానికి వర్తించేదాన్ని తమిళనాడు మాత్రం కాదని చెబుతుంది. ఇది ఓ అలవాటుగా మారిపోయింది' అంటూ తీవ్రంగా వ్యాఖ్యానించారు. అప్పటి నుంచి మొదలైన వివాదం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. అసెంబ్లీ తీర్మానించిన బిల్లును పెండింగ్‌లో ఉంచడంతో తమిళనాడు ప్రభుత్వం సుప్రీం కోర్టును కూడా ఆశ్రయించింది. దీనిపై నవంబర్ 10న విచారణ చేపట్టిన అత్యున్న న్యాయస్థానం గవర్నర్ తీరుపై అసహనం వ్యక్తం చేసింది.12 బిల్లుల పెండింగుకు సంబంధించి తమిళనాడు ప్రభుత్వం చేస్తోన్న ఆరోపణలపై ప్రతిస్పందన తెలపాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నేపథనయంలో అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశపరిచి గత బిల్లును ఆమోదించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## పరిశోధనా రంగంలో నూతన ఆవిష్కరణలు అవసరం: బెంగళూరు ఐఐఎస్‌సి సీనియర్ ప్రొఫెసర్ శివ ఉమాపతి

**మంగళగిరి,నవంబర్ 18,ప్రభాతవార్త :** పరిశోధనా రంగంలో నూతన ఆవిష్కరణలు దేశ పురోగతికి దోహదపడతాయని,ఆ దిశగా యువ శాస్త్రవేత్తలు,పరిశోధనరంగ విద్యార్థులు అడుగులు వేయాలని ఐఐఎస్‌సీ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ శివ ఉమాపతి సూచించారు.ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో శనివారం మధ్యాహ్నం ఏడో రీసెర్చ్ డే వేడుకలు జరిగాయి.యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా జ్యోతి ప్రజ్వలన చేసి రీసెర్చ్ డే కార్యక్రమాన్ని ప్రారంభించారు. దృశ్య మాధ్యమ పద్ధతిలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ శివ ఉమాపతి పరిశోధన రంగ విద్యార్థులకు పలు కీలక సూచనలు చేశారు.శాస్త్రీయ పరిశోధనలు విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు పునాదులుగా మారుతాయని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా అండర్ గ్రాడ్యుయేట్ స్టడీస్‌లో పరిశోధనల ప్రాముఖ్యతను వివరించారు. పరిశోధనలు విస్తృత పరిచేందుకు యూనివర్సిటీ చేస్తున్న కృషిని వైస్ చాన్సలర్ మనోజ్‌కుమార్ అరోరా తన ప్రసంగంలో వివరించారు. అనంతరం వర్సిటీ రీసెర్చ్ డీన్ డాక్టర్ రంజితాబా వర్సిటీ పరిశోధన ప్రగతి వేదికలను ప్రకటించారు.అనంతరం పరిశోధనలకు సంబంధించిన ప్రత్యేక పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పేపర్ ప్రజెంటేషన్ పోటీల్లో విజేతలైన పరిశోధన రంగ విద్యార్థులకు బంగారు,రజత పతకాలు అందజేశారు.ఎస్ఆర్ఎం యూనివర్సిటీతోపాటు, వివిధ యూనివర్సిటీల విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. 33మందికి బంగారు పతకాలు,26మందికి రజత పతకాలు లభించాయి.కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆర్.ప్రేమ్‌కుమార్,డీన్ డాక్టర్ విష్ణు పద్ధు,కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ రాజపాండ్యన్,డాక్టర్ సునీల్ చినదొరై,డాక్టర్ మంజుల,ప్రొఫెసర్ జయశీలన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో జగన్ సర్కార్ నెత్తుటి దాహం

### వైఎస్సార్సీకి రోజులు దగ్గరపడే టిడిపి కార్యకర్తలపై దాడులు, హత్యలు: నారా లోకేష్ విమర్శ

**అమరావతి, నవంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వైసాపా నెత్తుటి దాహానికి అడ్డూఅదుపులేకుండా పోతోందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. పల్నాడుజిల్లా గురజాల నియోజకవర్గం కొత్త అంబా పురంలో టిడిపి నేత పత్తి రామారావును వైకాపా రౌడీమూకలు దారుణంగా హతమార్చిందని దుయ్యబట్టారు. వివాదరహితుడైన రామారావును హత్యచేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. పల్నాడును సస్యశ్యామలం చేయకుంటే రక్తం పారించటమా జగన్‌రెడ్డి? అంటూ ప్రశ్నించారు.. వైకాపాకు రోజులు దగ్గరపడే టిడిపి కార్యకర్తలపై రోజుకో దాడి హత్యలకు పాల్పడుతోందని అన్నారు. రామారావు హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నానని లోకేష్ శనివారం రాత్రి పొద్దుపోయాక ప్రకటనచేశారు.. రామారావు కుటుంబానికి టిడిపి అన్నివిధాలా అండగా ఉంటుందని లోకేష్ పేర్కొన్నారు.



ప్రజా కవిత కొమ్మవరపు విల్సన్‌రావునాగి కుడా ఆయుధమే' ఆవిష్కరిస్తున్న విజయబాబు తదతరులు

## 'నాగి కూడా ఆయుధమే'కవితా సంపుట ఆవిష్కరణ

**విజయవాడ,నవంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** గుండె కింద తడిని స్పృశించే అసలైన కవిత్వం,సమాజాన్ని చదివి నిజాలు పలికించే రచనలు దాదాపుగా మృగ్యమవుతున్నాయని ఏపీ అధికార భాషా సంఘం అధ్యక్షుడు పి.విజయబాబు స ్పష్టం చేసారు.సాహిత్యంతో అతనకు అత్యం సాన్నిహిత్యం ఉందన్నారు. గ్రంధాలయాలు దేవాలయాలకన్న మిన్న అన్నారు.అసమాజిక అసమానతపై మనిషి ఎక్కుపెట్టే దిశలో ముందుకు నడిపించాయన్నారు.జాతీయోద్యం పునాదులుగా గ్రంధాలయన్నారు.స్దానిక ఠాగూర్‌లో 56వ జాతీయ గ్రంధాలయోత్సవాల్లో నవమల్లె తీగ సాంస్కృసాహిత్య సాంప్కృతిక వ్యవస్దాపకుడు కలిమిశ్రీ ఆధ్వర్యంలో సుప్రస్ది ప్రజా కవిత కొమ్మవరపు విల్సన్‌రావు రచించిన"ం నాగలి కుడా ఆయుధమే" అనే కవిత సంపుటను ఆవిష్కరించారు.విల్సన్ కవిత్వలో నిజాయితీ ఉందన్నారు.అందుకే ఆయన రాసింది మూడు పుస్తకాలైన ప్రపంచ తెలుగు సాహిత్యం ఆణిముత్యాలన్నారు.అరసవిల్లి కృష్ణ తన ఉద్యాక్షోపన్యాసంలో వాస్తవాన్ని కవితా మ్రత వ్యక్తికరించే విధానం అత్యంత ప్రస్దిద్దంగా నిలుస్తుందన్నారు.పుస్తక సమీక్షను సమగ్రంగా విశ్లేషిస్తూ వివరించారు.ఏపీ మేధావుల సంఘం అధ్యక్షుడు ఘంటా విజయకుమార్ మాట్లాడుతూ సామాజిక కవిత్వం మరుగుపుడుతందన్నారు.ఇతర భాషాలను అనుసృజన పేరిట తీసుకుని వచ్చి.వాటి సొంత కవిత్వంగా చెలామణి చేసుకునే పెద్దమనుషుల ప్రభావానికంగా దూరంగా ఉండాన్నారు.ఇతిహాసాల్లో మట్టికి మనిషికి సంబంధాన్ని వివరించారన్నారు అహల్య కథకు అందుకు నిదర్శనంగా ఉందన్నారు.అనిల్ డేని కొమ్మవరపు కవిత్వం గుండె,అంతరాల నుంచి రావడం గ్రేట్ అన్నారు.నవ్యాంధ్ర రచయిత సంఘంఅధ్యక్షుడు కలిమికొం సాంబశివరావు(కలిమిశ్రీ),ప్రముఖ కవులు శ్రీరాంకవచం సాగర్,చొప్పా రాజశేఖర్,కృష్ణా జిల్లా గ్రంధాలయ చైర్మన్ జమలా పూర్ణమ్మ,గ్రేడ:వన్ గ్రంథాయాదికారిణి కె.రమాదేవి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ప్రపంచ బ్లాక్ అండ్ వైట్ ఫొటో కేటగిరీలో ప్రథమ బహుమతి సాధించిన రవికాంత్

**మామిడికుదురు, నవంబర్ 18, ప్రభాతవార్త:** దుబాయ్ దేశంలో నిర్వహించిన అంతర్జాతీయ ఫోటోగ్రఫీ పోటీల్లో మామిడికుదురు మండలం మొగలికుదురు గ్రామానికి చెందిన కూర్మా రవికాంత్ ప్రథమ బహుమతి సాధించినట్లు తండ్రి సత్యానందం తెలిపారు. ఈ పోటీల్లో ప్రపంచ వ్యాప్తంగా అనేక మంది పాల్గొనగా భారతదేశం తరుపున రవికాంత్ విజేతగా నిలిచాడన్నారు. కంప్యూటర్ ఆన్‌లైన్‌లో పోటీలు జరిగాయని, దీనిలో రవికాంత్ మొదటి స్థానం సాధించినట్లు పేర్కొన్నారు. బహుమతి తీసుకోవడానికి దుబాయ్ రావాలని ఆహ్వానం రావడంతో రవికాంత్ అక్కడికి వెళ్ళి అక్కడ నవంబర్ 16వ తేదీన జరిగిన కార్యక్రమంలో పాల్గొని హామదాన్ బిన్ మొహమ్మద్ బిన్ రషీద్ ఆల్ మక్తూమ్ అంతర్జాతీయ ఫోటోగ్రఫీ అవార్డుతో పాటు రూ.12.50 లక్షల ప్రైజ్ మనీ అందుకున్నాడన్నారు. అంతర్జాతీయ స్థాయిలో అవార్డు అందుకున్న రవికాంత్‌ను పలువురు స్నేహితులు, బంధువులు, గ్రామస్థులు, ఫోటోగ్రాఫర్లు అభినందించారు.




## దొమ్మేరులో మహేంద్ర కుటుంబాన్ని పరామర్శించిన పురందేశ్వరి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 18, ప్రభాతవార్త :** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామంలో దళిత యువకుడు మహేంద్ర కుటుంబాన్ని రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహేంద్ర మృతి పట్ల అతని కుటుంబ సభ్యులకు ఎన్నో అనుమానాలు ఉన్నాయని వాటిని తీర్చవలసిన బాధ్యత ప్రభుత్వంపైన పోలీసుల పైన ఉందని అన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి జగన్ మాట్లాడితే నా ఎస్సీలు నా బీసీలు నా మైనార్టీలు అని చెప్పుకునే అతను ఆధ్వర్యంలో ప్రభుత్వం అతను పార్టీకే చెందిన యువకుడు మృతిచెందితే ఈ పాలన ఎలా నడుస్తుందో తెలుసుకోవచ్చా అన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించి నిజా నిజాలను బయటికి తీసి దోషులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేకాకుండా హైకోర్టు సిటింగ్ జడ్జితో విచారణ చేయించి బాధ్యత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జాతీయ ఎస్సీ కమీషన్‌కు ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఆమె వెంట రాజమండ్రి పార్లమెంటరీ బిజెపి అధ్యక్షులు పరిమిరాధా, మున్సిపల్ బిజెపి నాయకుడు ప్రముఖ న్యాయవాది పిల్లలమర్రి మురళీకృష్ణ, ఇతర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఖనిజ సంపదను దోచుకుంటున్న సీఎం: పురందేశ్వరి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 18, ప్రభాతవార్త:** ఉభయ గోదావరి జిల్లాల్లో సహజ సిద్ధంగా లభిస్తున్న ఖనిజ సంపదను సీఎం జగన్మోహనరెడ్డి అక్రమంగా దోచుకుపోతున్నాడని ఏపీ బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి దుయ్యబట్టారు.తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి రూరల్ బుర్రిలంక ఇసుక ర్యాంపులో ఉభయ గోదావరి జిల్లాల జనసేన పార్టీ అధ్యక్షుడు కందుల దుర్గేష్, స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ ర్యాంపులో అవినీతి భారీగా జరుగుతున్నట్లు ఆరోపించారు. ఎక్కడా డిజిటల్ పేమెంట్లు లేవని పేర్కొన్నారు. ఇచ్చే బిల్లులో రాష్ట్రప్రభుత్వం పేరు లేదని గుర్తించామన్నారు. స్థానిక రైతులను ఇబ్బందులకు గురిచేస్తూ వారికి దారి లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. ఇసుక ర్యాంపు నిర్వాహకులకు అధికార యంత్రాంగం సహకరిస్తున్నారని ఆమె అన్నారు.

## సంక్షేమపథకాలు అమలులో సీఎం జగన్ ఆదర్శం

### -సచివాలయాలు, కొత్తజిల్లాలతో విప్లవాత్మక ప్రజాసంక్షేమం: మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని



**తిరుమల,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శమని, ప్రభుత్వం అమలుచేస్తున్నవివిధ కార్యక్రమాలను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేశానని ఏపి సిఆర్ మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు తెలిపారు. ఈ రాష్ట్రానికి వ ఏపీ నీడ్స్ జగన్ అనే అంశాన్ని, ప్రభుత్వం చేస్తున్న పలు సంక్షేమ అభివృద్ధిపథకాలు 90శాతం అమలు చేసిందన్నారు.పేదలపట్ల తనకున్న అంకిత భావాన్ని జగన్ చాటుకున్నారన్నారు. ఎక్కడా ఎలాంటి అవతవకలు లేకుండా, అవినీతికి తావు లేకుండా 2.50లక్షల కోట్లు పేదప్రజలకు ,అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారన్నారు. రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ,వాలంటీర్లు, కొత్త జిల్లాల ఏర్పాటుతో అనేక విప్లవాత్మకమైన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తున్నారని కొమ్మినేని తెలిపారు.శనివారం ఉదయం కుటుంబ సభ్యులతో కలసి తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్‌దర్శనంలో స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు ప్రసాదాలు అందజేశారు.

## పుష్పయాగానికి శాస్త్రోక్తంగా అంకురార్పణ



**తిరుమల,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ఈ ఏడాది రెండు బ్రహ్మోత్సవాలు పూర్తవడంతో దేవదేవుడు వేంకటేశ్వరునికి పుష్పయాగ మహోత్సవం ఆదివారం జరగనుంది. ఈ యాగానికి ముందు శనివారం రాత్రి "ంఅంకురార్పణ" కార్యక్రమం ఆలయ అర్చకులు వేదోక్తంగా జరిపించారు. సాయంత్రం నిత్యకైంకర్యాలు పూర్తయిన తరువాత మలయప్పస్వామి సేనాధిపతి విశ్వక్సేనులవారు ఆలయం నుండి వెలుపలకు వచ్చి మంగళవాయిద్యాల నడుమ ఆలయానికి నైరుతివైపు ఉన్న వసంతోత్సవ మండపంకు చేరుకున్నారు. ఇక్కడ సర్వసేనాధిపతి పర్యవేక్షణలో ఆలయ అర్చకులు పుట్టమన్నుసేకరించి ,దాంతో నవధాన్యాలు మొలకెత్తించే కార్యక్రమం శ్రీకారం చుట్టారు. ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కారు శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఐక్యతో హక్కుల సాధన కోసం కృషి చేయాలి

### డిసెంబర్ 10న జరిగే మహాసభను జయప్రదం చేయండి

### ఎపి జెఏసి రాష్ట్ర చైర్మెన్ బొప్పరాజు వేంకటేశ్వర్లు



**తిరుపతిరూరల్, నవంబర్18 ప్రభాతవార్త:** ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తమ హక్కుల సాధన కోసం ఐక్యతతో పోరాడాలని ఏపి జెఏసి రాష్ట్ర చైర్మెన్ బొప్పరాజు వేంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం తిరుపతి అర్బన్ తహశీల్ధార్ కార్యాలయ మొదటి అంతస్తులో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన బొప్పరాజు వేంకటేశ్వర్లు మాట్లాడుతూ డిసెంబర్ 10న ఔట్ సోర్సింగ్ మహాసభ విజయవాడలో జరుగునని, ఈ సభకు ముఖ్యఅతిధులుగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, ప్లానింగ్ వైస్ చైర్మెన్ మల్లాది విష్ణు పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆప్కాస్ సంస్థను ఏర్పాటు చేసి చిరుద్యోగులకు రక్షణనిస్తూ భరోసా కల్పించిందని తెలియజేసారు. అయితే నిత్యవసర ధరల పెరుగుదలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పట్ల ఉదారంగా వ్యవహరించి, న్యాయం చేయాలని కోరారు. చిరు ఉద్యోగుల పట్ల ఏపి జెఏసి ఎప్పటికి అండగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారు. 2018లో కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు మట్టి ఖర్చులు, చనిపోయిన ఉద్యోగి కుటుంబానికి నష్ట పరిహారం, ప్రసూతి సెలవులు, మహిళా ఉద్యోగులు, ప్రత్యేక సెలవులు ఇలా అనేక జీవోలు తెచ్చిన ఘనత ఏపి జెసిఏకే దక్కుతుందన్నారు.

ఈ సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ అసోసియేషన్ నాయకులు కృష్ణమూర్తి, శివప్రసాద్, అశోక్‌రెడ్డి, రాష్ట్ర అవుట్ సోర్సింగ్ జెఏసి కార్యదర్శి అల్లం సురేష్, పద్మజ, ఉదయ్‌కుమార్, రామాంజులు, చంద్రశేఖర్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడా ప్లాస్టిక్ వేస్ట్ బాటిల్స్ కనపడరాదు

**రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్మెన్ సమీర్ శర్మ**

**తిరుపతిరూరల్, నవంబర్ 18 ప్రభాతవార్త:** ప్లాస్టిక్ వినియోగం అనంతరం, ప్లాస్టిక్ ఉత్పత్తిదారులే రీసైక్లింగ్ కొరకు ప్లాస్టిక్‌ను తిరిగి సేకరించే బాధ్యతను తీసుకోవాలని, రోడ్లపై, గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడ ప్లాస్టిక్ వేస్ట్, బాటిల్స్ కనబడరాదని రాష్ట్ర ముఖ్యమంత్రి చీఫ్ ఎగ్జిక్యూటివ్, రాష్ట్ర కాలుష్యనియంత్రణ మండలి చైర్మెన్ సమీర్ శర్మ ఆదేశించారు. శనివారం స్థానిక శ్రీపద్మావతి అతిధి గృహంలో చైర్మెన్ మండలి సమావేశంలో పాల్గొని పలు ఆదేశాలు జారీ చేసారు. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్మెన్ సమీర్ శర్మ మాట్లాడుతూ రహదారుల్లో, రహదారుల పక్కన ప్లాస్టిక్ సంబంధిత బ్యాగులు, వస్తువులు, ప్రధానం బాటిల్స్ కనబడరాదని, నిర్లక్ష్యం వహిస్తే భారీ అపరాధ రుసుములు సంబంధిత పరిశ్రమలే చెల్లించాలని, మునిసిపల్, పంచాయతీ అధికారులు దృష్టి పెట్టాలన్నారు. పరిశ్రమలు తమ ఉత్పత్తులను వినియోగం అనంతరం రీ సైక్లింగ్ సేకరించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఇపిఆర్ అమలు చేయాలనే చట్టం చెబుతున్నదని, లేదంటే అపరాధ రుసుము చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులు 165, ప్రవేట్ ఆసుపత్రులు 834, పశువైద్య శాలలు 36, మొత్తం 1035కు పైగా ఉన్నాయని తెలిపారు. బయోమెడికల్ వేస్ట్‌రూల్స్ 2016 తప్పనిసరి అమలు కావాలని, జిల్లాలో అనుమతి పొందిన బయో వేస్ట్ రీ సైక్లింగ్ కంపెనీదారులు తప్పనిసరి సేకరణ సమయంలో క్యూఆర్‌కోడ్, బ్లూటూత్ విధానంతోనే ఎంత బరువువాడిన బయోవేస్ట్ తీసుకువెళ్ళుతుందన్నారు. యాప్ నందు రోజువారి నమోదు జరగాలని సూచించారు. తిరుపతి నగరపాలక వేస్ట్ మేనేజ్మెంట్ సిస్టం బాగుందని,, ప్రెసిడెన్సియల్ అవార్డు అందుకోవడం అభినందనీయమని అన్నారు. పోల్యుషన్ హాట్ స్పాట్లలో ఈ మధ్య ఏర్పాటు చేసిన ఫ్రీ లెఫ్ట్‌ల వద్ద ఎఇకమ్ సంస్థ ప్రతిపాదనలు తీసుకుని పచ్చదనం పెంచాలన్నారు. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, స్విగ్గీ, జమోటో వంటి సంస్థలు సరఫరా చేసే పాల ఫ్యాకేట్స్ వేస్ట్ సంబంధిత వారే సేకరణ చేపట్టటానికి చర్యలు చేపట్టి అమలు చేయాలనేది ఇపిఆర్ చట్టం చెబుతుందన్నారు. ప్రధానంగా శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఏఏ బ్రాండ్ ప్లాస్టిక్, బాటిల్స్ వంటివి ఉంటాయో తెలుస్తుందని, ప్రణాళికబద్ధంగా సూచనలు ఇవ్వడం, సేకరణపై దృష్టి పెట్టాలన్నారు. మల్టీనేషన్ కంపెనీలు కోక్, థమ్స్ అఫ్ వంటి వినియోగం వివరాలు, రీ సైక్లింగ్‌కు సేకరించిన వివరాలు ఉండాలన్నారు. రీ సైక్లింగ్ స్థానిక సంస్థలకు ఇవ్వగలిగితే త్వరగా ప్రాసెస్



తెలుస్తుందన్నారు. వాహనాలకు సంబంధించి బై బ్యాక్ విధానంతో బ్యాటరీలు సేకరణ, ఇ-వేస్ట్ ఎలక్ట్రానిక్ సంస్థల వస్తువులు విడిభాగాలు మార్చే లెక్కలు, వాటి సేకరణ, రీ సైక్లింగ్ వివరాలు ఉండాలని సూచించారు. స్పందనలో కాలుష్యంపై అందిన అర్జీలు సకాలంలో పరిష్కారం కావాలన్నారు. ఇక శబ్ధకాలుష్యం, వాహన కాలుష్యం విషయంలో పోలీసు, పిసిబి సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి వాహనదారులకు జరిమానాలు విధించాలని సూచించారు. తిరుపతి నగరపాలక సంస్థలో అమలవుతున్న వేస్ట్ మేనెజ్మెంట్ విధానంపై నగరపాలక డి.సి చంద్రమౌళీశ్వరరెడ్డి వివరించారు. ఈ సమీక్షలో పిసిబి కర్నూల్ జాయింట్ కమిషనర్ రమేష్, పిసిబి ఈఈ నరేంద్ర, ప్రధాన ఆసుపత్రుల ప్రతినిధులు, ప్లాస్టిక్ ఉత్పత్తిదారులు, ప్లాస్టిక్‌తో ముడిపడివున్న డ్రింక్స్ సంస్థలు, అనుమతి పొందియున్న రీ సైక్లింగ్ పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ సేవలో కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ ప్రధాన కార్యదర్శి విద్యావతి

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 17, ప్రభాతవార్త:** బెజవాడ దుర్గమ్మను కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ ప్రధాన కార్యదర్శి వి విద్యావతి శనివారం దర్శించుకున్నారు. అనంతరం ఇఒ కెఎస్ రామారావు విద్యావతి దంపతులకు దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందజేయగా, వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**నమక, చమకాలతో సహస్ర లింగార్చన:** శ్రీ మల్లేశ్వర స్వామివార్లను అర్చకస్వాములు నమక చమక మంత్రపఠనంతో అర్చించారు. దుర్గమ్మ ఆలయంలో కార్తీకమాసంలో సహస్ర



కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ ప్రధాన కార్యదర్శి వి విద్యావతికి దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న ఇఓ

లింగార్చనలో భాగంగావేదపండితులు రుద్రం, శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి నిర్వహించారు. పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయంసంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వహించారు. సహస్ర దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు.

**రమ్యంగా నృత్య నీరాజనం:** దుర్గమ్మను కీర్తిస్తూ రమ్యంగా సాగిన నృత్య నీరాజనం భక్తులకు ఆకట్టుకుంది. వాతాపి గణపతింతో ప్రారంభమై అయిగిరి నందిని, శివఅష్టకాలతో సాగి, కొలువై వున్నాడే, తిరువీధుల వెలసే, అయ్యప్ప దేవాయ నమః, చూడరమ్మ సతులాల అని కీర్తిస్తూ సాగిన కీర్తనలకనుగుణంగా కళాకారులు రోజ, దీక్ష, గౌతమి, జాహ్నవి, మోక్ష, భావ్య, మనస్విని, అఖిల, భార్గవి, సుదీప్తి లు బి అంకాలరావు నేతృత్వంలో అందించిన నృత్యానికి ఆహుతులు జేజేలు పలికారు.

## అభివృద్ధి-సంక్షేమాలకు చిరునామ వైఎస్సార్సీ

### ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, నవంబర్ 18, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పరిపాలనలో జరిగిన మేలు, సంక్షేమం, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించేందుకు, వాస్తవాలు చెప్పేందుకు సామాజిక సాధికార యాత్ర చేపట్టగా సాధికార స్ఫూర్తితో తమ పార్టీలోకి తెలుగుదేశం నుండి చేరికలు పెరిగిపోతున్నాయని ప్రభుత్వవిప్, టిటిడి పాలకమండలి సభ్యులు ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఎస్‌జిఎస్ కళాశాల క్రీడామైదన ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సామాజిక సాధికార యాత్ర సమాయత్త సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ చంద్రబాబు పాలనలో జరుగని సంక్షేమం, అభివృద్ధిని నేడు జగనన్న పాలనలో జరుగుతున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజెప్పటమే లక్ష్యంగా జరుగుతుందన్నారు. ఇప్పటికే ప్రజలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పట్ల విశ్వాసం ప్రకటిస్తుండగా ఈయాత్ర ద్వారా వాస్తవాలు మరింతగా తెలుస్తాయన్నారు. అభివృద్ధికి చిరునామాగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చరిత్ర సృష్టిస్తుందని, ఇది సహించలేక ప్రతిపక్షాలు అబద్ధాలు ప్రచారంచేస్తూ జగనన్న ఇమేజ్‌ను భంగపర్చాలని ప్రయత్నిస్తూ అవే భంగపడే పరిస్థితులు తెచ్చు కున్నాయన్నారు. అన్ని విధాలుగా జగ్గయ్యపేట ప్రాంతంలో అభివృద్ధి చేసిన ఘనత, చరిత్ర తమదేనని ధీమాగా ప్రకటించారు. ప్రజా సంక్షేమానికి మళ్ళీ జగనన్నే కావాలి ఆంధ్రాలో ప్రజా సంక్షేమానికి మళ్ళీ జగనన్నే కావాల్సిన ఆవశ్యకత ఉన్నదని వైఎస్ఆర్‌సిపి యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. గతంలో చంద్రబాబు 650కి పైగా హామీలిచ్చి ఏ ఒక్కటి అమలుచేయలేదని, సిఎం జగన్మోహనరెడ్డి 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చారని అన్నారు. అందుకే జగనన్న మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని అన్నారు. కాగా వైఎస్ఆర్‌సిపి కార్యాలయానికి మాజీ కౌన్సిలర్ చారుగుండ్ల కొండ మైక్‌సెట్‌ను ఉదయభానుకు వితరణగా శనివారం అం దజేశారు. చిల్లకల్లు బిసి కాలనీకి చెందిన టిడిపి బిసి నాయకు లు సభలో వైఎస్ఆర్‌సిపిలో చేరగా ఉదయభాను పార్టీ కండు వాలతో స్వాగతించారు. కార్యక్రమాల్లో కెడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు,మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర రావు, పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, తుమ్మేపల్లి నరేంద్రరావు, బాజీ, ఎం శ్రీనివాసగౌడ్, కొండ తదితరులు పాల్గొన్నారు.



## అభయ వెంకటేశ్వరునికి ప్రత్యేకాలంకారాలు

**శ్రీకాళహస్తి, నవంబరు 18 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. కార్తీక మాసం కావటంతో స్థానిక భక్తులతో పాటు తమిళనాడు,కర్నాటకల నుంచి వచ్చిన భక్తులతో ఆలయం కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. శని వారం శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. కాగా ఆలయంలో అభయ వెంకటేశ్వరస్వామి నిలువెత్తు విగ్రహం వెలసింది. ఇక్కడ స్వామికి ప్రత్యేక ఆలంకారాలు భక్తుల్ని ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. సాధారణంగా వెంకటేశ్వరస్వామి హస్తం కిందకు చూపుతుం టుంది. కానీ శ్రీకాళహస్తీశ్వరాయంలో వెలసిన వెంకటేశ్వరస్వామి విగ్రహం అభయమిస్తున్నట్లు ఉంటుంది. దీని ప్రాశస్త్యంను బాగా ప్రచారం చేస్తున్నారు.వేదపండితులు,అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా



శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనీశ్వరస్వామికి విశేష అలంకరణ దృశ్యం

పెరిగింది.శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిధులతో కళ కళ లాడింది. రాహుకేతుదోష నివారణ పూజలుసుమారు 5వేలు జరిగాయి. ఇక అభిషేకాలు విశేష సంఖ్య లో జరిగాయి.వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇఒ కెవి సాగర్‌బాబు, ఆలయ సిబ్బంది ఆలయంలోనే తిష్టవేసి పర్యవేక్షించారు.

## శనీశ్వరునికి షోడషాభిషేకాలు

### శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల సందడి

**శివానందైక నిలయం జనంతో కిట కిట:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయులింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిధుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది.అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు ఆదేశాలతో వారి సిబ్బంది పరుగులు తీసారు.మరో వైపు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు క్యూలైన్లను పర్యవేక్షించారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోపతండాలుగా కదలి తరంగాల్లా కదలి వచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాల యంలో భక్తుల రద్దీ అధికమైంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ డెప్యూటీ ఇఒ వెంకట సుబ్బయ్య, ఎఇఒ ఏకే ధనపాల్, సతీష్ మాలిక్, లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు సుద ర్శనం, సుబ్రమణ్యం, హరియాదవ్, సూపరిం టెండెంట్ నాగభూషణం యాదవ్ వారి సహ చరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. **శనీశ్వరునికి షోడషాభిషేకాలు:** శ్రీకాళహస్తీశ్వ రాలయంలో వెలసిన శనీశ్వరునికి విశేషంగా షోఢషాభిషేకాలు నిర్వహించారు. దక్షిణభారత దేశంలో ఎక్కడా లేని విధంగా వాయులింగేశ్వ రుడు స్వయంభువుగా వెలసినదివ్యక్షేత్రంలో శనీశ్వరుడు విగ్రహ రూపంలో వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఈ నేపథ్యం లో శనీశ్వరునికి షోఢషాభిషేకాలు అందించారు.అభిషేకాలు సుమారు 90 మమాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 30 జరిగాయి. రాహుకేతుదోష నివారణ పూజలు 3581లు జరిగినట్లు దేవస్థానం అధికారులు ప్రకటించారు. ఈ ఆలయం వద్ద భక్తుల తాకిడి అధికంగా కనబడింది. అయితే దళారుల అట కట్టించుటకు అధికారులు సిసి కెమెరాలను పరిగణలోకి తీసుకున్నారు.

# ఎన్నికల కోసమే వైఎస్సార్సీ సామాజిక బస్సుయాత్ర

## టిడిపి సీనియర్ నేత తెనాలి శ్రావణ్‌కుమార్ విమర్శ



**అమరావతి, నవంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:** వంద ఎలుకలు తిన్న పిల్లి-కైలాసానికి వెళ్తానన్నట్టుగా, నిత్యం దళితులపై దమన కాండకు పాల్పడుతున్న జగన్‌రెడ్డి.. అని అతని ప్రభుత్వం సామాజిక సాధికర యాత్ర పేరుతో దళితుల జపం చేయటం సిగ్గుచేటని, నాలుగేళ్ల 8 నెలల జగన్ పాలనలో ఇప్పటి వరకు 6 వేలకు పైగా ఎస్సీలపై దాడులు జరిగాయని టిడిపి సీనియర్ నేత , మాజీఎమ్మెల్యే తెనాలి శ్రావణకుమార్ తెలిపారు. 70 మందికి పూఆగ బిసిలు హత్యగావించడ్డారని, వేలాది మంది బిసిలపై వైకాపా ప్రభుత్వం దౌర్జన్య కాండ కొనసాగుతోందని అన్నారు. శనివారం ఆయన తెదేపా జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. వేలాది మంది బిసిలపై వైకాపా ప్రభుత్వం దౌర్జన్యకాండా కొనసాగిస్తున్నా పోలీసుశాఖ , అధికార పార్టీ నేతలకు వంతపాడుతోందని అన్నారు. హోం మంత్రి తానేటి వనిత నియోజకవర్గంలోని దొమ్మేరు గ్రామంలో బొంత మహేందర్ అనే దళిత యుకువుడు ఆత్మహత్యకు పాల్పడటానికి వైకాపా నేతల అధికార మదమే కారణమన్నారు. మహేందర్ కుటుంబం గతంలో తానేటి వనిత గెలుపుకోసం ఎంతో కష్టపడి పనిచేసిందన్నారు. స్వయంగా ఆమెకు అను చరుడిగా ఉండే మహేందర్ ప్రాణాలకే రక్షణ లేకపోతే, ఇక సామాన్య దళితు9ల పరిస్థితి ఏమిటో చెప్పాల్సిన పనిలేదన్నారు.. గతంలో జరిగిన అనే సంఘటనలే ఇందుకు నిదర్శనమని తెలిపారు. సిఎంది తన కులమని, తమ పార్టీ,, తమప్రాంతమన్న అహంకారమే రాష్ట్రంలో దళితులు, ఇతర వర్గాలను బలితీసుకుంటోం దని అన్నారు. డాక్టర్ సుధాకర్ ఘటన నుంచి కంచికచర్లలో దళిత యువవకుడిపై మూత్రం పోసిన ఘటన వరకు అన్నింటికీ జగన్‌రెడ్డి , వైకాపా నేతలు, మంత్రుల అహంకారపూరిత అధికార దర్పణమే కారణమన్నారు. ఆ దర్పానికే నెల్లూరులో నారాయణ అనే దళితుడు పోలీసులు చిత్రహింసల వల్ల మృతి చెందాడని పేర్కొన్నారు. కర్నూలులో దళిత అమమానంతో అతను ఆత్మహత్య చేసుకున్నాడని, దళితుల ఆత్మహత్యలు, హత్యలు ముమ్మాటికీ వైకాపా ప్రభుత్వ చర్యలు, అధికార పార్టీ నేతల దౌర్జన్యం, పోలీసు శాఖ వైకాపా నేతలకు వత్తాసు పలకటం వల్ల జరుగుతున్నాయని అన్నారు. సిఎంది తమ కులమని, తమ పార్టీ, తమ ప్రాంతమన్న అహంకారమే రాష్ట్రంలో దళితులు, ఇతర వర్గాలను బలితీసుకుంటోదని అన్నారు. గతంలో మేకతోటి సుచరితకు ఎదరైన పరిస్థితే నేడు మంత్రి తానేటి వనితకు వచ్చిందన్నార. తన అనుచరుడు మహేందర్‌ను కాపాడలేని హోంమంత్రి తోటి దళితుల్ని కాపాడుతుందా;? అని ప్రశ్నించారు. జగన్‌రెడ్డి నియమించిన నలుగురు సామంత రెడ్డి రాజుల కింద దళిత, బిసి, మైనార్టీ మంత్రులు డమ్మీలుగా మారింది నిజం కాదా? అని సూటి ప్రశ్నవేశారు. డబ్బులిచ్చి మనుషుల ను తరలించి బస్సు యాత్ర పేరుతో ఉపన్యాసాలిస్తే సామాజిక సాధికారత సాధ్యం కాదని, సామాజిక సాధికార బస్సు యాత్ర జగన్‌రెడ్డి కేవలం ఎన్నికల కోసం పెట్టారనే వాస్తవాన్ని అన్నివర్గాల ప్రజలు గుర్తించాలని తెనాలి శ్రావణ్‌కుమార్ స్పష్టం చేశారు.



శనివారం మీడియా సమావేశంలోమాట్లాడుతున్న అచ్చెన్నాయుడు

# మద్యం మాఫియాకు కర్త, కర్మ, క్రియ సిఎం

## అధికారంలోకి వచ్చాక 30శాతం హామీలు కూడా నెరవేర్చని సిఎం
## మద్యనిషేధాన్ని రాయిగా మార్చి మహిళల జీవితాలపై విసిరారు
## టిడిపి అధికారంలోకి రాగానే నాలుగేళ్లలో జగన్‌రెడ్డి మద్యం దోపిడీపై న్యాయవిచారణ: మీడియా సమావేశంలో అచ్చెన్నాయుడు

**అమరావతి, నవంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌రెడ్డి నోరు పెద్ద అబద్ధాల పుట్టని, ఆయన నోటి నుంచి అబద్ధం తప్ప మరోకొటి రాదని, ప్రజల్ని మాయ మాటలతో మోసగించటం ఆయనకు వెన్నతోపెట్టిన విద్య అని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆరోపించారు. గతంలో ప్రతిపక్షనేతగా టిడిపి ప్రభుత్వంపై చంద్రబాబు పాలనపై విషప్రచారం చేసి, లెక్కలకు మిక్కిలి హామీలిచ్చిన జగన్‌రెడ్డి అధికారంలోకి రాగానే వాటిని తుంగలో తొక్కారన్నారు. తన చేతగాని తనం, అసమర్థతను కప్పిపుచ్చుకోవటానికి టిడిపిపై, చంద్రబాబుపై నీతిమాలిన ప్రచారం చేస్తున్నారని అచ్చెన్నాడు ధ్వజమెత్తారు. శనివారం ఆయన టిడిపి జాతీయ కార్యాలయంలోమీడియాతో మాట్లాడారు. 2019 ఎన్నికలకు ముందు జగన్‌రెడ్డి మద్యాన్ని నిషేధిస్తామని ప్రచారంచేశారని, చంద్రబాబు ప్రభుత్వం మద్యానిన ఏరులై పారిస్తోందని, విచ్చలవిడిగా బెల్ట్‌షాపులు నిర్వహిస్తోందని, దోసిళ్లతో టిడిపి ప్రభుత్వమే మద్యం తాగిస్తోందని ఊరువాడా తిరిగి విషప్రచారం చేశారన్నారు. సిఎంగా బాధ్యతలు స్వీకరించాక కూడ తన మేనిఫెస్టో పత్ర పట్టుకుని అది తనకు బైబిల్, ఖురాన్, అని దాన్ని తూచా తప్పకుండా అమలు చేస్తానని ప్రగల్బాలుపలికారన్నారు. జగన్ బాటలోనే ఆయన పార్టీ నేతలు, మంత్రుల కూడా వైకాపా మేనిఫోస్టోపై ఊకదంపుడు ఉపన్యాసాలిచ్చారన్నారు.

**సిఎం అయ్యాక తనవాళ్లతో మద్యాన్ని డోర్‌డెలివరీ చేయించిన సిఎం:** జగన్ తనమేనిఫెస్టోలో చెప్పిన వాటిలో ప్రధానమైందని దశలవారీగా మద్యాన్ని నిషేధిసానతమని చెప్పటం, కాపురాల్లో మద్యం చిచ్చుపెడుతోందని, మానవ సంబంధాలు మద్యం మహమ్మారితో ధ్వంసం అవుతున్నాయని, దశలవారీగా మద్యాన్ని నిషేధిస్తానని , కేవలం స్టార్ హోటళ్లలో తప్ప ఎక్కడా మద్యం లేకుండా చేస్తానని గొంతు చించుకుని మరీ ఊదరగొట్టారన్నారు.. తీరా సిఎం అయ్యాక మద్యం ఊసే ఎత్తకుండా నకిలీ మద్యాన్ని అధిక ధరకు అమ్మిస్తూ పేదల జీవితాలు రోడ్డున పడేశారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న నాసిరకం మద్యం వ్యాపారానికి కర్త,కర్మ, క్రియ ..సిఎం జగనే అన్నారు.

**నా ఎస్సీలు, నా బిసీలు, నా ఎస్టీలు అంటూనే.. తన కల్తీ మద్యానికి వారినే బలిచేస్తున్న సిఎం:** ఈ సిఎం నోరుతెరిస్తే నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బిసిలు, నా మైనార్టీలు అంటారని, లోలోపలేమో తన దోపిడీ, దుర్మార్గాలతో అవే వర్గాలను బలితీసుకుంటున్నారని దుయ్యబట్టారు.. జగన్‌రెడ్డి కల్తీ మద్యానికి ఎక్కువగా బలైపోతున్న వారిలో దళితులే ముందువరుసలోఉన్నారని అన్నారు. తర్వాతి స్థానాల్లో బిసి, మైనారిటీలు ఉన్నారని అచ్చెనాయుడు తెలిపారు. నిత్యం రెక్కల కష్టం చేయటం, వచ్చిన అరకొర సొమ్ములోతమ కష్టం తాలూకు బాధను మర్చిపోవటానికి మద్యం సేవించటం అనేది అందరూ చేసేదే అన్నారు. అలా రెక్కాడితే గానీ,డొక్కాడని 35వేల మందిని తన నాలుగేళ్ల పాలనలోజగన్‌రెడ్డి బలిపెడుతున్నారన్నారు. రాష్ట్రంలో అమ్ముతున్న మద్యం విషం కంటే ప్రమాదకరమైందని ఇప్పటికే తేలిందని, టిడిపి నతేలు గతంలో పరిశోధనాశాలల్లో పరీక్షించి మరీ జేబ్రాండ్ మద్యంలోని హానికారక రసాయనాల గుట్టుమట్లను ప్రజల ముందు ఉంచారని గుర్తుచేశారు.అలాంటి మద్యం అమ్ముతూ పేదల జీవితాలు తన ధనదాహానికి బలిచేస్తూ జగన్‌రెడ్డితన ఖజానా నింపుకుంటున్నారని ధ్వజమెత్తారు.

టిడిపి ప్రభుత్వంలో మద్యం అమ్మకాలపై రాష్ట్రఖజానాకు ఐదేళ్లలోరూ.50వేలకోట్ల ఆదాయం వస్తే , జగన్‌రెడ్డి నాలుగేళ్లపాలనలో నాసిరకం మద్యం అధికధరు అమ్మి పేదల నుంచి రూ.1,10,000 కోట్లు కొల్లగొట్టారని దుయ్యబట్టారు. మరో లక్ష కోట్లు లెక్కల్లో చూపకుండా ప్రభుత్వంతో సంబంధం లేకుండా తన తాడేపల్లి ఖజానాకు చేరవేశారన్నారు. నాసిరకం మద్యం తయారీ, సరఫరా, అమ్మకాలు, అన్నీ జగన్‌రెడ్డి కనుసన్నల్లో తన పార్టీ వారే చేస్తున్నారని అన్నారు. టిడిపి ప్రభుత్వంలో రూ.60 అమ్మిన క్వార్టర్ మద్యాన్ని జగన్‌రెడ్డి రూ.200 నుంచి రూ.250కి విక్రయిస్తున్నారన్నారు. అది కూడా దారుణమైన కల్తీ మద్యం అన్నారు. ధరలు ఎందుకు పెంచారయ్యా అని అడిగితే ప్రజలు మద్యం తాగకూడదనే పెంచానని తన దిక్కుమాలిన చర్యల్ని సిఎం సమర్థించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. సిఎం తన దోపిడీ కోసం ధరలు పెంచారని అన్నారు. రాష్ట్రంలో మద్యాన్ని నిషేధించాకే 2024 ఎన్నికల్లో ప్రజల్ని ఓట్లు అడుగుతానన్న హామీకి జగన్ కట్టుబడి ఉంటారా? అని నిలదీశారు.టిడిపి-జనసేన రాష్ట్రంలోని రోడ్ల దుస్థితిపై స్పందించగానే జగన్‌రెడ్డికొత్త రోడ్ల నిర్మాణానికి టెండర్లు పిలుస్తు న్నట్టు చెబుతున్నారని, మద్యనిషేధం హామీలాగే రోడ్ల నిర్మాణానిన అమలు చేస్తా రేమో అని అన్నారు. టిడిపి ప్రభుత్వం రాగానే జగన్‌రెడ్డి నాలుగేళ్లలో సాగించిన మద్యం దోపిడీపై న్యాయవిచారణ జరిపిస్తుందన్నారు.. కల్తీమద్యం అమ్మకాలు నిషేధించి,నాణ్యమైన మద్యం తక్కువ ధరకు లభించేలా చూస్తామన్నారు. రాష్ట్రంలోని రోడ్లదుస్థితిపై టిడిపి-జనసేన చేపట్టిన కార్యక్రమం ముగిశాక భవిష్యత్‌లో నిర్వహించే కార్యక్రమాల వివరాలు త్వరలో ప్రకటిస్తామని అచ్చెన్నాయుడు తెలిపారు.

# ఎన్నికల వేళ గుడికట్ల సంబరాలు

## కురుబలు సత్తా చాటేందుకు సన్నాహాలు, టికెట్లు ఆశించే టిడిపి, వైసీపీ నేతలు పోటాపోటీగా ప్రయత్నాలు



కొత్తూరు జూనియర్ కళాశాలలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎంపి గోరంట్ల మాధవ్, ఎమ్మెల్యే శంకర్ నారాయణ, రాజహంస శ్రీనివాసులు, శివబాల తదితరులు

**అనంతపురం, నవంబర్ 18 ప్రభాతవార్త బ్యూరో:** వచ్చే ఎన్నికల్లో శాసనసభ, లోక్ సభ, ఇతర నామినేటెడ్ పదవులు ఆశించే కురువ సామాజిక వర్గానికి చెందిన వైసీపీ, టీడీపీ నేతలు, ద్వితీయ శ్రేణి నాయకులు ఆదివారం అనంతపురం నగరంలో జరిగే గుడిగట్ల సంబరాలను విజయవంతం చేసేందుకు, కురుబల మనసును దోచేందుకు పెద్ద ఎత్తున సన్నామాలు చేస్తున్నారు. పోటాపోటీగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. నగరంలోని ప్రధాన రహదారులు ఇరువైపులా ప్లెక్సీలు కట్టేందుకు కూడా పోటీ పడుతునా న్నరు. నాలుగైదు నెలల్లో ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో గుడిగట్ల సంబరాల ఏర్పాట్లు నగరంలో చూస్తే అప్పుడే ఎన్నికలు వచ్చాయని రీతిలో కనిపిస్తున్నాయి. జిల్లా కురుబ సంఘం, రాష్ట్ర కురుబ సంఘం నేతల ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లా కేంద్రమైన అనంతపురంలోని కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్సవాలు జరగనున్నాయి. భక్తి శ్రద్ధతో గుడిగట్ల సంబరాలను నిర్వహించాలని నిర్వాహకులు సన్నాహాలు చేస్తున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ఉత్సవ విగ్రహాలను తీసుకొచ్చి అనంతపురం నగరంలోని ప్రధాన వీధుల్లో ఊరేగించాలని, అంబరాన్ని అంటే విధంగా సంబరాలు చేసుకోవాలని నిర్వాహకులు సన్నాహాలు చేస్తున్నారు. ప్రధానంగా కురుబ సంఘం నేతలు కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఇ ందులో భాగంగా వైఎస్ఆర్‌సిపిలోనూ, తెలుగుదేశంపార్టీలోనూ కీలకంగా ఉన్న కురుబ నేతలు, ప్రజా ప్రతినిధులు కూడా ఏర్పాట్లలో నిమగ్నం కావడం, ఉత్సవాలకు హాజరవుతూ ఉండడం చర్చనీయాంశంగా మారింది. అనంతపురం కేంద్రంలో కురుబ సామాజిక వర్గం భారీ ఎత్తున చేపడుతున్న గుడికట్ల సంబరాలు వెనుక రాజకీయ కోన ఉందని స్పష్టమవుతుంది. దాదాపు 50 సంవత్సరాల తర్వాత గుడికట్ల సంబరాలు నిర్వహిస్తున్నామని ఆ సంఘం నేతలు ప్రకటిస్తున్నారు. అయితే ఎన్నికల సీజన్ ప్రారంభమైన తరుణంలో చేపడుతున్నటువంటి ఈ ఆధ్యాత్మిక బృహత్తర కార్యక్రమం వెనుక కురుబ సామాజిక వర్గ బల నిరూపణ జరుగుతోందా అన్న ప్రశ్నలకు తావిస్తోంది. గతంలో ఏదైనా కార్యక్రమాలు జరిగితే కేవలం సంఘం నేతలు మాత్రమే ప్రధానంగా పాల్గొనేవారు. రాజకీయ నేతలు పెద్ద ప్రాధాన్యం ఇచ్చేవారు కాదు. అయితే ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా సామాజిక వర్గం ప్రజలను ఒక దగ్గరకు చేర్చేందుకు ఈ గుడికట్ల సంబరాలు తోడ్పడుతుందా అన్నది ఇక్కడ స్పష్టంగా కనిపిస్తోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో సామాజిక వర్గాల కోణంలో చూస్తే కురుబ సామాజిక వర్గం కూడా తనదైన సంఖ్యా బలాన్ని కలిగి ఉంది. వైసీపీ, టిడిపిలో ఉన్న కొందరు ముఖ్య కురుబ సామాజిక వర్గం నాయకులు పరిశీలిస్తే.. ఎన్నికల బరిలో దిగేందుకు ఆసక్తి చూపుతున్నారు. మొదటగా వైసీపీ పార్టీలో పరిశీలిసేస్త.. జిల్లా మంత్రి ఉషాశ్రీ చరణ్ కళ్యాణదుర్గం స్థానాన్ని, ఎమ్మెల్యే శంకర్‌నారాయణ పెనుకొండ స్థానాన్ని, ఎంపి గోరంట్ల మాధవ్ హిందూపురం ఎంపి స్థానాన్ని, రాష్ట్ర కురుబ సంఘం కార్పోరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, రిటైర్డ్ జడ్జి కిష్టప్ప ఏదో ఒక ఎంపి స్థానాన్ని వైసీపీ తరపున ఆశిస్తున్నట్లు ప్రధానంగా చర్చ నడుస్తోంది. పెనుకొండ ఎమ్మెల్యేను, హిందూపురం ఎంపి స్థానానికి వైసీపీ అధిష్టానం పంపాలని ఆలోచన చేస్తోందని కూడా చర్చ. ఈ విధంగా వైసీపీలో పలువురు కురుబ నాయకులు లోక్‌సభ, శాసనసభతోపాటు నామినేటెడ్ పదవులు ఆశిస్తున్నారు. ఇదే విధంగా తెలుగుదేశం పార్టీలో ఉన్న కురుబ సామాజిక వర్గం నాయకులు శాసనసభ, లోక్‌సభ స్థానంపైన కన్నేశారు. టిడిపిలో కురువ సామాజిక వర్గం నాయకులను పరిశీలిస్తే సత్యసాయిజిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారథి, పెనుకొండ సీటును ఆశిస్తున్నాడు. ముఖ్య నాయకులు ఆయన పేరుని ప్రతిపాదిస్తు న్నారు. అయితే పెనుకొండ స్థానాన్ని టిడిపిలో తమకు కేటాయించాలని మాజీ మంత్రి ఎస్.రామచంద్రారెడ్డి కుమార్తె సబితా గట్టిగా ప్రయత్నిస్తుంది. కురువ సామాజిక వర్గానికి చెందిన సబిత కూడా పెనుకొండ స్థానాన్ని ఆశిస్తూ ఉండడంతో టిడిపి అధిష్టానం ఎవరికి కేటాయిస్తుందో అన్నది ఆసక్తికరంగా ఉంది. హిందూపురం ఎంపి స్థానానికి టిడిపి తరపున యావ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నాయకుడు గుండుమల తిప్పేస్వామి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. టిడిపిలో మహిళ నాయకురాలు శివబాల, నాగరాజు, లాంటి పలువురు నాయకులు కురుభ సామాజిక వర్గంకు చెందిన పలు పదవులు ఆశిస్తున్నారు. ఎమ్మెల్యే ఎంపి టికెట్లు కూడా ఆశిస్తున్నారు. టిడిపి తరపున అనంతపురం పార్లమెంట్ అభ్యర్థిగా జిల్లా కురువ సంఘం అధ్యక్షులుగా ఉన్న రాజహంస శ్రీనివాసులు పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. ఆర్థిక వనరులు మెండుగా ఉన్న రాజహంస శ్రీనివాసులు పేరును కొందరు ఉమ్మడి అనంతపురం జిల్లా టిడిపి నేతలు ప్రతిపాదిస్తూ పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినట్లు చర్చ సాగుతోంది. సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఎన్నో ఏళ్లు పని చేసే ప్రజా సమస్యలపై మంచి అవగాహన ఉండి ప్రస్తుతం సిపిఐ రాష్ట్ర కమిటీలో ఉన్న కురుబ సామాజిక వర్గానికి చెందిన డి.జగదీష్ కూడా వచ్చే ఎ న్నికల్లో సిపిఐ తరపున పోటీ చేయాలనే ఉన్నారు. ఈ విధదంగా కురుబ సామాజిక వర్గానికి చెందిన వివిధ పార్టీలో ఉన్న నేతలు వచ్చే ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం జరిగే గుడికట్ల ఉత్సవాల్లో రాజకీయ కోణం దాగి ఉందని, ఉత్సవాలు భారీ ఎత్తున జరుగుతున్నందున ఎన్నికల వాతావరణం నెలకొందని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. మాజీ మంత్రి వైఎస్ఆర్‌సిపి నాయకులు ఎమ్మెల్యే శంకర్‌నారాయణ, హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ అనంతపురంలోని జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. పోలీస్ అధికారులతో చర్చించారు. టిడిపి నేతలు బి.కె.పార్థసారథి, మహిళా నాయకురాలు శివ బాల తదితరులు ఇదివరకే ఈ కార్యక్రమాలపై దృష్టి కేంద్రీకరించారు. జిల్లా కురుబ సంఘం అధ్యక్షులు రాజహంస శ్రీనివాసులు, రాష్ట్ర కురువ సంఘం నాయకులు బోరంపల్లి ఆంజినేయులు తదితరులు గుడికట్ల ఉత్సవాలను కురుబల సత్తాను చాటే విధంగా నిర్వహించాలని సన్నాహాలు చేయడం చర్చనీయాంశంగా మారింది.

# నేటి నుంచి తెలుగు రాష్ట్రాల మీదుగా ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 18 ప్రభాతవార్త:** కేరళ రాష్ట్రంలోని శబరిమలైలో వెలసిన శ్రీ అయ్యప్ప స్వాముల వారి దర్శనార్థం తెలుగు రాష్ట్రాల నుంచి వెళ్లే ప్రజలు, భక్తుల సౌకర్యార్థం రైల్వే శాఖ తాజాగా మరికొన్ని ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**సికింద్రాబాద్-కొల్లాం-సికింద్రాబాద్ ప్రత్యేక రైళ్లు :** సికింద్రాబాద్ నుంచి కొల్లాం వెళ్లే నెంబర్ 07121 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 19న ఆదివారం మధ్యాహ్నం 2:40 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి, సోమవారం రాత్రి 11:55 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07122 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 21న మంగళవారం తెల్లవారు జామున 2:30 గంటలకు కొల్లాం నుంచి బయల్దేరి బుధవారం ఉదయం 10:00 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది.

ఈ రైళ్లు మార్గ మధ్యంలో చెర్లపల్లి, భువనగిరి, జనగామ, ఖాజీపేట, వరంగల్లు, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, మదిర, విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట్, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూరు, పాల్ఘాట్, త్రిశూర్, ఆల్వే, ఎర్నాకులం టౌన్, కొట్టాయం, చెంగనచెర్రి, తిరువళ్ల, చెంగనూరు, మవళికెర స్టేషన్లలో నిలుస్తాయి.

**నర్సాపూర్-కొట్టయాం-నర్సాపూర్ ప్రత్యేక రైళ్లు :** రాష్ట్రంలోని పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం నుంచి కొట్టాయం వెళ్లే నెంబర్ 07119 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 19న ఆదివారం మధ్యాహ్నం 3:50 గంటలకు నరసాపురం నుంచి బయల్దేరి, సోమవారం సాయంత్రం 4:50 గంటలకు కొట్టాయం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొట్టాయం నుంచి నరసాపురం వెళ్లే నెంబర్ 07120 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 20న సోమవారం రాత్రి 7:00 గంటలకు బయల్దేరి మంగళవారం రాత్రి 9:00 గంటలకు నరసాపురం చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు పాలకొల్లు, భీమవరం, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, తిరుపతి, చిత్తూరు, కాట్లాడి, జోలార్‌పేట్, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూరు, పాల్ఘాట్, త్రిశూర్, అలువ, ఎర్నాకులం టౌన్ స్టేషన్లలో నిలుస్తాయి.

# రసాయనాలు వాడిన పంటల్లో పోషకవిలువలు తగ్గుతాయి

## రైతుసాధికారసంస్థ వైస్ చైర్మన్ టి.విజయకుమార్



సమావేశంలో ప్రసంగిస్తున్న విజయకుమార్

**విజయవాడ(గన్నవరం), నవంబర్ 18, ప్రభాతవార్త :** రసాయనాలు వినియోగించి పండించిన పంటల్లో పోషక విలువలు తగ్గిపోతున్నాయని రైతుసాధికారసంస్థ వైస్ చైర్మన్ టి.విజయకుమార్ ఆందోళన వ్యక్తం చేసారు. ప్రకృతివ్యవసాయం వల్ల కలిగే ప్రయోజనాలు, ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను మళ్ళించటంపై జిల్లా మహిళాసమాఖ్య పదాధికారులకు విజయవాడలోని సెర్ప్ కార్యాలయంలో శనివారం ఉదయం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా విజయ కుమార్ మాట్లాడుతూ రసాయనాల ద్వారా పండించిన పంటలను వినియోగించటం వల్ల ప్రజలు పలురుగ్మతల బారిన పడుతున్నట్లు వివరించారు. అంతేకాకుండా చిన్న పిల్లలో మెదడు పనితీరు మందగిస్తుందని, రోగనిరోధక శక్తి, తెలివితేటలు, జ్ఞాపకశక్తి తగ్గిపోతున్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారని చెప్పారు. అడవుల నరికివేత, పంటవ్యర్థాలను కాల్చివేయటం, జలకాలుష్యం, విచ్చలవిడిగా రసాయనాలు, క్రిమిసంహార మందులు వినియోగించటం వల్ల నేల సైతం కలుషితం అవుతుందని వీటిని నివారించేందుకు ప్రకృతివ్యవసాయం ఒక్కటే శరణ్యమన్నారు. రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మళ్ళించేందుకు అందరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. ప్రకృతివ్యవసాయం చేయటం ద్వారా పంటల సాగులో పెట్టుబడులు గణనీయంగా తగ్గుతుండగా, పంటల దిగుబడులు ఆశాజనకంగా ఉంటున్నాయని ఈవాస్తవాలను రైతులకు వివరించి వారిని ప్రకృతి వ్యవసాయంవైపు దృష్టిసారించేలా కృషిచేయాలని సూచించారు. రాష్ట్రంలో మహిళాసంఘాల భాగస్వామ్యంతో ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నందున జిల్లాసమాఖ్యలు ప్రకృతివ్యవసాయాన్ని ఒక ఉద్యమంలా ముందుకు తీసుకువెళ్ళాలని పిలుపునిచ్చారు. సమావేశానికి అధ్యక్షత వహించిన గ్రామీణాభివృద్ధిశాఖ స్పెషల్ చీఫ్‌సెక్రటరీ రాజశేఖర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రకృతి వ్యవసాయం దోహదపడుతుందన్నారు. రైతుసాధికారసంస్థ సిఈఓ బి.రామారావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శామ్యూల్ ఆనంద్, సెర్ప్ అదనపు సీఈఓ విజయకుమారి తదితరులు ప్రసంగించగా, జిల్లాసమాఖ్యల ప్రతినిధులు, కార్యనిర్వాహక కమిటీసభ్యులు, మండల సమాఖ్య ఆఫీస్ బేరర్స్, సెర్ప్ ప్రాజెక్టు డైరెక్టర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజానీకానికి కెసిఆర్, కెటిఆర్ క్షమాపణ చెప్పాలి

## సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు, మంత్రి కేటీఆర్ తెలంగాణ ప్రజలకు భేషరతుగా క్షపమాపణలు చెప్పాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ డిమాండ్ చేశారు. గతంలో ప్రధాని నరేంద్ర మోడీ ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తనకు కేంద్రంలో ఒక పదవి ఇవ్వాలని.. తన తనయుడు కేటీఆర్‌ను సీఎంనను చేస్తాను ఆశీర్వదించమని కోరారని మోడీ చెప్పిన మాటలను నారాయణ గుర్తు చేస్తూ.. ఆఫ్ ది రికార్డుగా మాట్లాడిన విషయాలను బయట పెట్టకూడదు కదా అనుకున్నామని అన్నారు. మోడీ మాట్లాడి వెళ్లిన తరువాత సీఎం కేసీఆర్, కేటీఆర్ ఆ వ్యాఖ్యలను ఖండించారని చెప్పారు. మంత్రి కేటీఆర్ అయితే ఏకంగా తమకు స్పష్టమైన మెజారిటీ ఉందని.. తాము మోడీని అడగాల్సిన అవసరం ఏముందని బీరాలు పలికారని అన్నారు. కానీ ఇపుడు ఇండియా టుడే కథనం ప్రకారం సీఎం కేసీఆరే స్వయంగా ప్రధాని మోడీతో అన్న మాటలు వాస్తవమని ఒప్పుకున్నారని అన్నా రు. మీరు మోడీ అడగిన మాట వాస్తవం అయినప్పుడు ప్రజలను ఎందుకు బుకాయించాలని ప్రశ్నించారు. ప్రధాని మోడీ వ్యాఖ్యలను ఎందుకు ఖండించారని ప్రశ్నించారు. కాబట్టి ఇప్పటికైనా సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని నారాయణ డిమాండ్ చేశారు.

# డిసెంబర్ 6 నుంచి 14 వరకు యుజిసి నెట్ పరీక్షలు

## వచ్చే నెల 1 నుంచి అడ్మిట్ కార్డులు జారీ

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** దేశంలోని యూనివర్సిటీ లతోపాటు డిగ్రీ కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి, జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ అర్హత సాధించడం కోసం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ తరపున నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్(యూజీసీ-నెట్) పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.

ఈ పరీక్షకు సంబంధించిన షెడ్యూల్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) విడుదల చేసింది. యూజీసీ నెట్ పరీక్షలను డిసెంబర్ 6 నుంచి 14 వరకు నిర్వహించ నున్నారు. పరీక్షలకు సంంధించి 6, 7, 8, 11, 12, 13, 14 తేదిల్లో నిర్వహించాలని నిర్ణయించారు. రెండు పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సీబీటీ) విధానంలో పరీక్షలను నిర్వహిం చనున్న సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ అడ్మిట్ కార్డులను డిసెంబర్ 1 తరువాత నుంచి డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు ఎన్‌టీఏ స్పష్టం చేసింది. పరీక్షను ఆబ్జెక్టివ్ టైప్, మల్టీపుల్ చాయిస్ ప్రశ్నలు ఉంటాయి. పరీక్షలకు 10 రోజుల ముందు పరీక్షా కేంద్రాల సెంటర్ల సమాచారాన్ని జారీ చేయనున్నట్టు ఎన్‌టీఏ తెలిపారు. తమ అధికారిక వెబ్‌సైట్లో వివరాలను పొందుపరుస్తామని.. అభ్యర్థులు వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చని వెల్లడించింది.

ఈ ఏడాది జులైలో జరిగిన మొదటి ఎడిషన్‌లో 83 సబ్జెక్టులకు దేశవ్యాప్తంగా 181 పట్టణాల్లో యూజీసీ నెట్ పరీక్ష నిర్వహించారు. ఇపుడు డిసెంబర్‌లో నిర్వహించేది రెండో ఎడిషన్ పరీక్షలు.


# డిసెంబర్ 7 నుంచి 10 వరకు ఎబివిపి జాతీయ మహాసభలు

## ఢిల్లీలోని డిడిఎ గ్రౌండ్‌లో నిర్వహణ
## రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** తెలంగాణ అఃల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) జాతీయ మహాసభలు డిసెంబర్ 7 నుంచి 10 వరకు జరగను న్నాయని తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చింతకాలయ ఝాన్సీ తెలిపారు. జాతీయ మహాసభలను ఢిల్లీలోని డీడీఏ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇందుకు సంబంధించిన 69వ జాతీయ మహాసభల పోస్టర్‌ను ఝాన్సీ శనివారంహైదరాబాద్‌లోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఆవిష్కరించారు.కార్యక్రమంలో సెంట్రల్ వర్కింగ్ కమిటీ సభ్యులు శ్రవణ్ బీరాజ్, నేషనల్ ఎగ్జిక్యూటీవ్ సభ్యులు ఛత్రపతి చౌహాన్, సిటీ సెక్రటరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. దేశంలోని అన్ని ప్రాం తాల నుంచి విద్యార్థులను ఒక దగ్గరికి చేర్చే థీమ్‌తో మహాసభలను 4రోజులపాటు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

# జగ్గయ్యపేట మున్సిపాల్టీలో రికార్డు సృష్టిస్తున్న అభివృద్ధి పనులు

## -మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర




పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్‌తో అభివృద్ధిని వివరిస్తున్న మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

**జగ్గయ్యపేట, నవంబర్ 18, ప్రభాతవార్త :** మున్సిపల్ పరిపాలనా పగ్గాలు చేతబట్టి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తమ కౌన్సిల్ సాధించిన అభివృద్ధి పనుల గురించి శ్వేతపత్రం వెలువరించిన రీతిలో పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్‌తో సాధించిన ప్రగతి గురించి వివరించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్ శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పూర్తిచేసిన, పూర్తయిన అభివృద్ధి పనుల గురించి, రాబోవు కాలంలో లక్ష్యంగా నిర్దేశించుకుని చేయబోవు పనుల గురించి వివరించారు. ఇంజనీరింగ్ చదివి అమెరికాలో ఐదేండ్లపాటు ఉన్నత ఉద్యోగం చేసివున్న చైర్మన్ రాఘవేంద్ర తన తండ్రి నరసింహారావు కోరికపై యుఎస్‌లోని ఉద్యోగాన్ని వదులుకుని జగ్గయ్యపేటకు వచ్చి వ్యాపారాలపై దృష్టినిలిపారు. అయితే మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ స్థానం బిసిలకు రిజర్వుకాగా ప్రభుత్వవిప్, స్థానిక ఎంఎల్ఏ సామినేని ఉదయభాను వైఎస్ఆర్‌సిపి నుండి చైర్మన్ అభ్యర్థిగా రాఘవేం ద్రను అనూహ్యంగా రంగంలోకి దింపి విజేతను చేసి మున్సిపల్ పరిపాలనా పగ్గాలు అప్పగించారు. దీంతో రాజకీయ మెలకువలను అవగాహన చేసుకుంటే అభివృద్ధి పనులు పట్టణంలో నిర్వహించుకోవటంపై దృష్టిసారించారు. ఈసందర్భంగా రెండేండ్ల తమ పరిపాలనలో చేసిన పనుల గురించి ఆయన క్షుణ్ణంగా వివరించారు. రూ.27.27 కోట్ల నిధులతో అభివృద్ధి జరిగిందని, ఇది చారిత్రాత్మక అంశమని ఆయన అన్నారు. రాష్ట్రంలోని 111 మున్సిపాల్టీలలో జగ్గయ్యపేటను అగ్రభాగాన నిలిపేందుకు శాయశక్తుల కృషిచేస్తున్నట్లు చెప్పారు. వెంకటకృష్ణప్రసాదు,కౌన్సిల్‌సభ్యులు,పట్టణప్రజల సహకారంతోనే అభివృద్ధి కొనసాగుతోందన్నారు.

# బుర్జ్ ఖలీఫా వద్ద 'యానిమల్' గర్జన



రణబీర్ కపూర్ నటించిన యానిమల్ చిత్రం ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన భవనం బుర్జ్ ఖలీఫా వద్ద అద్భుతం సృష్టించింది. దుబాయ్‌లోని ఐకానిక్ బుర్జ్ ఖలీఫా వద్ద జరిగిన లార్జ్‌దెన్ లైఫ్ గ్రాండ్‌ఈవెంట్‌లో బుర్జ్ ఖలీఫాపై యానిమల్ స్పెషల్ కట్‌ను ప్రదర్శించారు.. రణబీర్ కపూర్, బాబీ డియోల్‌తో పాటు నిర్మాత భూషణ కుమార్ వేదికపై సందడి చేశారు. ఈ అద్భుతాన్ని చూడటానికి పెద్దఎత్తున అభిమానులు తరలివచ్చారు.. సహనిర్మాతలు శివ చనన, ప్రణయ్‌రెడ్డి వంగా కూడ ఈగ్రాండ్ ఈవెంట్‌లో పాల్గొన్నా రు. ఇటీవలే ఈచిత్రం మాన్‌హాటన్ ఐకానిక్ టైమ్స్ స్వేర్‌లో సందడి చేసింది.. అక్కడి డిజిటల్ బిల్‌బోర్డ్‌లపై ప్రదర్శించిన టీజర్ అందరినీ ఆకట్టుకోవటంతో యానిమల్ గ్లోబల్ దృష్టిని ఆకర్షించింది. తాజాగా బుర్జ్ ఖలీఫా ఈవెంట్ యానిమల్ గ్రాండియర్‌కు ప్రతీకగా నిలుస్తూ లార్జన్ దేన్ లైఫ్ నెరేటివ్‌కు సరైన కాన్వాస్‌ను అందించి సినిమా కోసం మరింత ఎక్స యిటింగ్‌గా ఎదురు చూసేలా చేసింది. యానిమల్‌లో రణబీర్‌కపూర్, బాబీ డియోల్, రష్మిక మందన్న, అనిల్‌కపూర్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. భూషణ్ కుమార్ టి.సిరీస్, మురాద్ ఖేతాని సినీ1 స్టూడియోస్, ప్రణయ్‌రెడ్డి వంగా భద్రకాళి పిక్చర్స్, యానిమల్ చిత్రాన్ని నిర్మించాయి.. సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వం వహించారు.. ప్రేక్షకులకు గొప్ప థ్రిల్ రైడ్‌ని అందించే ఈ క్రైమ్ డ్రామా డిసెంబర్ 1న గ్రాండ్‌గా విడుదల కానుంది.

# శరవేగంగా గోపీచంద్, శ్రీనువైట్ల ప్రాజెక్టు....



టాలీవుడ్ మ్యాచో స్టార్ గోపీచంద్ హీరోగా ఇపుడు చిత్రాలుచేస్తున్న సంగతి తెలిసిందే.. ఈచిత్రాల్లో టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు శ్రీను వైట్లతో స్టార్ట్ చేసిన ప్రాజెక్టు కూడా ఒకటి . కొన్నాళ్ల క్రితమే అనౌన్స్‌మెంట్ చేసిన ఈచిత్రంతో శ్రీను వైట్ల చాలా కాలం తర్వాత బౌన్స్ బ్లాక్ ఇవ్వబోతుండగా, గోపీచంద్ కెరీర్‌లో 32వ చిత్రమిది.. తాజా అప్‌డేట్ ఒకటి వచ్చింది. షూటింగ్ ఇపుడు ఫుల్‌స్వింగ్‌లో కంప్లీట్ అవుతోంది.. మేకర్స్ ప్రస్తుతం గోవాలోషూటిగ్ జరుపుతున్నారు. కీలక సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారు. దీంతో ఈసినిమా ఎలాంటి గ్యాప్‌లేకుండా ప్లానింగ్‌ప్రకారం సాగుతోందనితెలిసింది..చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు. చిత్రాల స్టూడియోస్ నిర్మిస్తోంది.



**రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ లీడ్ రోల్స్‌లో తేజ మార్ని తెరకెక్కించిన చిత్రం కోటబొమ్మాళి పిఎస్.. శ్రీకాంత్, వరలక్ష్మిశరత్‌కుమార్ కీలకపాత్రల్లో నటించారు. గీతా ఆర్ట్స్2 బ్యానర్‌పై బన్నీవాస్, విద్యా కొప్పినీడినిర్మించారు. నవంబర్ 24న ఈచిత్రం విడుదల అవుతున్న సందర్భంగా రాహుల్ విజయ్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

## నేను తిరిగి కోలుకునేదాకా 4 నెలలు వెయిట్ చేశారు.

# జిఎ2 పిక్చర్స్ గొప్పతనం అలాంటిది..

మంచి కథ కోసం చూస్తున్న సమయంలో గీతా ఆర్ట్స్ నుంచి కాల్ రావటంతో ఆశ్చర్యపోయాను.గీతా ఆర్ట్స్ ఆఫీసుకు వెళ్లేవరకు కూడ నమ్మకం కలగలేదు. నాలాంటి ఆప్ కమింగ్ యాక్టర్‌కి అవకాశం రావటం అదృష్టంగా భావిస్తా.. నయట్టు చిత్రంలో మంచి పాయింట్ మాత్రమే తీసుకని మిగతాదంతా తెలుగు నేటివిటీకి తగ్గట్టుగా మార్పులు చేశారు. శ్రీకాకుళంలో ఉన్న కోటబొమ్మాళి అనే ఊరిలో ఉన్న పోలీసు స్టేషన్‌లో ఏం జరిగిందనేది మెయిన్‌కాన్సెప్ట్.. కానిస్టేబుల్ రవి పాత్రలో నటించాను.. ఎస్ఐ రామకృష్ణగా శ్రీకాంత్ గారు కన్పిస్తారు.. దేశంలో ఉన్న రాజకీయ పరిస్థితులను ఇందులో చూడొచ్చు.. బయట జరుగుతుంది మాత్రమే చూపించాము.. తేజ మార్ని క్లారిటీ ఉన్న దర్శకుడు. ప్రతి ఒకనకరి నుంచి దిబెస్ట్ రాబట్టు కున్నారు.. స్క్రీన్‌ప్లే రేసీగా, సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌గా ఉంటుంది. చివరి అరగంట చాలా ఎమోషనల్‌గా కూడ ఉంటుంది.. శ్రీకాంత్‌గారు అమేజింగ్ హ్యూమన్ బీయింగ్... ప్రతిఒక్కరితోనూ కలిసిపోతారు.. మళ్లీమళ్లీ ఆయనతో కలిసి పనిచేయాలని అన్పిస్తుంది.. వరలక్ష్మీశరత్‌కుమార్ గారు సెట్‌లో చాలా చిల్‌గా ఉంటారు. ఆమెచలా పెర్ఫా ర్మర్..లింగిడి. లింగిడి పాటకు ఇంత హ్యూజ్ రెస్పాన్స్ వస్తుందని ఊహించలేదు. ఈ పాటవల్లే సినిమాకు మరింత బజ్ వచ్చింది. యూనిక్ పాయింట్‌తో బ్యూటిఫుల్ ఎమోషన్స్ తో రాబోతున్న కోట బొమ్మాళి పిఎస్ చిత్రం ప్రతిఒక్కరికీ నచ్చుతుంది.. ఇక గీతా ఆర్ట్స్‌లో నాన్నగారు అసిస్టెంట్ ఫైటర్‌గా, ఫైట్‌మాస్టర్‌గా వర్క్‌చేశారు . అదే సంస్థలో నేను హీరోగా చేయటం ఆయన హ్యాపీగా ఫీల య్యా రు.. నాకు కూడ ఇది గ్రేట్ ఎక్స్‌పీరియన్స్ లాం టిది. షూటింగ్ మొదలైన వారం రోజులకే నా కాలు ఫ్రాక్చర్ అవటంతో ఈ ప్రాజెక్టు నుంచి నన్ను తప్పిస్తారనుకున్నా..కానీ బన్నీవాస్ గారు విద్యాగారు అలా చేయలేదు.. నేను తిరిగి కోలుకునే వరకు నాలుగు నెలలు వెయిట్ చేయటం వాళ్లగొప్పతనం .ఇలాంటి సంస్థలో సినిమా చేయటం చాలా హెల్తీగా ఉంటుంది.. ఈసినిమా నా కెరీర్‌కు చాలా ప్లస్ అవుతుందని అనుకుం టున్నా... లీడ్‌గానే కాకుండా మంచి పాత్ర దొరికితే ఎలాంటి క్యారెక్టర్ చేయటానికి అయినా సిద్ధంగా ఉన్నా.. ప్రస్తుతం ఆర్యా సంస్థలో ఒక రియాల్టీషో చేస్తున్నా.








## ఇంటర్నెట్‌లో మెరుపులు

వైవిధ్యమైన పాత్రలకు పేరొందిన శ్రుతిహాసన్ ఇటీవల ఒక సంచలన ఫొటోషూట్‌తో ఇంటర్నెట్‌లో ఉరుములు, మెరుపులు కురిపించింది. అందరి దృష్టిని ఆకర్షించింది.. ఆమె ఆన్‌స్క్రీన్ వ్యక్తిత్వానికి మించి, ఆమె ఇటీవల వరుస ఫొటోషూట్లు అసమానమైన ఆకర్షణ, గాంభీర్యాన్ని చాటాయి.. వంపులు తిరిగిన శరీరాకృతిని నొక్కిచెప్పే నల్లటి దుస్తులు ధరించి కాదనలేని మనోజ్ఞతను ప్రదర్శించింది.. ఫుల్‌స్లీవ్స్, క్రాస్ నెగక్‌తో ఆమె ఎంచుకున్న వస్త్రధరణ అధునాతనను తెలియజేసింది. నిండైన పొడవాటిజుట్టు మరింత ఆకర్షణగా నిలిచింది. అందేకాదు ఆమె కెమెరా కోసం చూసిన చూపుల తీవ్రత నిండైన రాజసాన్ని గుర్తుచేసేలా ఉంటూ అభిమానులను ఉక్కిరి బిక్కిరి చేశాయి.

# 'పర్‌ఫ్యూమ్'కు పెద్ద విజయం అందించాలి: చంద్రబోస్

స్మెల్ బేస్డ్ థ్రిల్లింగ్ కాన్సెప్ట్‌తో ఇంత వరకు ఏ సినిమా రాలేదు. అలాంటి ఓ కొత్త కాన్సెప్ట్‌తో పర్‌ఫ్యూమ్ అనే చిత్రం రాబోతోంది.. శ్రీమాన్ మూవీస్ ప్రెజెంట్స్, మిత్ర మూవీ మేకర్స్, ఫరెవర్ ఫ్రెండ్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో చేనాగ్, ప్రాచీ థాకర్ జంటగా నటించారు. జెడి స్వామి దర్శకత్వంలో తెరకెక్కగా, జె.సుధాకర్ , శివ.బి, రాజీవ్‌కుమార్ బి. లావురి శ్రీనివాస్, రాజేంద్ర కనుకుంట్ల, శ్రీధర్ అక్కినేని (అమెరికా) సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అజయ్ సంగీతం అందిస్తునాననరు. ఈచిత్రాన్ని నవంబర్ 24న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు.. ఈసందర్భంగా సినిమ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను తాజాగా నిర్వహించారు.. ఈ క్రమంలో ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్‌ను యూనిట్ ఘనంగా సత్కరించింది.. అసిస్టెంట్ పోలీసు కమిషనర్ ఎస్.విష్ణుమూర్తి, ఐఆర్ఎస్ మురళీ మోహన్, గ్రీన్ హార్స్ కంపెనీ అధినేత ప్రవీణ్‌రెడ్డి, ఆచార్య భట్టు రమేష్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. చంద్రబోస్ మాట్లాడుతూ, నేను ఇప్పటి వరకు 3700 పాటలు రాశానని,



ఈ రోజు నా గురించి , నా మీద పాట రాశారు. పాడారుఅన్నారు. నాకు బహుమతిగా ఈ పాటను ఇచ్చిన టీంకు థాంక్స్ అన్నారు. ఆస్కార్ వచ్చిన ఆ మూమెంట్‌ను మళ్లీ చూడటంతో ఎమోషనల్ అయ్యానని అన్నారు. జెడి ఈసినిమాను అద్భుతంగా తెరకెక్కించారని, నేను రాసిన పాటకు ఎంతో చక్కటి బాణీలను అజయ్ అందించారని అన్నారు.. కెమెరామెన్ అద్భుతంగా తీశారని అన్నారు. ఇందులో ఓ పాటకు కొరియోగ్రఫీ చేసిన నా సతీమణి సుచిత్రకు ఆల్‌దిబెస్ట్ అన్నారు. కార్యక్రమంలో హీరో చేనాగ్ మాట్లాడుతూ,రెండేళ్ల క్రితం జేడీ నాయకు ఈ పర్‌ఫ్యూమ్ ఐడియా చెప్పారన్నారు. చాలా మంది దగ్గరకు వెళ్లామని కానీ కొంత మందికి ఈ కథ అర్థంకాలేదన్నారు. చివరకు ఈ క్యారెక్టర్‌ను నేనేచేశానని అన్నారు. రావూరి శ్రీనివాస్, శివ, సుధాకర్, రాజీవ్, రాజేంద్ర అన్న ఇలా అందరూ నన్ను ముందుకు నడిపారని అన్నారు. కార్యక్రమంలో అవసరాల శ్రీనివాస్, డాక్టర్ జెడి స్వామి, సంగీత దర్శకుడు, బీమ్స్ సిసిరోలియో, హీరోయిన్ ప్రాచీ థాకర్, సంగీత దర్శకుడు అజయ్, కెమరామెన్ మహేష్ తదితరులు మాట్లాడారు.

# ట్రైలర్‌తోనే 'సౌండ్ పార్టీ' రీసౌండ్

ఇటీవల కాలంలో ట్రైలర్, సాంగ్స్ సినిమా సక్సెస్‌ను ముందే చెప్పేస్తున్నాయి. అలాంటి హిట్ సాంగ్స్‌తో ఇప్పటికే టాలీవుడ్‌లో మంచి బజ్ క్రియేట్ చేసి సౌండ్ పార్టీ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. రెండున్న నిముషాల నిడివిగల ఈ ట్రైలర్ మొదటి నుంచి ఎండింగ్ వరకు అదిరిపోయే పంచ్ డైలాగులతో ఆకట్టుకుం టోంది.. ముఖ్యంగా హీరో వీజీ సన్నీ, శివన్నారాయణకు మధ్య వచ్చే డైలాగులు క్రేజీగా ఉంటూ యూత్‌ను ఎట్రాక్ట్ చేస్తున్నాయి. అందుకు మచునతునకే ప్రస్తుతం యూత్ అంతా జియో.. ఓయో మీదే నడుస్తోంది.. అంటూశివన్నారాయణ చెప్పిన డైలాగ్ వీరితోపాటు ఇందులో సప్తగిరి, థర్టీ ఇయర్స్ పృధ్వీ, ఇంకా టాలీవుడ్ కమెడియన్లు కన్పించారు.. మోహిత్ రెహమానికి మ్యూజిక్ అందించారు. ఫుల్ మూన్‌మీడియా ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం1గా రూపొందుతోంది.. వీజే సన్నీ, హ్రితిక శ్రీనివాస్ జంటగా నటించారు. రవి పోలిశెట్టి, మహేంద్ర గజేంద్ర, శ్రీశ్యామ్ గజేంద్ర నిర్మాతలు.. .జయశంకర్ సమర్పిస్తున్నారు. ఈచిత్రానికి సంజయ్‌శేరి దర్శకుడు.. ఈనెల24న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది..



# రజనీకాంత్ 'ముత్తు' రీరిలీజ్ డేట్

ఇపుడంతా 4కె రీరిలీజ్‌ల ట్రెండ్ నడుస్తోంది. అప్పట్లో ప్రేక్షకాదరణ పొందిన సినిమాలను హీరోల పుట్టినరోజులకు, సినిమా యానివర్సరీలకు అభిమానులు రీరిలీజ్ చేస్తూ పెద్దఎత్తున సందడి చేస్తున్నారు. ఈనేపథ్యంలో సూపర్‌స్టార్ రజనీకాంత్ నటించిన ముత్తు సినిమాను మళ్లీ విడుదల చేస్తున్నారు.. ఆయన అభిమానులు డిసెంబర్ 12న ఆయన పుట్టినరోజును పురస్కరించుకుని ముత్తు చిత్రాన్ని డిసెంబర్ 2న గ్రాండ్‌గా విడు దల చేస్తున్నారు. తెలంగాణ, ఆంధ్ర, రాయలసీమ, కర్ణాటక నాలుగు ప్రాంతా ల్లోని వేలాది థియేటర్లలో బ్రహ్మాండంగా ముత్తు చిత్రం విడుదలకు సిద్ధం అయ్యింది... తమిళ తలైవా సూపర్‌స్టార్ రజనీకాంత్ కెరీర్‌లో సూపర్‌హిట్ చిత్రాల్లో ముత్తు మొదటి వరుసలో ఉంటుంది. కెఎస్ రవికుమార్ దర్శకత్వంలో 1995లో విడుదలైన ముత్తులో రజనీకాంత్ సరసన మీనా హీరోయిన్‌గా నటించింది. ఎఆర్ రెహమాన్ సంగీత సారథ్యంలో అద్భుతమైన పాటలు నేటికీ శ్రోతలను,తలైవా అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.. అక్టోబర్ 23, 1995న విడుదలైన ఈ చిత్రం ఆనాడు సూపర్‌హిట్ చిత్రంగా నిలవటమే కాకుండా బాక్సాఫీసు కలెక్షన్లతో పిక్ చేసింది.. తమిళనాడులోని చాలా థియేటర్లలో 176 రోజులు ఆడి అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తింది.. మన దగ్గర సంచలనం సృష్టించిన ముత్తు 1998లో జపనీస్ భాషల్లో విడుదలై సంచలన విజయం అందుకోవటమే కాకుండా దాదాపు 400 మిలియన్ యన్లను రాబట్టింది..దీంతో రజనీకాంత్ జపాన్‌లోకూడ వీరాభిమానులను సంపాదించుకున్నారు ఇక ఈచిత్రం డిసెంబర్ 2న రీరిలీజ్ అవుతుండటంతో ఆయన అభిమానులు పండుగ చేసుకుంటున్నారు.



# 'దిల్'రాజుచే జయం రవి 'సైరన్' టీజర్ రిలీజ్

'జయం' రవి హీరోగా నటిస్తున్న తాజా చిత్రం సైరన్.. హెమ్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై సుజాత విజయ్ కుమార్ ఈచిత్రాన్ని రూపొందిందిస్తున్నారు. అంటోనీ భాగ్యరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. శుక్రవారం ఈసినిమా టీజర్‌ను టాలీవుడ్ సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్ దిల్‌రాజువిడుదల చేవారు. కోలీవుడ్‌లో వరుస విజయాలతో సెన్సేషన్‌క్రియేట్ చేస్తున్న జయం రవి మరోసారి సైరన్ వంటి డిఫరెంట్ చిత్రంతో రాబోతున్నారు. ఆయన ఇందులో సరికొత్తగా తొలిసారి సాల్ట్ అండ్ పెప్పర్ లుక్‌లోకన్పించనున్నారు. సైరన్‌సినిమాపై అనౌన్స్‌మెంట్ రోజు నుంచి అంచనాలు పెరుగుతున్నాయి.. సైరన్‌తో వెళ్లే అంబులెన్న, జయం రవి సాల్ట్ అండ్ పెప్పర్ లుక్‌లో ఖైదీగా కన్పించటం క్యూరియాసిటీని పెంచాయి.. పెరోల్‌పై జయం రవి జైలు నుంచి బయటకు వచ్చే సీన్ ద్వారా హీరో క్యారెక్టర్‌ను రివీల్ చేశారు మేకర్స్.. ప్రధానంగా రెండు పాత్రల మధ్య నడిచే



కథనుచూపించారు. ఖైదీ పాత్రలో జయం రవి నటిస్తున్నారు. పోలీసు ఇన్‌స్పెక్టర్ పాత్రలోకీర్తి సురేష్ నటిస్తున్నారు. సినిమాలోడ్రామా, ట్విస్టులు చూస్తుంటే అంచనాలు మరింత పెరుగుతున్నాయి.. ప్రముఖరైటర్ భాగ్యరాజ్ సైరన్‌చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఫ్యామిలీ ఎమోషన్స్, యాక్షన్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ కాంబినేషన్‌లో ఈచిత్రాన్ని భారీ బడ్జెట్‌తో రూపొందిస్తు న్నారు. జయం రవి తన కెరీర్‌లో ఇప్పటి వరకు చేయని విధంగా రెండు డిఫరెంట్ షేడ్స్‌తో మెప్పించబోతున్నారు. అలాగే జయం రవి సరసన కీర్తిసురేష్ తొలిసారిగా నటించారు. యోగిబాబు తనదైన కామెడీ పంచులతో నవ్వించటానికి సిద్ధమవుతున్నారు.. విలక్షణ నటుడు, దర్శకుడు సముద్రఖని ఇందులో కీలకపాత్రలో నటిస్తున్నారు. పోస్ట్‌ప్రొడక్షన్ పనులు ముగింపుదశకు చేరుకున్నాయి.. త్వరలోనే సినిమా ట్రైలర్, ఆడియో, మూవీ రిలీజన డేట్‌కు సంబంధించిన వివరాలను మేకర్స్ తెలియ జేయనున్నారు.

# సత్యదేవ్ మూవీ 'జీబ్రా' షూటింగ్ కంప్లీట్

టాలెంటెడ్ హీరో సత్యదేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ హీరోలుగా ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యూనిక్ క్రైమ్ యాక్షన్‌ఎంటర్‌టైనర్ జీబ్రా... పద్మజ ఫిలింస్ ప్రై.లి , ఓల్డ్ టౌన్‌పిక్చర్స్ పతాకాలపై ఎస్ఎన్‌రెడ్డి, ఎస్.పద్మజ, బాలసుందరం, దినేష్ సుందరం నిర్మిసునతన్న ఈచిత్రంలోప్రియా భవానీ శంకర్. జెన్నిఫసర్ పిసినాటో హీరోయిన్లుగా నటిస్తున్నారు.. ప్రముఖ నటులు సత్యరాజ్, సునీల్, గరుడ రామ్, రామరాజు ఇతరకీలకపాత్రల్లో నటిస్తున్నారు.. ఇదివవరకు ఎన్నడూ చూడని అర్థికనేరాల నేపథ్యంలో యదార్థ సంఘటనల



స్ఫూర్తితో రూపొందు తున్న ఈచిత్రం తాజాగా షూటింగ్ పూర్తిచేసుకుంది.. ఈసందర్భంగా సత్యదేవ్, డాలీ ధనంజయ తోపాటు యూనిట్ కేక్ కట్‌చేసి వ్రాప్‌అప్ పార్టీని సెలబ్రేట్ చేసుకున్నారు. ఇప్పటికే ఈ చిత్రం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు కూడ శరవేగంగా జరుగుతున్నాయి. ఈచిత్రానికి ప్రముఖ సాంకేతిక నిపుణు లు పనిచేస్తున్నారు. రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. శ్రీలక్ష్మి సహనిర్మాతగా వ్యవహరిస్తు న్నారు. తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ, హిందీభాషల్లో పాన్‌ఇంఇయా గా విడుదల కానుంది..









## కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు, ఆదాయం రూ.28 లక్షలు

## : ఈవో సత్యనారాయణ రాజు

**ఆత్రేయపురం, నవంబర్ 18 ప్రభాత వార్త**

కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి శనివారం పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. ఈ స్వామివారికి రూ.28 లక్షల 13 వేల 379 రూపాయలు కు పైగాఆదాయం లభించినట్లు ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణరాజు వెల్లడించారు. తెల్లవారుజాము నుంచి భక్తులు వివిధ మార్గాల ద్వారా కాలినడకన సైతం సుదూర ప్రాంతాల నుంచి వాడపల్లి గ్రామానికి చేరుకొని గౌతమీ గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి క్యూలైన్లో నిలబడి స్వామిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. స్వామిని ఏడు రోజులు, ఏడు వారాలు దర్శించడం వల్ల ఏడేడు జన్మల పుణ్యఫలం లభిస్తుందని భక్తుల విశ్వాసం. ఈ సందర్భంగా ఆలయంలో భక్తుల సౌకర్యార్థం ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, పర్యవేక్షకులురాపాక శ్రీనివాస్,సిబ్బంది నారాయణ, రామానుజన్, ఆలయ కమిటీ సభ్యులు పి సురేష్ రాజు, మెర్ల వెంకటేశ్వరరావు, రొట్టె రాజేశ్వరి రాజబాబు, మన్యం భాను, కె శారదాంబ శ్రీనివాస్, ఏపుగంటి కనకారావు, శనగన సత్యనారాయణ, వాడపల్లి వెంకట సత్య సాయి, ఆలయ అర్చకులు వేద పండితుల బృందం సభ్యులు, సేవా కార్యకర్తలు వసతుల కల్పనకు, తీర్థప్రసాదాల పంపిణీకి సహకరించారు. అలాగే ఆత్రేయపురం ఎస్సై బి వై కిరణ్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది వాడపల్లి గ్రామంలో ట్రాఫిక్ ను నియంత్రించి, ఆలయం ఆవరణలో శాంతి భద్రతల అదుపునకు కృషి చేశారు.

## కాకినాడ రూరల్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గా నియమితులైన పితాని లీలావతి

**కాకినాడ రూరల్, నవంబర్ 18(ప్రభాతవార్త):**



భారతీయ జనతా పార్టీ కాకినాడ రూరల్ నియోజకవర్గం కన్వీనర్ గా పితాని లీలావతి , కో కన్వీనర్ గా ఘంటసాల గోవింద్ నియమితు లయ్యారు. ఈ సందర్భంగా పితాని లీలావతి మాట్లాడుతూ నన్ను కన్వీనర్ గా నియమించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి కు కాకినాడ జిల్లా బిజెపి నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. నాకు ఇచ్చిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ నియోజకవర్గ సమస్యలపై పోరాడుతూ, పార్టీని మరింత బలోపేతం చేసి ముందుకు తీసుకు వెళ్తానని అన్నారు . లీలావతి నియామకం పట్ల జిల్లా అధ్యక్షులు చిలుకూరి రాంకుమార్ , జిల్లా ప్రధాన కార్యదర్శి రంబాల వెంకటేశ్వరరావు, కవికొండల భీమశంకర్ అనపర్తి వెంకటేష్ నండూరి సత్తిబాబు రెడ్డి రమనేశ్వర్ తదితర బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రపంచ బ్లాక్ అండ్ వైట్ ఫోటో కేటగిరీలో ప్రథమ బహుమతి సాధించిన రవికాంత్.

**మామిడికుదురు.నవంబర్18 ప్రభాతవార్త.**

దుబాయ్ దేశంలో నిర్వహించిన అంతర్జాతీయ ఫోటో గ్రఫీ పోటీల్లో మామిడికుదురు మండలం మొగలికుదురు గ్రామానికి చెందిన కూర్మా రవికాంత్ ప్రథమ బహుమతి సాధించినట్టు తండ్రి సత్యానందం తెలిపారు.ఈ పోటీల్లోప్రపంచ వ్యాప్తంగా అనేక మంది పాల్గొనగా భాతదేశం తరపున రవికాంత్ విజేతగా నిలిచాడన్నారు.కంప్యూటర్ ఆన్ లైన్ లో పోటీలు జరిగాయని, దీనిలో రవికాంత్ మొదటి స్థానం సాధించినట్టు,బహుమతి తీసుకోవడానికి దుబాయ్ రావాలని ఆహ్వానం రావడంతో రవికాంత్ అక్కడికి వెళ్ళి అక్కడ నవంబర్ 16వ.తేదీన జరిగిన కార్యక్రమంలో పాల్గొని హమదాన్ బిన్ మొహమ్మద్ బిన్ రషీద్ ఆల్ మక్టూమ్ అంతర్జాతీయ ఫోటోగ్రఫీ అవార్డుతో పాటు రూ.12.50 లక్షల ప్రైజ్ మనీ అందుకున్నాడన్నారు. అంతర్జాతీయ స్థాయిలో అవార్డు అందుకున్న రవికాంత్ ను పలువురు స్నేహితులు, బంధువులు, గ్రామస్తులు, ఫోటోగ్రాఫర్ లు అభినందించారు.





# సచివాలయ ఉద్యోగి, వాలంటీర్ కలిసే

# కుల గణన చెయ్యాలి

## జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్

**ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

సమగ్ర కుల గణన ప్రక్రియ ద్వారా సమగ్ర సమాచార సేకరణ చేపట్టి ఆయా వర్గాలకు ప్రజలకు మరింత మెరుగైన పరిపాలన అందించే ప్రక్రియలో సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్ లు కీలకమైన విధులను నిర్వర్తించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో "కులగణన 2023" సర్వే పై మాస్టర్ శిక్షకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ , కుల గణన లో భాగంగా కుటుంబ సభ్యులు ప్రాథమిక సమాచారంలో జిల్లా మండలం గ్రామం వివరాలు, గృహ ద్వితీయ వివరాలలో కుటుంబ పెద్ద, ఇంటి చిరునామా , గృహ వివరాలు, ఎంతమంది తదితర అంశాలను, కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. తదుపరి గృహ ద్వితీయ వివరాలలో భాగంగా కుటుంబ పెద్ద, ఇంటి చిరునామా , గృహ వివరాలు, ఎంతమంది తదితర అంశాలను, కుటుంబ సభ్యుల వివరాలు ఈ కేవైసి కి లోబడి నమోదు చెయ్యాలని స్పష్టం చేశారు. ఇంటింటి సర్వే ప్రక్రియలో సచివాలయ ఉద్యోగి - వాలంటీర్ కలిసే కుల గణన చెయ్యాలని, ఖచ్చితంగా మార్గదర్శకాలు అనుసరించ చాలని తేజ్ భరత్ పేర్కొన్నారు. మాస్టర్ శిక్షకులు గా సర్వే ప్రక్రియ విధానం, సాంకేతిక అంశాలపై అవగాహన కలిగి ఉండడం, సందేహాలు నివృత్తి చేసుకుని, మండల, సచివాలయ సు సిబ్బందికి శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. జిల్లా స్థాయిలో టెక్నికల్ నోడల్ అధికారి, సహాయ అధికారిని నియమించడం జరిగిందని ఎప్పటికప్పుడు సాంకేతిక సమస్యలను అధిగమించేందుకు సహాయం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. యాప్ ద్వారా డేటా ఎంట్రీ పై సందేహాలను నివృత్తి చేసుకోవాలి అని అన్నారు. కులగణన ఏ ఏ వర్గాలు ఎంత మంది ఉన్నారో తెలుసుకోవడం కోసం మాత్రమే చేపట్టడం జరుగుతోందని తెలిపారు. సెక్రెటరీస్ లను క్లస్టర్ వారీగా వాలంటీర్ కి అనుసంధానం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, తహశీల్దార్ , ఎంపిడివో వంటి మండల స్థాయి అధికారులు, డివిజన్ జిల్లా అధికారులను ఉపయోగించి వాలంటీర్ అప్లికేషన్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా కుల సర్వేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి వ్యక్తి పేరు, వయసు, లింగం, భూమి(వ్యవసాయ-వ్యవసాయేతర), ఇంట్లోని పశువులు, వృత్తి, అన్నిరకాలుగా వచ్చే ఆదాయం, కులం, ఉపకులం, మతం, విద్యార్హత, నివాసం ఉండే ఇల్లు, మంచినీటి సదుపాయం, టాయిలెట్లు, గ్యాస్ ఉందా లేదా అనే వివరాలు సేకరించాల్సి ఉంటుం దన్నారు.రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టుగా ఐదు జిల్లాల్లో 5 గ్రామాల పరిధిలో కులగణన ప్రస్తుతం నిర్వహిస్తున్నామని రాష్ట్ర గ్రామ వార్డు సచివాలయ సాంకేతిక పరిపాలన అధికారి రత్న కిషోర్ తెలిపారు. ప్రతి డివిజన్, మండల అధికారులు కుల గణన కి చెందిన ఖచ్చితంగా 200 ఇళ్లను సందర్శించాలి అని స్పష్టం చేశారు. ఆయా మండలంలో సర్వే పూర్తి అయిన ఇండ్ల వివరాలు క్షేత్ర స్థాయి అధికారి లాగిన్ కి అనుసంధానం చేయడం ద్వారా డ్రాప్ డౌన్ వాటి వివరాలు ఉంటాయని, ఏ ఏ గృహాన్ని సందర్శించాలో ఎంపిక చేసుకుని, తనిఖీ చెయ్యాల్సి ఉంటుంద న్నారు. బయోమెట్రిక్, ఐరిష్, ఫేస్ గుర్తింపు, ఓ టి పి ద్వారా గృహాల సందర్శన సర్వే పూర్తి చెయ్యాల్సి ఉంటుందని అదేశించారు. ఈ సందర్భంగా యాప్ ద్వారా రూపొందించిన డేటా లో కుటుంబ సభ్యుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయ్యల్సి ఉంటుందని అన్నారు. కేవలం కులగణన ఏ ఏ వర్గాలు ఎంత మంది ఉన్నారో తెలుసుకోవడం కోసం మాత్రమే చేపట్టడం జరుగుతుంది. సర్వే సెక్రెటరీలను క్లస్టర్ వారీగా వాలంటీర్ కి అనుసంధానం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇరువురిని కలిపి ఈ కేవైసి ద్వారా సర్వే నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. వాలంటీర్ పూర్తి సర్వే ప్రారంభం నుండి చివరి వరకు ఒకే మొబైల్ పరికరాన్ని తప్పనిసరిగా ఉపయోగించాలని పేర్కొన్నారు. సర్వే పూర్తి కావడానికి కుటుంబ సభ్యులందరి %వఖ్జ% తప్పనిసరి, 8 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు వివరాలు, ఎవరైనా కుటుంబ సభ్యుడు చనిపోయినట్లు గుర్తిస్తే కుటుంబ సభ్యులలో ఒకరి ఈ కేవైసి తప్పనిసరి అని అన్నారు. ఒకే సభ్యుడు ఉన్న గృహంలో లేదా మొత్తం కుటుంబం చనిపోయి నట్లయితే, సర్వే నిర్ధారణ కోసం ఈ కేవైసి సెక్రటేరియట్ ఉద్యోగి తప్పనిసరి అని తెలిపారు. వాలంటీర్ మరియు సెక్రటేరియట్ ఉద్యోగుల కోసం, బయోమెట్రిక్ ఐరిష్ ఫేషియల్ గుర్తింపు పరికరాలు అందించడం జరిగిందన్నారు. మొబైల్ అప్లికేషన్లో స్క్రీన్‌షాట్‌లు వీడియో రికార్డింగ్‌లు అనుమతించబడవని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, చీఫ్ ప్లానింగ్ అధికారి ఏ. ముఖ లింగం , సాంకేతిక పరిపాలన అధికారి రత్న కిషోర్ , కేకే ఆర్సి ఎస్ డి టి కృష్ణ నాయక్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ఎమ్. భాను ప్రకాష్ , తహశీల్దార్లు, ఎంపీడీఓ లు , గణాంక అధికారులు, సచివాలయ. సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.




## దొమ్మేరులో మహేంద్ర కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి

**ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామంలో దళిత యువకుడు మహేంద్ర కుటుంబాన్ని రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు డి పురందేశ్వరి శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహేంద్ర మృతి పట్ల అతని కుటుంబ సభ్యులకు ఎన్నో అనుమానాలు ఉన్నాయని వాటిని తీర్చవలసిన బాధ్యత ప్రభుత్వం పైన పోలీసుల పైన ఉందని అన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి జగన్ మాట్లాడితే నా ఎస్సీలు నా బీసీలు నా మైనార్టీలు అని చెప్పుకునే అతను ఆధ్వర్యంలో ప్రభుత్వం అతను పార్టీకే చెందిన యువకుడు మృతిచెందితే ఈ పాలన ఎలా నడుస్తుందో తెలుసుకోవచ్చా అన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించి నిజానిజాలను బయటికి తీసి దోషులపై కేసులు నమోదు చేసి కట్టినచర్యలు తీసుకోవాలని కోరారు. అంతేకాకుండా హైకోర్టు సిటింగ్ జడ్జితో విచారణ చేయించి బాధ్యత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జాతీయ ఎస్సీ కమిషనకు ఫిర్యాదు చేస్తామని ఈమె వెంట రాజమండ్రి పార్లమెంటరీ బిజెపి అధ్యక్షులు పరిమిరాదా, మున్సిపల్ బిజెపి నాయకుడు ప్రముఖ న్యాయవాది పిల్లలమర్రి మురళీకృష్ణ ఇతర బిజెపి నాయకులు పాల్గొన్నారు.




## ఖనిజ సంపదను అక్రమంగా దోచుకుంటున్న సీఎం జగన్

### -బీజేపీ చీఫ్ పురందేశ్వరి

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో నవంబర్ 18 (ప్రభాతవార్త):**

ఉభయ గోదావరి జల్లాల్లో సహజ సిద్దంగా లభిస్తున్న ఖనిజ సంపదను సీఎం జగన్మోహన్ రెడ్డి అక్రమంగా దోచుకుపోతున్నాడని ఏపీ బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి దుయ్యబట్టారు. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి రూరల్ బుర్రి లంక ఇసుక ర్యాంప్ లో ఉభయగోదావరి జిల్లాల జనసేన పార్టీ అధ్యక్షుడు కందుల దుర్గేష్, స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ ర్యాంపులో అవినీతి భారీగా జరుగుతున్నట్లు ఆరోపించారు. ఎక్కడా డిజిటల్ పేమెంట్లు లేవని పేర్కొన్నారు. ఇచ్చే బిల్లులో రాష్ట్ర ప్రభుత్వం పేరు లేదని గుర్తించామన్నారు. స్థానిక రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ వారికి దారి లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. ఇసుక ర్యాంపు నిర్వాహకులకు అధికార యంత్రాంగం సహకరిస్తున్నారని ఆమె అన్నారు. ఈ ఇసుక ర్యాంప్ వల్ల స్థానికులకు ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు.సహజ సిద్ధంగా లభిస్తున్న ఇసుకకు రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ సృష్టించి పేదలకు అందుబాటులో లేకుండా చేస్తుందని ఆరోపించారు.దీనివల్ల జగన్ రెడ్డికి వేల కోట్లు అక్రమార్జన వస్తుందని విమర్శించారు. ఇలా చేయటం వలన నిర్మాణరంగంపై భారం పడి లక్షలాది మంది ఉపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కనీసం పర్యావరణ నిబంధనలు ఎక్కడ పాటించటం లేదని దుయ్యబట్టారు. నిబంధనల ప్రకారం ఇసుక తవ్వకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం గోదావరిలోకి వెళ్లి బుర్రిలంక ఇసుక ర్యాంపులో తవ్వకాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట బిజెపి, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అండర్ 14 బాలుర కోకో పోటీలు

**యానం నవంబర్ 18, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం స్థానిక మహాత్మా గాంధీ గవర్నమెంట్ బాయ్స్ హై స్కూల్ క్రీడా ప్రాంగణంలో రెండవ రోజు జరిగిన అండర్ 14 బాలుర కోకో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో ఫైనల్స్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉన్నత పాఠశాల ఫరంపేట మరియు రాజీవ్ గాంధీ గవర్నమెంట్ ఇంగ్లీష్ మీడియం తలపడ్డాయి. ఈ పోటీలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం సాధించగా,రాజీవ్ గాంధీ గవర్నమెంట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ద్వితీయ స్థానం సాధించింది. విజేతలను విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్,ఏడిపిసి కమిడీ ప్రభాకర్ రావు అభినందించారు. ఈ పోటీలలో జోనల్ గేమ్స్ కన్వీనర్ పాలికి శివ ప్రకాష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పాము సత్యనారాయణ మరియు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పాఠశాలల అభివృద్ధే జగనన్న ధ్యేయం...ఎమ్మెల్యే కొండేటి.

**మామిడికుదురు. నవంబర్18 ప్రభాతవార్త.**

పాఠశాలలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ధ్యేయమని పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పేర్కొన్నారు. జగనన్న గోరుముద్ద పథకం ద్వారా మంజూరైన వంట పాత్రలను ఇంప్లిమెంటింగ్ ఏజన్సీ నిర్వాహకులకు ఎమ్మెల్యే శనివారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అష్టకష్టాలు పడి చదువు కొనేవారని కానీ ప్రస్తుతం పాఠశాలల రూపు రేఖలు నాడు నేడు పథకం ద్వారా జగన్ ప్రభుత్వం మార్చేసిందన్నారు. ఈకార్యక్రమంలో జడ్పిటీసీ కశిరెడ్డి అంజిబాబు,సర్పంచ్ జాలెం రమణ కుమారి,ఉప-సర్పంచ్ అన్వర్ తాహెర్ హుస్సేన్,కోఆప్షన్ సభ్యుడు నూరైన్ అబ్బాస్,దేవస్థానం చైర్మన్ చిట్టూరి రామకృష్ణ,తాడి రామకృష్ణ,యు.వి.వి.సత్యనారాయణ, జాలెం కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.




# సమన్యాయం టిడిపికే సాధ్యం..

## పుల్లేటికుర్రులో బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారెంటీ..

**అంబాజీపేట, నవంబర్ 18 ప్రభాతవార్త..**

రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సమన్యాయం టిడిపితోనే సాధ్యమని, టిడిపిని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రజలు సహకరించాలని క్లస్టర్-9 ఇన్చార్జి దాసరి వీర వెంకట సత్యనారాయణ కోరారు. పుల్లేటికుర్రు కస్టర్-9 పరిధిలోని 143 బూత్ లో భవిష్యత్ గ్యారెంటీ బాబు షూరిటీ కార్యక్రమాన్ని ప్రతి ఇంటింటికి తిరగి శనివారం ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జల్లి బాలరాజు,గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులు పబ్బినీడి రాంబాబు,దొమ్మేటి సురేష్, బూత్ కన్వీనర్, దొమ్మేటి ప్రభాకరరావు,ఐటీడీపి బట్టు బంగారం, నేదునూరి బాబులు,వాసంశెట్టి అప్పారావు, పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. అలాగే ఇరుసుమండ సూర్య నగర్ లో భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆకుల సూరిబాబు, నేదునూరి వెంకటరమణబాబు తదితరులు పాల్గొన్నారు.




కాకినాడ నగరపాలక సంస్థ

ఆర్.ఓ.సి.నెం.6801/2023-జి-1

## బహిరంగ ప్రకటన

ఇందమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, కాకినాడ నగరపాలక సంస్థ పరిధి, డైరీఫార్మ్, బీచ్‌రోడ్ ప్రాంతము నందు టౌన్ సర్వే నెం.1989/1-A కాకినాడ నందు ఏ.4.66 సెంట్లు స్థలమును ప్రజా ప్రయోజనం నిమిత్తము డ్రై వేస్ట్ ప్లాంట్ మరియు Sewerage Treatment Plant స్థాపించుటకు స్థలం సేకరించుటకు నిశ్చయించి స్థల యజమానిని సంప్రదించగా సదరు యజమాని శ్రీ రెమెళ్ళ వెంకట రాయణం మరియు ఇతరులు, కాకినాడ వారు పై స్థలమును ప్రజా ప్రయోజనము నిమిత్తము ఇచ్చుటకు అంగీకరించి, దానికి ప్రత్యామ్నాయముగా ప్రస్తుతము అమలులో ఉన్న ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము TDR జారీ చేయు షరతుపై అంగీకరించి వారి యొక్క సమ్మతిని వ్రాతపూర్వకంగా సమర్పించియున్నారు.

ఇందుపై ప్రస్తుతము అమలులో ఉన్న ప్రభుత్వర్వులు G.O. Ms. No.119 MA&UD, Dept. dt.28-03-2017 మరియు తదుపరి ఉత్తర్వులు G.O. Ms. No.180, MA&UD Dept., dt.01-10-2020 ననుసరించి డ్రైవేస్ట్ ప్లాంట్ మరియు Sewerage Treatment Plant స్థాపించుటకు కావలసిన స్థలమును స్వాధీనపరచుకొని Transferable Development Right Certificate (TDRC) జారీచేయుటకు అవకాశము కల్పించబడినది. మరియు సదరు Trasnferable Development Right Certificate జారీ చేయుటకు ప్రభుత్వము వారు మెమో నెం.2250050/M2/2023, MA&UD, Dept. dt.30-10-2023 నందు TDR పరిశీలన కమిటీని నియమించి యున్నారు. అందుపై సదరు కమిటీ ది.18-11-2023వ తేదీన సమావేశమై సదరు దరఖాస్తులను సవివరముగా పరిశీలించి ఈ క్రింది తెలుపబడిన దరఖాస్తుదారులకు Trasnferable Development Right Certificate జారీ చేయుటకు సిఫార్సు చేయుచు ముందుగా కౌన్సిల్ వారి అనుమతితో సదరు TDR జారీ చేయుటకు ప్రభుత్వము వారి అనుమతి పొందవలెనని సూచించియున్నారు.

సదరు స్థలము యొక్క వివరములు ఈ దిగువ పట్టిక నందు పేర్కొనడమైనది.

| Sl. No. | Name of the Applicant | Location of the site affected | Survey Numbers | Extent affected to road widening as per Master Plan/Area Development Plan in Sq.m. | Particulars of Road/ Land | Application Date | Urban /Rural | Remarks |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Remella Venkata Rayanam and 5 others | D.No. 16-22-30, Dairy Farm, Beach Road | 1989/ 1A4B | Ac.4.66 cents | Public purpose | | Urban | Since there is no Municipal/ Government land in the particular locality to establish the Garbage Transfer Station, the private land to an extent Ac.4.66 cents available with consent of land owner may be procured through TDR, with prior permission of Government |

పైన తెలిపిన ప్రతిపాదన విషయమై ఎవరికైనా అభ్యంతరములు ఉన్నయెడల ఈ ప్రకటన తేదీ నుండి 15 రోజులలోగా ఈ క్రింది సంతకముదారునకు లిఖిత పూర్వకముగా తెలిపవలసినదిగా కోరడమైనది.

**కమీషనర్, కాకినాడ నగరపాలక సంస్థ**


# నూరుశాతం మేనిఫెస్టోను అమలు చేసిన పార్టీ వైసీపీ- ఎమ్మెల్యే జక్కంపూడి.

**సీతానగరం నవంబర్ 18 ప్రభాతవార్త.**

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నూరుశాతం అమలుచేసిన పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని రాజానగరం శాసనసభ్యులు, జిల్లా వైసీపీ అధ్యక్షులు జక్కంపూడి రాజా అన్నారు. శనివారం మండలంలో ఇనగంటివారి పేట గ్రామంలో గ్రామ సచివాలయాన్ని, రైతు భరోసా కేంద్రాన్ని, వైఎస్సార్ హెల్త్ క్లినిక్, షాదీఖానా శంఖుస్థాపన, ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ సత్యం శ్రీరాంమూర్తి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమం అభివృద్ధి రెండూ అందిస్తూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టో ఒక భగవద్గీత, ఖురాన్, బైబిల్ గా భావించి ప్రతీ హామీని అమలుచేసామని అన్నారు. నియోజకవర్గంలో 2000కోట్ల రూపాయలు వివిధ రూపాల్లో ప్రజలకు అందించామని అన్నారు. రైతులకు పుష్కలంగా నీరు అందిస్తూ రైతాంగానికి అండగా ఉన్నామని, రాష్ట్రంలో 31లక్షల మందికి ఇళ్ల పట్టాలు అందించిన ఘనత తమ పార్టీదని అన్నారు. అధికారంలో ఉండి ఇంటింటికి వెళ్లి సమస్యలు పరిష్కరిస్తూ ప్రజల బాగోగులు చూసుకుంటూన్న ప్రభుత్వం తమ ప్రభుత్వం అని వందల ఎకరాలు కోసం కొనుగోలు చేస్తే ఎక్కడ ఒక సమస్య కూడా రాలేదని పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకంలో రైతులకు అన్యాయం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం 650 పైగా హామీలు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని అన్నారు. నాలుగు దశాబ్దల కాలంగా అమ్మ కుటుంబం రాజకీయాలలో ఉందని ప్రజా అభిమానాన్ని చూడడం కోసం నాన్నగారి ఆశయాల సాధన కోసం మాత్రమే రాజకీయాలలో ఉన్నామని అన్నారు. రాబోయే రోజులలో తిరిగి తమ ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం



ద్వారా సంక్షేమం అభివృద్ధి మరింతగా ప్రజలకు చేరువవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుగ్రాల జ్యోత్స్న, జడ్పిటిసి చల్లమల్ల సుజిరాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా వక్తృత్వ పోటీలు.

**మామిడికుదురు.నవంబర్18 ప్రభాతవార్త.**

మామిడికుదురు శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం ఐదవ రోజు విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. గ్రంథాలయాల వల్ల ప్రయోజనాలు,ప్రస్తుతం గ్రంథాలయాల ద్వారా అందుతున్న సేవలు అనే అంశంపై పోటీలు జరిగాయి. విజేతలకు వారోత్సవాల ముగింపు సభలో బహుమతులు అందిస్తామని గ్రంథాలయ నిర్వాహకుడు కె.సూర్యనారాయణ,బీడీసీ యెరు బండి కన్నబాబు తెలిపారు.

# మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ.

**మామిడికుదురు.నవంబర్18 ప్రభాతవార్త.**

మండలం లోని ఈదరాడ గ్రామంలో కూల్ డ్రింకు కని వచ్చి మహిళ మెడలోని బంగారు గొలుసు అపహరించుకుని పోయిన సంఘటన గురువారం రాత్రి జరిగింది. బాధితురాలు కోన శేషారత్నం చెప్పిన వివరాల ప్రకారం గురువారం రాత్రి సుమారు ఎనిమిది గంటల సమయంలో ఇద్దరు వ్యక్తులు మంకీ క్యాప్ లు ధరించి శేషారత్నం కూల్ డ్రింక్ షాపు వద్దకు వచ్చారు.ఒక వ్యక్తి బైక్ దిగి వచ్చి రూ.20 ల కూల్ డ్రింక్ తీసుకుని రూ.50 లు ఇచ్చాడు.చిల్లర ఇస్తున్న సమయంలోఆమె మెడలో ఉన్న లాకెట్ తో సహా ఆరు కాసుల బంగారు గోలుసును లాక్కొని మోటార్ సైకిల్ పై ఇద్దరు వ్యక్తులు పరారయ్యారు.చోరీకి గురైన బంగారం విలువ మూడు లక్షలు ఉంటుందని ఆమె వాపోయారు. శేషారత్నం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని నగరం హెచ్.సి.పి.శ్రీదేవి శనివారం తెలిపారు.సంఘటనా స్థలాన్ని పి.గన్నవరం సి.ఐ.డి.ప్రశాంత్ కుమార్ పరిశీలించారు. సి.సి.కెమెరాల ఫుటేజీ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మహాశక్తి యాగంలో కోటి దీపార్చన తో భగలాముఖి హెూమం

## :3,33,333 దీపాలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మాతృమూర్తులు

**కాకినాడ రూరల్,నవంబర్ 18(ప్రభాతవార్త):**

కాకినాడ శ్రీపీఠంలో స్వామి పరిపూర్ణానంద నేతృత్వంలో నిర్వహిస్తున్న మహాయాగం లో భగలాముఖి అమ్మవారి కుంకుమార్చనలో అధిక సంఖ్యలో మాతృమూర్తులు పాల్గొన్నారు. చంద్రశేఖర్ స్వామీజీ వారి దివ్య సందేశాన్ని భక్తులు భక్తితో ఆలకించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శోభారాజు ఆధ్వర్యంలో సాయంత్రం నిర్వహించిన కర్ణాటక సంగీతం , నృత్యం భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నవి. కోటి దీపార్చనలో 3,33,333 దీపాలను వెలిగించి భగలాముఖి హెూమంలో మహిళా మూర్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి పరిపూర్ణానంద అనుగ్రహభాషణ చేస్తూ కార్తీక మాసం యొక్క విశిష్టతను భక్తులకు వివరించారు. జాతక చక్రంలో 8వ స్థానం మృత్యుస్తానం అని, మరణం అష్టమ స్థానంలో రహస్యంగా ఉంటుందని ,అది ఎప్పుడు బయట పడుతుందో ఎవరికీ తెలియదని మృత్యువును జయించిన పరమశివుడిని కార్తీకమాసంలో ఆరాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు భగలాముఖి మాత హెూమాం లో పాల్గొన్నారు.



# వైసీపీ పాలనలో గుంతలూరుగా మారిన బిళ్లకుర్రు

## - టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు

**కొత్తపేట నవంబర్ 18 (ప్రభాత వార్త)**

వైసీపీ ప్రభుత్వ నాలుగున్నర యేళ్ల పాలనలో బిళ్లకుర్రు గ్రామాన్ని గుంతలూరుగా మార్చారని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట మండలం బిళ్లకుర్రు గ్రామంలో శనివారం ఆయన పార్టీ శ్రేణులతో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ, రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి టీడీపీ అధికారంలోకి వచ్చాకా అమలు చేయబోయే పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేసారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం వచ్చాకా బిళ్లకుర్రు గ్రామంలో అభివృద్ధి కరువైందన్నారు. రోడ్లు అధ్వానంగా మారడంతో గ్రామస్తులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే బిళ్లకుర్రు గ్రామంపై ప్రత్యేక దృష్టి సారించి రోడ్లను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యతని అయితే అవి కల్పించడంలో ఈ వైసీపీ ప్రభుత్వం విఫలమైందని సత్యానందరావు ఆరోపించారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగల సత్తా ఉన్న ఏకైక పార్టీ తెలుగుదేశంపార్టీ అని, అలాంటి భరోసా కల్పించే మన ప్రభుత్వాన్ని మళళు అధికారంలోకి తెచ్చుకోవాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించగల సత్తా ఉన్న నాయకుడు చంద్రబాబు అని, ఆయనను ముఖ్యమంత్రిని చేసుకోవాలని, కొత్తపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, టీడీపీ అభిమానులు పాల్గొన్నారు.



# పోలవరం కాలువ లో మృత దేహం లభ్యం

**జగ్గంపేట నవంబర్ 18 ప్రభాతవార్త.**

మండల కేంద్రమైన జగ్గంపేట పోలవరం కాలువ లో శనివారం మృత దేహం లభ్యమైంది. స్థానిక సిఐ లక్ష్మణ రావు తెలిపిన ప్రకారం జగ్గంపేట లో శెట్టి బలిజ పేట కు చెందిన కొప్పు పూర్ణ చంద్ర రావు ( 63) అను వ్యక్తి శనివారం బహిర్భూమికి కాలువ కు వెళ్ళగా ప్రమాదవ శాత్తు కాలి జారీ కాలువ లో పడిపోయాడు అని విషయం తెలుసుకుని సంఘట స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకి తీసి పోస్ట్ మార్టం నిమిత్తం పెద్దాపురం ప్రభుత్వాసుపత్రి కి తరలించారని ఆయన తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు



# అభివృద్ధి సూచికలపై అలసత్వమా....

**సీతానగరం నవంబర్ 18 ప్రభాతవార్త.**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలకు ఇప్పటివరకు ప్రభుత్వం ద్వారా అందిన సంక్షేమాన్ని వివరించే కరపత్రాల పట్ల ఇనగంటివారి పేట పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారు. కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేసి వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా శాసనసభ్యులు అధికారులు ప్రయత్నిస్తూంటే వారి కూడా ఉండాల్సిన కరపత్రాల పట్ల ఇలా వ్యవహరిస్తే ప్రజలకు అందించిన సంక్షేమాన్ని ఏ విధంగా తెలియచెపుతారో మరి.



# ఓటు హక్కు పై విద్యార్థులకు అవగాహన

**రౌతులపూడి, నవంబర్ 18( ప్రభాతవార్త ):**

ఓటు హక్కు పై సూర్య డిగ్రీ కళాశాల విద్యార్థులకు తాసిల్దార్ జి భీమారావు, డిప్యూటీ తాసిల్దార్ పివి సత్యనారాయణ అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును వజ్రాయుధముగా పరిగణిస్తారన్నారు. 2024 జనవరి ఒకటి నాటికి 18 ఏళ్ళు నిండిన యువతీ, యువకులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని వారు తెలియజేశారు. ప్రజాస్వామ్యంలో నేటి బాలలే రేపటి పౌరులుగా గుర్తింపు పొందడానికి ఓటు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ రఘు,విద్యార్థులు పాల్గొన్నారు.



# జగ్గంపేట సిఐగా లక్ష్మణరావు.

**జగ్గంపేట నవంబర్ 18 ప్రభాతవార్త**

జగ్గంపేట సీఐగా ఎస్.లక్ష్మణరావు బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు విఆర్ లో ఉన్న ఆయన గతంలో రాజమహేంద్రవరం 1 టౌన్ సీఐ గా పనిచేశారు. అయితే ఆయన బదిలీ పై జగ్గంపేట వచ్చారు. ఇంత వరకు ఇక్కడ సీఐగా విధులు నిర్వర్తించిన బి. సూర్య అప్పారావు బదిలీపై ఏలూరు డీఐజీ కార్యాలయానికి వెళ్లారు. దీంతో జగ్గంపేట సీఐని పలువురు రాజకీయ నాయకులు, పాత్రికేయులు, పోలీసులు మర్యాద పూర్వకంగా కలిశారు.



# భావితరాల బంగారు భవిష్యత్తుకుటిడిపి, జనసేనసంకీర్ణ ప్రభుత్వాన్నే గెలిపించాలి

## -జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, జనసేన సంయుక్త కార్యదర్శి బాలు

## -సూరంపాలెంలోబాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ

**గండేపల్లి నవంబర్ 18 (ప్రభాతవార్త):**

భావితరాల బంగారు భవిష్యత్తుకు తెలుగుదేశం, జనసేన సంకీర్ణ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు. గండేపల్లి మండలం సూరంపాలెంలో టిడిపి, జనసేన సంయుక్తంగా జనసేన ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా సంయుక్త కార్యదర్శి సూరంపాలెం బాలు, గండేపల్లి మండల తెలుగు యువత అధ్యక్షులు కుంచే రామకృష్ణ ఆధ్వర్యంలో “బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ” మహిళల చైతన్య రథయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై మహిళలతో కలిసి బాబు షూరిటీ భవిష్యత్ కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ “బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ” పర్యటనకు ప్రజల దగ్గర నుండి మంచి స్పందన వస్తుందన్నారు. పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు యొక్క సంకీర్ణ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలనే సంకల్పం ప్రతీ ఒక్కరిలోను కనిపిస్తుందన్నారు. ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపి ప్రజల కష్టాలు తో పరిపాలిస్తున్న ఈ వైసిపి ప్రభుత్వం ఎప్పుడు ఈ రాష్ట్రం నుండి పారద్రోలుదామనే ఆలోచనతో ప్రజలందరూ ఉన్నారన్నారు. ప్రజలకు ఏదో చేసెస్తున్నాం అని చెప్పుకుంటున్న ఈ వైసీపీ ప్రభుత్వం 10 రూపాయలు ఇచ్చి ప్రజల దగ్గర నుండి 100 రూపాయలు దోచెస్తున్నారని విమర్శించారు. నిత్యావసర వస్తువుల రేట్లు అన్నీ పెంచెయ్యటంతో బ్రతుకు భారంగా మారిందని, కరెంటు ఛార్జీలు కట్టుకోలేక పోతున్నాం అని, బస్సు చార్జీలు పెంచేశారని, యువతకు ఉద్యోగాలు లేవని, పాడైపోయిన రోడ్లుపై తిరగాలంటే నరకంగా ఉందని మహిళలు అనేక సమస్యలను నవీన్ తెలియజేశారు. జనసేన, టిడిపి సంకీర్ణ ప్రభుత్వంతోనే ప్రజలకు మేలు జరుగుతుందని నవీన్ అన్నారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా ఇప్పటికే మినీ మేనిఫెస్టోను అందించారని, త్వరలోనే ఫైనల్ మేనిఫెస్టో రాబోతుందన్నారు. రాబోయే రోజుల్లో ఖచ్చితంగా ఈ వైసిపి రౌడీ రాజ్యాన్ని సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు అందరూ పవన్ కళ్యాణ్ , చంద్రబాబు నాయుడులను ఆశీర్వదించాలని జ్యోతుల నవీన్ కోరారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కోర్పు సాయి తేజ, కంచుమర్తి రాఘవ, కొత్త కొండబాబు, పాలకుర్తి ఆదినారాయణ, సుంక విల్లి వీర వెంకట సత్యనారాయణ, నల్లల శివ కుంచే కోటి, నల్లాల రాజు గింజాల దుర్గాప్రసాద్ యాదవ్, దేవన వీరబాబు, కుంచే గంగాధర్, అల్లం చలపతిరావు, నల్లల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# ఆదిత్య ఫార్మసీ కళాశాలలో ఉచిత దంత వైద్య శిబిరం

**గండేపల్లి నవంబర్ 18 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఫార్మసీ కళాశాల ఎన్ ఎస్. ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఆరోగ్యంపై అవగాహన సదస్సు, ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ ఆరోగ్య సంరక్షణ అవగాహన శిబిరంలో వక్తలు మాట్లాడుతూ మంచి సమాజం రావాలంటే మంచి ఆరోగ్యం ఎంతో అవసరం, మంచి ఆరోగ్య నియమాలు ఆచరించాలని అన్నారు. అనంతరం రాజమహేంద్ర వరానికి చెందిన దంత వైద్య నిపుణులు డా. మౌలానా హుస్సేన్ ,డా. కే.నాగార్జున,డా.అహ్మద్ మొహిద్దీన్ షేక్, ఆధ్వర్యంలో ఆదిత్య సిబ్బందికి దంత పరిక్షలు నిర్వహించి తగు సూచనలు సలహాలను అందించి అవసరమైనవారికి మందులు పేస్ట్ ను అందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. సతీష్ కుమార్ మాట్లాడుతూ సదస్సు ద్వారా ఆరోగ్య సూత్రాలు తెలిపి ఆహారపు అలవాట్ల పై అవగాహన ఇవ్వడం మాత్రమే కాకుండా సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్య బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది. ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్ లు విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రేమపేరుతో మహిళా వలంటీర్ పై వేధింపులు..

## కేసు నమోదు చేసిన పోలీసులు

**అంబాజీపేట, నవంబరు 18,ప్రభాతవార్త:**

ప్రేమపేరుతో వేధిస్తూ పెళ్ళిచేసుకోసమని బెదిరిస్తున్న ఓ వలంటీర్పై అంబాజీపేట పోలీసులు కేసు నమోదు చేశారు. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాఅంబాజీపేట మండలం పుల్లేటికుర్రు పంచాయతీ పరిధిలోని సచివాలయం చెందిన వలంటీర్ గిడ్లదుర్గాప్రసాద్ కె.పెదపూడి సచివాలయంకు చెందిన మహిళా వలంటీర్ ను ప్రేమపేరుతో వేధిస్తున్నాడు. అంతే కాకుండా పెళ్ళి చేసుకోకపోతే చంపేస్తానని బెదిరిస్తున్నాడన్నారు.ఈ నెల 16న ఆ మహిళావలంటీర్ ఇంటికి వెళ్ళిన దుర్గాప్రసాద్ ఆ మహిళను నానా దుర్భాషలాడుతూ చంపేస్తాననిబెదిరించాడని తెలిపారు. దీంతో ఆ మహిళా వలంటీర్ అంబాజీపేట పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకువలంటీర్ దుర్గాప్రసాద్ పై 354, 506 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుఎస్ఐ ఏ.చైతన్యకుమార్ తెలిపారు.

# వైసీపీ పాలనలో గుంతలూరుగా మారిన బిళ్లకుర్రు

## - టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు

**కొత్తపేట నవంబర్ 18 (ప్రభాత వార్త)**

వైసీపీ ప్రభుత్వ నాలుగున్నర యేళ్ల పాలనలో బిళ్లకుర్రు గ్రామాన్ని గుంతలూరుగా మార్చారని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట మండలం బిళ్లకుర్రు గ్రామంలో శనివారం ఆయన పార్టీ శ్రేణులతో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ, రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి టీడీపీ అధికారంలోకి వచ్చాకా అమలు చేయబోయే పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేసారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం వచ్చాకా బిళ్లకుర్రు గ్రామంలో అభివృద్ధి కరువైందన్నారు. రోడ్లు అధ్వానంగా మారడంతో గ్రామస్తులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే బిళ్లకుర్రు గ్రామంపై ప్రత్యేక దృష్టి సారించి రోడ్లను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యతని అయితే అవి కల్పించడంలో ఈ వైసీపీ ప్రభుత్వం విఫలమైందని సత్యానందరావు ఆరోపించారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగల సత్తా ఉన్న ఏకైక పార్టీ తెలుగుదేశంపార్టీ అని,




అలాంటి భరోసా కల్పించే మన ప్రభుత్వాన్ని మళ్ళు అధికారంలోకి తెచ్చుకోవాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించగల సత్తా ఉన్న నాయకుడు చంద్రబాబు అని, ఆయనను ముఖ్యమంత్రిని చేసుకోవాలని, కొత్తపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, టీడీపీ అభిమానులు పాల్గొన్నారు.

# సమగ్ర కులగణనకు ప్రజలు సహకరించి విజయవంతం చేయాలి-జె.సి ఇలక్కియ

**కాకినాడ కలెక్టరేట్ నవంబర్ 18 (ప్రభాతవార్త):**

ఈ నెల 27వ తేదీ నుండి జిల్లాలో నిర్వహిస్తున్న సమగ్ర కుల గణన-2023 కార్యక్రమానికి అన్ని కులాల ప్రజలు సహకరించి విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ కోరారు.శనివారం కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశ హాలులో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుల గణన-2023 కార్యక్రమంపై కాకినాడ జిల్లా స్థాయి అవహగాహన, సూచనల స్వీకరణ కార్యక్రమాన్ని నోడల్ అధికారి, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధ్యక్షత నిర్వహించారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జేడి పి.వి.రమణమూర్తి, జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి పి.త్రినాధ్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సమగ్ర కుల గణన కార్యక్రమం ఆవశ్యకత, నిర్వహించే విధానం గురించి వివిధ కులాల, వర్గాల ప్రతినిధులగా హాజరైన మేధావులు, సంక్షేమ సంఘాల నేతలకు వివరించి, వారి సందేహాలను నివృత్తి చేశారు. దేశంలో చివరి సారిగా స్వాతంత్ర్యానికి పూర్వం 1931లో కుల గణనతో జనగణన జరిగిందని, దాదాపు ఒక శతాబ్ద కాలం తరువాత బీహార్ తరువాత రెండవ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ లో ఈ బృహత్తర కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని వారు తెలియజేశారు. ఈ నెల 27 నుండి వారం రోజుల పాటు ఈ ప్రక్రియను ప్రత్యేక శిక్షణ కల్పించిన గ్రామ, వార్డు వలంటీరు, సచివాలయ సిబ్బంది సమన్వయంతో ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ద్వారా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వలంటీరు, సచివాల సిబ్బంది, సమాచారం అందించే కుటుంబ సభ్యుడి ఈ-కెవైసి, బయోమెట్రిక్స్ నమోదుతో యాప్ లో నమోదు చేసే సమాచారానికి పూర్తి భద్రత, గోప్యత ఉంటుందని, ఒకసారి అప్ లోడ్ చేసాక ప్రభుత్వం మాత్రమే ఈ సమాచారాన్ని తెరిచే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. జాయింట్ కలెక్టర్ ఇలక్కియ మాట్లాడుతూ సమ్మిళిత, సంతులిత అభివృద్ధి ప్రణాళికలు, వ్యూహాల రూపకల్పనకు జనాభాలోని అన్ని కులాల సమాచార సేకరణ అవసరమని, ప్రభుత్వ కార్యక్రమాల ప్రయోజనాలు ఉద్దేశిత వర్గాల ప్రజలకు సమగ్రంగా అందించే విధానాల రూపకల్పనకు ఈ సమాచారం ఉపయోగపడు తుందన్నారు.కులాల వారీగా జనాభా, వారి సామాజిక, విద్య, ఆర్థిక పరిస్థితులను తెలుసుకుని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అందించేందుకు దోహదం చేస్తుందని తెలిపారు. కుల గణన పట్ల అపోహలను నివృత్తి చేస్తూ, ప్రస్తుతం రాష్ట్రంలో నిర్వహిస్తున్న కుల గణన కేవలం సామాజిక విశ్లేషణ కొరకు చేపట్టిన ప్రక్రియ మాత్రమేనని, ఈ సమాచారం ఆధారంగా ఎవరికీ ప్రస్తుతం కల్పిస్తున్న ఏ ప్రయోజనాలను తొలగించడం జరగదని తెలిపారు. అలాగే ఈ సమాచారం ఆధారంగా కుల ధృవపత్రాలు జారీ చేయరని, ఎప్పటిలాగే తహశిల్దారు పరిశీలనతోనే కుల ధృవీకరణ పత్రాల జారీ కొనసాగుతుందన్నారు. వలంటీరు, సచివాలయ సిబ్బందికి కుటుంబ యజమాని, సభ్యులు చెప్పే కుల వివరాలనే యాప్ లో నమోదు చేస్తారని, ఎటువంటి కుల ధృవపత్రాలు చూపనవసరం లేదన్నారు. ఏదేని గణన సమాచరం ఇప్పటికే ప్రభుత్వం వద్ద నమోదై ఉంటే సదరు సమాచారం ఆటోఫిల్ ద్వారా యాప్ లో నమోదౌతుందని తెలిపారు. జిల్లాలో నిర్వహిస్తున్న ఈ కుల గణన 2023 కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించాలని జెసి కోరారు. కార్యక్రమంలో అతిధులుగా పాల్గొన్న ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కుడా ఛైర్ పర్సన్ రాగిరెడ్డి చందకళాదీప్తి, అయ్యారక కార్పొరేషన్ ఛైర్ పర్సన్ ఆవాల రాజేశ్వరి, కాకినాడ అర్బన్ ఎఎంసి ఛైర్ పర్సన్ పసుపులేటి వెంకటలక్ష్మి ప్రసంగిస్తూ సామాజిక న్యాయం, సమ సమాజం లక్ష్యంగా శతాబ్ద కాలం తరువాత రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర కుల గణన చారిత్రాత్మక ఘట్టమన్నారు. కుల గణన ద్వారా ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సమగ్రంగా అంది అన్ని వర్గాల్లోని పేదల జీవ ప్రమాణాల్లో గణనీయమైన మార్పు ఆవిష్కారం కాగలదన్నారు.అనంతరం నిర్వహించిన సూచనలు, సలహాల సేకరణ కార్యక్రమంలో వివిధ వర్గాల మేధావులు, కుల పెద్దలు, కుల సంక్షేమ సంఘాల నేతలు ప్రభుత్వం చేపట్టిన కుల గణన 2023 కార్యక్రమాన్ని స్వాగతించారు. కుల గణనలో సంచార కులాల సమాచారాన్ని తప్పని సరిగా సేకరించాలని కోరారు. అలాగే కులాలు, ఉప కులాలపై అవగాహన లేని వలంటీర్లు కుల గణన నిర్వహించడం పట్ల కొంత మంది సందేహం వ్యక్తం చేస్తూ, అనుభవజ్ఞులైన రిటైర్డు ప్రభుత్వ ఉద్యోగుల సహకారం తీసుకోవాలని సూచించారు. సేకరిస్తున్న సమాచారం సున్నిత స్వభావం దృష్ట్యా భద్రత, గోప్యత అవసరమని పలువులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సూచనల సేకరణ కార్యక్రమంలో జెఎన్టియుకే ప్రొఫెసర్ యం.రమేష్, రిటైర్డు జుడిషియల్ మెజిస్ట్రేట్ దొమ్మేటి సుధాకర్, ఎజిపి గెద్దాడ వెంకటేశ్వరులు, రిటైర్డు డియంహెచ్ఓ డా.యం.పవన్ కుమార్, కుల పెద్దలు, సంఘాల నేతలు పాల్గొని తమ సలహాలు, సూచనలు తెలిపారు.




# రూ.12.65 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన హోంమంత్రి తానేటి వనిత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత లబ్ధిదారులకు అందజేశారు. శనివారం హోంమంత్రి వారి క్యాంపు కార్యాలయంలో తూర్పు గోదావరి జిల్లాకు చెందిన 7 మంది బాధిత కుటుంబాలకు 12 లక్షల 65 వేల రూపాయల విలువ గల చెక్కులను హోంమంత్రి అందించారు. చెక్కులు తీసుకున్న వారిలో కుసులూరి విజయలక్ష్మి 65 వేలు, కుక్కల సింహాచలం 65 వేలు, మాసా వీర్రాజు రెండు లక్షలు, గుత్తుల నాగరాజు లక్ష, గాడా పుష్ప ఆరు లక్షల యాభై వేలు, కర్రి రాంబాబు లక్షా యాభై వేలు, కోమలి ఝాన్సీ రాణి 35 వేల రూపాయలను అందుకున్నారు. ఈ సందర్భంగా హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న పేదలకు నేనున్నానంటూ ముఖ్యమంత్రి సహాయ నిధి అభయహస్తం అందిస్తూ వారికి కొండంత అండగా జగనన్న ప్రభుత్వం నిలుస్తున్నదన్నారు. జిల్లాకు సంబంధించిన బాధిత కుటుంబాల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగానే వెంటనే స్పందించి.. వారికి అండగా తగిన ఆర్థిక సాయ మొత్తాన్ని మంజూరు చేసి బాధిత కుటుంబాలకు అండగా నిలిచారన్నారు. జగనన్న ప్రభుత్వం పేదల పక్షపాత ప్రభుత్వమని మరోసారి రుజువు చేశారన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, హోంమంత్రి తానేటి వనితల అందించిన సాయం ఎప్పటికీ మరిచిపోలేనని బాధిత కుటుంబాలు ధన్యవాదాలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# రబీకి వారాబందీ విధానంలోనే సాగునీరు సరఫరా

**కాకినాడ, నవంబర్ 18, (ప్రభాతవార్త):**

జిల్లాలో గోదావరి కాల్వల ఎగువ ప్రాంతాల్లో లిఫ్ట్ ల సహాయంతో రబీ సాగు చేసే రైతులకు కూడా వారాబందీ విధానంలోనే సాగునీరు సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా.. వ్యవసాయ, ఇరిగేషన్, రెవెన్యూ, ఏపీఎస్ఐడీసి, లిఫ్ట్ ఇరిగేషన్ అధికారులు, వివిధ నీటి సంఘాల ప్రతినిధులతో కలిసి రబీ సాగునీరు విడుదలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కృతికా శుక్లా మాట్లాడుతూ జిల్లాలో గోదావరి కాలువ ఎగవన సామర్లకోట మండలం కాపవరం, పెద్ద బ్రహ్మదేవం, వేట్లపాలెం, జి.మేడపాడు గ్రామాల వద్ద ఐదు ప్రాంతాల్లో లిఫ్టుల సహాయంతో రైతాంగం పంటలు పండించు కుంటున్నారన్నారు. ఈ రబీ సీజన్లో ఆయకట్టు చివరి భూముల రైతులకు కూడా సాగునీరు అందించాలనే ప్రభుత్వ ఆదేశాల కనుగుణంగా, అందుబాటులో ఉన్న నీటి సమర్థ యాజమాన్యం క్రింద, లిఫ్టుల సహాయంతో సాగు చేసే రైతులకు కూడా వారాబందీ విధానంలోనే సాగు నీరు విడుదల చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వారాబందీ ప్రక్రియను రైతులు ఎవ్వరూ ఉల్లంఘించకుండా నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం, నిర్ణయించిన సమయాల్లో మాత్రమే లిఫ్ట్ ఇరిగేషన్ కింద రైతులకు సాగునీరు వినియోగించుకునేలా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా లిఫ్ట్ లకు విద్యుత్ సరఫరా ఎనిమిది గంటలు మాత్రమే ఇవ్వాలని ఆదేశించారు. షెడ్యూల్ ప్రకారం 120 రోజుల పంట కాల వరి వంగడాలను ఎంచుకుని, డిసెంబర్ 05 లోపు నారుమడులు వేసుకునేలా వ్యవసాయ అధికారులు అన్ని ఆర్బీకేల్లో రైతులకు సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. మార్చి 30 తర్వాత సాగు నీరు ఇవ్వడం జరగదనే విషయాన్ని రైతులకు స్పష్టంగా వివరించాలన్నారు. రబీ సాగునీటి విడుదల సమయంలో వరి పంటకు తప్ప ఆక్వాచెరువుల వినియోగానికి ఎట్టి పరిస్థితుల్లోనూ గోదావరి నీరు అనుమతి లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. సంబంధిత గ్రామాల నీటి సంఘాలకు సమావేశం నిర్వహించి రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో వ్యవసాయ శాఖ ఏడీ పద్మశ్రీ, ఇరిగేషన్ అధికారులు, ఏపీఎస్ఐడీసి డిఈలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి చంద్రబాబు పాలన కావాలి

## : సీఎం జగన్ కు ఒక్క చాన్స్ ఇచ్చి తప్పు చేసాం

## - మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మీ , జనసేన రాష్ట్ర కార్యదర్శి సరోజ

**కాకినాడ రూరల్, నవంబరు 18(ప్రభాతవార్త):**



రాష్ట్రంలో అరాచకం తప్ప అభివృద్ధి శూన్యమని, రాష్ట్రానికి చంద్రబాబు పాలన కావాలని, వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడమే టీడీపీ, జనసేన పార్టీల లక్ష్యమని కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మీ సత్యనారాయణ, జనసేన రాష్ట్ర కార్యదర్శి పోలసపల్లి సరోజ అన్నారు. శనివారం కాకినాడ రూరల్ మండలంలోని స్వామి నగర్ లో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ కాలనీ ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్ కు ఒక్క అవకాశం ఇచ్చి తప్పు చేశామని ,రాష్ట్రాన్ని స్వర్గంగా మారుస్తామని మాయ మాటలు చెబితే.. ప్రజలు నమ్మి ఓటు వేశారని, దీని ఫలితంగా నాలుగున్నరేళ్ల నుంచి అరాచక పాలనలో మగ్గిపోతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలకు మూడు రాజధానులంటూ మోసపూరిత మాటలతో నాలుగున్నరేళ్లుగా రాజధానే లేకుండా చేశారని ఎద్దేవ చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి జగన్ కక్షపూరిత పాలన సాగిస్తు ప్రజలను, ప్రతిపక్షాలను భయ భ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ప్రశ్నించిన వారిని అక్రమ కేసులతో భయపెడుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి విఫలమయ్యారని, తన అవినీతిని ప్రజల్లో ఎండగడుతున్నందునే చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించారని అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపి జనసేన ఉమ్మడి అభ్యర్థులను గెలిపించి జగన్‌కు బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు ఎలగా లోవరాజు, మట్టా రాము, కొమిరిశెట్టి నర్సింగరావు, పలివెల గాయత్రి, పడమటి వీరబాబు, బావిశెట్టి పాపారావు, రాంబాబు, భద్ర రావు, బొజ్జ భవాని సాంబశివరావు, పెంకే వీరబాబు, జక్కే అప్పన్న, శర్మ, గంజా రాంబాబు జనసేన నాయకులు పోలసపల్లి చెరియన్ శ్రీనివాసరావు, జొమ్ము దీవెన కుమారి, పోలిపత్తి స్వామి, పిల్ల రమ్య జ్యోతి, నరాల భాస్కర్, గుగ్గిలపు కిషోర్ పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ ఎవరికో?

## ఇప్పటి వరకూ 8 మందికి దక్కిన అవార్డు



హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త: వరల్డ్ కప్ టోర్నీలో ఉత్తమ ఆటగాడిని ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డుతో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) సత్కరిస్తుంది. ఈ నేపథ్యంలో ఈ 2023 వరల్డ్ కప్ టోర్నీలో హీరో ఎవరనేది ఆసక్తికరంగా తయారయింది. ఈ ఎడిషన్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా ఏ ఆటగాడికి దక్కుతుందో అనేదానిపై ప్రస్తుతం సర్వత్రా చర్చ జరుగుతోంది. ఈ టోర్నీలో భారత్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఇప్పటికే 711 పరుగులు బాదిటాప్‌లో ఉన్నాడు. ఈ క్రమంలో వరల్డ్ కప్ చరిత్రలోనే అత్యధిక పరుగులు కొట్టిన బ్యాటర్‌గా నిలిచాడు. ఇక కెప్టెన్ రోహిత్ శర్మ 550 పరుగులు చేసి నిలకడగా జట్టుకు అదిరే ఆరంభాలు అందిస్తున్నాడు. వీరితో పాటు, పేస్ బౌలర్ షమీ ఇప్పటికే 23 వికెట్లు తీసి అగ్ర స్థానంలో ఉన్నాడు. ఈ లిస్ట్‌లో ఆస్ట్రేలియా స్పిన్నర్ 22 వికెట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. అంతేకాకుండా భారత్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా కూడా నిలకడగా రాణిస్తూ 18 వికెట్లు పడగొట్టాడు. ఈ నేపథ్యంలో ప్లేయర్ ఆఫ్‌ది టోర్నీ ఎవరిని వరిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. కాగా అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో తొలిసారిగా 1975లో వన్డే ప్రపంచ కప్ టోర్నమెంట్‌ను ప్రారంభించింది. అయితే తొలి నాలుగు ఎడిషన్లకు భిన్నంగా 1992 ప్రపంచ కప్ స్టార్ట్ అయింది. ఈ ఎడిషన్ నుంచే టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనపరచిన ప్లేయర్‌ను క్రికెట్ కౌన్సిల్ మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డుతో సత్కరిస్తోంది. అప్పటి నుండి వరుసగా 8 ఎడిషన్లలో ఈ అవార్డును ఆయా ఆటగాళ్లకు ప్రదానం చేసింది. అయితే ఎనిమిదిలో భారత్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ జట్ల ప్లేయర్లు రెండేసి సార్లు ఈ అవార్డులు పొందగా, శ్రీలంక, దక్షిణాఫ్రికా ఆగటాళ్లు ఒక్కోసారి చొప్పన ఈ అవార్డును దక్కించుకున్నారు. 1992లో జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ మార్టిన్ క్రోవ్ ప్రపంచ కప్ హిస్టరీలో తొలి మ్యాన్ ఆఫ్‌ది సిరీస్ అవార్డును అందుకున్నాడు. ఆ టోర్నీలో మార్టిన్ 9 మ్యాచ్‌ల్లో 456 పరుగులు చేశాడు. కానీ ఈ ఎడిషన్‌లో కివీస్ సెమీస్‌లోనే నిష్క్రమించింది. అలాగే 1992 మ్యాచ్‌లో శ్రీలంక దిగ్గజ క్రికెటర్ సనత్ జయసూర్య ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచాడు. ఈ ఎడిషన్‌లో అతడు 221 పరుగుతో సహా 7 వికెట్లు పడగొట్టాడు. ఈ టోర్నీలో శ్రీలంక విజేతగా కూడా నిలిచింది. ఇక 1999లో జరిగిని వర్ల్డ్ కప్ టోర్నీలో దక్షిణాఫ్రికా మాజీ ప్లేయర్ లాన్స్ క్లూస్‌నర్ ఆల్ రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టాడు. బ్యాట్‌తో 281 పరుగులు చేఇన క్లూస్‌నర్ 17 వికెట్లు నేలకూల్చి ఈ టోర్నీలో మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డును సొంతం చేసుకున్నాడు. కాగా 2003 సంవత్సరంలో మాస్టర్ బ్లాస్టర్ సచిన్ తెందూల్కర్ వరల్డ్ కప్‌లో మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డును అందుకున్న తొలి భారత్ జట్టు ప్లేయర్‌గా నిలిచాడు. సచిన్ ఏకంగా ఈ టోర్నీలో 673 పరుగులు బాది రికార్డు నెలకొల్పాడు. ఈ రికార్డును దాదాపు 20 ఏళ్ల తర్వాత ప్రస్తుత 2023 ప్రపంచ కప్ టోర్నీలో విరాట్ కోహ్లీ బద్దలుగొట్టాడు. 2007లో ఆస్ట్రేలియా బౌలర్ గ్లెన్ మెక్‌గ్రాత్ ప్రపంచ కప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచాడు. ఇతను టోర్నీలో 26 వికెట్లు పడగొట్టి ఈ అవార్డును అందుకున్న తొలి బౌలర్‌గా నిలిచాడు. అప్పటి వరకూ ఈ అవార్డును బ్యాటర్ లేదా ఆల్ రౌండర్‌లు దక్కించుకున్నారు. అలాగే 2011లో భారత్ రెండో సారి వరల్డ్ కప్‌ను సొంతం చేసుకున్న వేళ భారత్ జట్టు ఆల్ రౌండర్ యువరాజ్ సింగ్ మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డును అందుకున్నాడు. 2011లో భారత్ విశ్వ విజేతగా నిలవడంలో యువరాజ్ పాత్ర కీలకమైంది. ఈ టోర్నీలో యువరజ్ 362 పరుగులు, 15 వికెట్లు తీసి ఆల్ రౌండ్ ప్రదర్శనతో మెరిశాడు. 2015లో ఆస్ట్రేలియా పేస్ బౌలర్ మిచెల్ స్టార్క్ ఆ ఎడిషన్‌లో 22 వికెట్లు తీస ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచాడు. అయితే వరల్డ్ కప్ హిస్టరీలో ఈ అవార్డును అందుకున్న రెండో బౌలర్ స్టార్క్ అయితే రెండు సార్లు కూడా ఈ అవార్డు ఆసీస్ బౌలర్లకే దక్కింది. అలాగే 2019లో జరిగిన ప్రపంచ కప్‌లో న్యూజిలాండ్ కెప్టెన్ కేన్ విలియమ్స్‌ను ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డు వరించింది. ఈ టోర్నీలో కేన్ 578 పరుగులు చేశాడు.

# వరల్డ్ కప్ హై ఓల్టేజ్ మ్యాచ్ అంపైర్ల ఎంపిక

హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త: భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న వన్డే వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌కు అంపైర్లను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఎంపిక చేసింది. ఈ హై ఓల్టేజ్ మ్యాచ్‌కు సంబంధించి సమ్మిట్ క్లాస్‌కు ఆన్ ఫీల్డ్ అంపైర్లుగా రిచర్డ్ ఇల్లింగ్ వర్త్ (ఇంగ్లండ్), రిచర్డ్ కెటిల్ బరో (ఇంగ్లండ్)లను ప్రకటించింది. భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగిన సెమీ ఫైనల్‌కు ఇద్దరు ఆన్ ఫీల్డ్ అంపైర్లలో ఇల్లింగ్ వర్త్ ఒకరు, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మధ్య జరిగిన సెమీ ఫైనల్‌లో కెటిల్ బరో అంపైర్గా వ్యవహరించారు. ఫైనల్‌కు జోయెల్ విల్సన్ (వెస్టిండీస్), క్రిస్టోఫర్ గఫానీ (న్యూజిలాండ్) థర్డ్, ఫోర్త్ అంపైర్లుగా ఉంటారు. విల్సన్, గఫానీలు భారత్ వర్సెస్ న్యూజిలాండ్, ఆస్ట్రేలియా వర్సెస్ దక్షిణాఫ్రికా సెమీ ఫైనల్స్‌కు థర్డ్ అంపైర్లుగా ఉన్నారు.

# ప్రత్యేక ఆకర్షణగా ఫైనల్ మ్యాచ్

## లేజర్ లైట్ షో, బాలీవుడ్ సింగర్స్ పెర్ఫార్మెన్స్

హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త: వన్డే వరల్డ్ కప్ టోర్నీకి ఆతిథ్య భారత్ ఫైనల్‌ను అట్టహాసంగా, ప్రత్యేక ఆకర్షణగా నిర్వహించాలని నిర్ణయించింది. 2023 వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ ప్రారంభం, ముగింపు వేడుకలను గ్రాండ్‌గా చేయనుంది. గుజరాత్‌లోని అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియంలో ఆదివారం ఈ టైటిల్ మ్యాచ్‌లో జరగనుంది. ఈ మేరకు బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బీసీసీఐ) వీటికి సంబంధించిన వివరాలను శనివారం అధికారికంగా ప్రకటించింది. ఎప్పుడెప్పుడుఏయేకార్యక్రమాలు ఉంటాయో అనేది షెడ్యూల్‌ను విడుదల చేసింది. మునుపెన్నడూ లేని విధంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ఫైనల్ మ్యాచ్ జరగనున్నట్లు ఒక ప్రకటనలో వెల్లడించింది. వరల్డ్‌కప్‌తుది మ్యాచ్ ప్రారంభమయ్యే 2 గంటలకు ముందు మధ్యాహ్నం 1.35 గంటల నుండి 1.50 గంటల మధ్య వాయుసే విన్యా సాలు జరగనున్నాయి. భారత వైమానిక దళానికి చెందిన సూర్య కిరణ్ ఏవియేషన్ బృందం ఆధ్వర్యంలో ఈ వాయుసేన విన్యాసాలు నిర్వహిస్తుంది. అలాగే తొలుత డ్రింక్స్ బ్రేక్ ఏర్పాటు చేసింది. గుజరాత్‌కు చెందిన ప్లేబ్యాక్ సింగర్ ఆదిత్య గాధ్వీ పెర్ఫార్మెన్స్ ఉండనుంది. పలు గుజరాతీ సినిమాల్లో పనిచేసిన విశేష అనుభం ఆదిత్య గాధ్వీకి ఉంది. పలు భాషల్లో సైతం అవలీలగా పాటు పాడిన నైపుణ్యం ఉంది. అలాగే ఇన్నింగ్స్ బ్రేక్ సమయంలో తొలి ఇన్నింగ్స్ తర్వాత బ్రేక్ సమయంలో అద్భుతమైన సాంస్కృతిక కార్యక్రమం ఉండనుంది. ఈ కార్యక్రమంలో పాపులర్ సింగర్స్ ప్రతీమ్ చక్రబొర్తి, జొనితా గాంధీ, నకాశ్ అజీజ్, అమిత్ మిశ్రా, అక్సా సింగ్, తుషార్ జోషి ప్రదర్శన ఏర్పాటు ఉంటుంది. ఇక సెకండ్ డ్రింక్స్ బ్రేక్ టైమ్‌కు సంబంధించి రెండో ఇన్నింగ్స్ విరామ సమయంలో లేజర్ లైట్ షో ఉండనుందని భారత్ క్రికెట్ బోర్డు పేర్కొంది. మరోపక్క ఫైనల్ మ్యాచ్ సందర్భంగా ఫ్యాన్స్ ఇప్పటికే భారీసంఖ్యలో అహ్మదాబాద్ చేరుకుంటున్నారు. ఈ మెగా ఫైనల్ మ్యాచ్‌ను వీక్షించేందుకు దేశంతో పాటు, ప్రపంచ వ్యాప్తంగా పలువురు ప్రముఖులు, విఐపీలు వస్తుండటంతో అందుకు తగినట్లుగా రవాణా సౌకర్యాలకు సంబంధిత కేంద్ర ప్రభుత్వ శాఖలు ఏర్పాట్లు చేశాయి.

# బిగ్ స్క్రీన్లపై టైటిల్ పోరు

## వరల్డ్ కప్‌తో ఓటర్లకు గాలం

హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త: తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న వేళ రాజకీయ నేతలు ఓటర్లను ఆకర్షించేందుకు వచ్చిన ఏ అవకాశాన్ని వదులుకోవడం లేదు. ఈ క్రమంలోనే ప్రస్తుతం వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌తో ఓటర్లకు గాలం వేసేందుకు వివిధ పార్టీల నేతలు సిద్ధమయ్యారు. ముఖ్యంగా యువను ఊపేస్తున్న వరల్డ్ కప్ ఫీవర్‌నుసొమ్ము చేసకునేందుకు అన్నిపార్టీల నేతలు ప్రయత్నాలు ప్రారంభించారు. ఇండియా ఫైనల్స్‌కు చేరడం, దీనికి ప్రత్యర్థి గట్టి పోటీ ఇచ్చే ఆస్ట్రేలియా కావడంతో ఈ మ్యాచ్‌పై భారీ అంచనాలు ఉన్నాయి.

2003లో భారత్‌ను ఓడంచిన ఆస్ట్రేలియాతో లెక్క సరిచేయడానికి బారత్‌కు 20 ఏళ్ల తర్వా త వచ్చిన అవకాశం కావడంతో ఈమ్యాచ్ ఉత్కంఠ కలిగిస్తోం ది. దీంతో గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు, తమ తమ నియోజకవర్గాల పరిధిలో క్రికెట్ అభిమానులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించే పనిలో పార్టీల నేతలు ఉన్నారు. ఆయా ప్రాంతాల్లో పెద్ద పెద్ద ఎల్ఈడీ తెరలను ఏర్పాటు చేసి ఆదివారం మధ్యాహ్నం 2 గంటకు ప్రారంభమయ్యే వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌ను ప్రత్యక్ష ప్రసారం చేసే పనిలో పడ్డారు. ఇలా బిగ్ స్క్రీన్లను ఏర్పాటు చేసి మ్యాచ్‌ను లైవ్ ఇవ్వడం ద్వారా ముఖ్యంగా యువ ఓటర్లకు గాలం వేయవచ్చని నేతలు భావిస్తున్నట్లు తెలియవచ్చింది. మరోపక్క మ్యాచ్ మధ్యలో ఓవర్ పూర్తయినప్పుడు సెకన్ల వ్యవధిలో పలు ప్రకటనలు వస్తుంటాయి. ఆ సమయంలో తమ పార్టీ గుర్తుకు ఓటేయాలంటూ అభ్యర్థించే ప్రకటనలను ప్రసారం చేసే పనిలో నిమగ్నమైనట్లు సమాచారం. కాగా వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌ను ప్రజలు ఒకే చోట వీక్షించేలా ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద పెద్ద స్క్రీన్లను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో 13 ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో భారీ స్క్రీన్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రకటించింది. దాదాపు 2 లక్షల మందికి పైగా ఈ మ్యాచ్ చూసేలా పెద్ద పెద్ద స్క్రీన్లను వినియోగిస్తున్నట్లు తెలిపింది. ఇందుకయ్యే మొత్తం ఖర్చును అసోసియేషన్ భరిస్తోంది. దేశంలోనే తొలిసారిగా వరల్డ్ కప్-2003 సెమీ ఫైనల్ మ్యాచ్‌ను అభిమానులు వీక్షించే విధంగా విజయవాడ, విశాఖపట్నం, కడపలో ఏర్పాటు చేసిన బిగ్ స్క్రీన్లకు మంచి స్పందన వచ్చిందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని ఫైనల్ మ్యాచ్‌ను రాష్ట్రంలోని అన్ని ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో క్రికెట్ ప్రియులు వీక్షించే విధంగా అందుబాటులోకి తెస్తున్నట్లు పేర్కొంది.

# సెలక్షన్ కమిటీ ఛైర్మన్‌గా సోహైల్ తన్వీర్

## పాక్ క్రికెట్ మేనేజ్‌మెంట్‌లో కీలక నియామకాలు

హైదరాబాద్, నవంబరు18, ప్రభాతవార్త:ప్రపంచ కప్-2023లో పేలవంగా ప్రదర్శించి ఘోర పరాజయం పాలైన పాకిస్థాన్ క్రికెట్‌కు సంబంధించి కింది నుండి పై స్థాయి వరకూ ప్రక్షాళన చేస్తోంది. వరల్డ్ కప్‌లో ఆడిన తీరుకు బాధ్యత వహిస్తూ జట్టు కెప్టెన్‌తో సహా, సెలక్షన్ బోర్డ్‌లో పలు కీలక వ్యక్తులు తమ తమ పదవులకు ఇప్పటికే రాజీనామా చేశారు. మరోపక్క పాకిస్థాన్ త్వరలో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్ల నుండి. ఈ క్రమంలో ఆస్ట్రేలియాపర్యటనకు ముందే పాకిస్థాన్‌క్రికెట్ బోర్డు పలునియమాకాలు చేపట్టింది. ఇందులో భాగంగా రెండు రోజుల క్రితం టీ-20, టెస్టులకు కొత్త కెప్టెన్‌లను ప్రకటించిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తాజాగా మేనేజ్‌మెంట్‌లోని కీలక పదవుల్లో నియామకాలు చేపట్టింది. ఇందులో భాగంగా పాకిస్థాన్ జూనియర్ సెలక్షన్ కమిటీ ఛైర్మన్‌గా మాజీ క్రికెటర్ సోహైల్ తన్వీర్‌ను నియమించింది. ఈ సెలక్షన్ కమిటీ పాకిస్థాన్ అండర్ 19 జట్టు సభ్యులను ఎంపిక చేస్తుంది. కింది స్థాయి నుండే సమర్థత కలిగిన వారిని ఎంపిక చేయనుంది. అలాగే చీఫ్ సెలెక్టర్‌కు సంబ్ధంధించి పాకిస్థాన్ మాజీ క్రికెటర్ ఇంజామామ్ ఉల్ హక్ వరల్డ్ కప్ సెమీస్‌లో ఓటమి తర్వాత తాజాగా చీఫ్ సెల్టర్ పదవికి రాజీనామా చేశారు. దీంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మాజీ బౌలర్ వహాబ్ రియాజ్‌కు చీఫ్ సెలెక్టర్ బాధ్యతలను అప్పగించింది. కాగా 2008లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన రియాజ్ 27 టెస్టులు, 91 వన్డేలు, 36 టీ-20 మ్యాచ్‌లు ఆడాడు. మూడు ఫార్మాట్లలో కలిపి 237 వికెట్లు తీశాడు. అలాగే డైరక్టర్ అండ్ హెడ్ కోచ్‌కు సంబంధించి పాకిస్థాన్ పురుషుల జట్టు డైరక్టర్, జట్టు హెచ్ కోచ్‌గా మాజీ క్రికెటర్ మహ్మద్ హాఫీజ్‌ను నియమించింది. హాఫీజ్ ఇది వరకూ బీసీబీ టెక్నికల్ కమిటీలో సభ్యునిగా ఉన్నాడు. ఇక పాకిస్థాన్ తరపున హాఫీజ్ 55 టెస్టులు, 218 వన్డేలు, 119 టీ-20 మ్యాచ్‌లకు ప్రాతనిధ్యం వహించాడు. అన్ని ఫార్మాట్లలలో కలిపి 12,780 పరుగులు చేసి 253 వికెట్లు పడగొట్టాడు. వీటితో పాటు టీ-20 కెప్టెన్‌గా పేస్ బౌలర్ షహీన్ షా ఆఫ్రిదీని, టెస్ట్ కెప్టెన్‌గా బ్యాటర్ షాన్ మసూద్‌ను నియమించింది.

# హిందూజా చేతికి రిలయన్స్ కేపిటల్

న్యూఢిల్లీ, నవంబరు 18: ఒకప్పుడు దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా బిలియనీర్ల జాబితాలో అనిల్ అంబానీ ఒకరుగా నిలిచిన విషయం విదితమే. అయితే వాక్యపారాలు కుప్ప కూలడం తో ఆయన కంపెనీలు దివాలా తీశాయి. బిలియనీర్ కూడా పేదవాడిగా మారిపోయారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ కేపిటల్ కంపెనీ రిజల్యూషన్ ప్లాన్‌ను రిజర్వ్ బ్యాంకు ఆమోదించింది. రిజర్వ్ బ్యాంకరు తాజా చర్యతో హిందూజా గ్రూప్ కంపెనీ ఇండస్ ఇండ్ ఇంటర్నేషనల్ హోల్డింగ్స్ లిమిటెడ్ (ఐఐహెచ్ఎల్) రిలయన్స్ కేపిటల్ కొనుగోలుకు మార్గం సుగమ మైంది. మరోవైపు రిలయన్స్ కేపిటల్ స్టాక్ బిఎస్ఇ ఇండెక్స్‌లో ట్రేడింగ్ పరిమితం చేయబడిన విషయం విదితమే. అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ కేపిటల్ స్టాక్ మార్కెట్‌కు అడ్మినిస్ట్రేటర్ నవంబరు 17, 2023 లేఖ ద్వారా రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నుంచి అందిన గ్రీన్ సిగ్నల్ గురించి వెల్లడించింది. అప్పుల ఊబిలో ఉన్న కంపెనీ కొనుగోలుకు హిందూజా గ్రూప్ రూ.9,650 కోట్లు వెచ్చించేందుకు ఆఫర్ చేసే అత్యధిక బిడ్డర్‌గా నిలిచింది. చెల్లింపుల్లో డిఫాల్ట్ కావడంతో పరిపాలనా సమస్యల దృష్ట్యా రిలయన్స్ కేపిటల్ బోర్డును రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నవంబరు 29, 2021న రద్దుచేసిన విషయం విదితమే. దీంతో కార్పొరేట్ దివాలా పరిష్కార ప్రక్రియ (సిఐఆర్‌పి)కి సంబంధించి రిజర్వ్ బ్యాంకు నాగేశ్వరరావు వైని నిర్వాహకుడిగా నియమించింది. ఫిబ్రవరి 2022లో రిలయన్స్ కేపిటల్ విక్రయానికి ఆర్‌బిఐ నియమించిన అడ్మినిస్ట్రేటర్ లిక్విడేషన్ ప్రక్రియలో భాగంగా బిడ్లను ఆహ్వానించింది.

# సిఇఒను తొలగించిన ఓపెన్‌ఎఐ




ముంబై, నవంబరు 18: ప్రస్తుతం ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో చాట్‌జిపిటి పెను సంచనలంగా మారిన విషయం విదితమే. ఇది ప్రపంచ దిగ్గజాలైన గూగుల్-మైక్రోసాఫ్ట్ మధ్య పెద్ద పోటీకి తెరదీసింది. తాజాగా కంపెనీలో జరుగుతున్న పరిణామాలు వ్యాపార రంగంలోనే పెద్ద షాకింగ్ వార్తగా నిలిచింది. వాస్తవానికి ఓపెన్ ఎఐ సంస్థ చాట్‌జిపిటిని నిర్మించింది. ఈ కంపెనీకి సామ్ ఆల్ట్ మన్ సిఇఒగా ఉండేవారు. అయితే అతని పనితీరుతో తృప్తిచెందని కంపెనీ బోర్డు శామ్‌ను బోర్డు నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఆయన స్థానంలో తాత్కాలికంగా చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ మిరా మురాతీ బాధ్యతలు చేపట్టారు. ఈ ప్రకటనతో కంపెనీ సహ-వ్యవస్థాపకుడు గ్రిగ్ బ్రోక్మెన్ కంపెనీని వీడుతున్నట్లు కొన్ని గంటల్లో ప్రకటించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఫుల్‌టైమ్ సిఇఒ కోసం కంపెనీ అధికారిక శోధనను నిర్వహించనున్నట్లు బోర్డు ప్రకటించింది. యాప్‌ను విడుదల చేయాలనే ఆల్ట్‌మాన్ గత సంవత్సరం తీసుకున్న నిర్ణయం అతను ఊహించని విధంగా ఫలించింది. నిష్క్రమణపై స్పందిస్తూ, ఓపెన్ ఏఐలో తాను గడపిన సమయాన్ని ప్రేమిస్తున్నట్లు మాజీ సిఇఒ సామ్ ఆల్ట్‌మన్ పేర్కొన్నారు. ఆ సమయంలో ప్రతిభావంతులైన వ్యక్తులతో కలిసి పనిచేయడం ఇష్టపడ్డారని పేర్కొన్నారు. అయితే రానున్న కాలంలో ఆయన ప్రత్యర్థి కంపెనీల్లో చేరతారా అనే విషయం తెలియాల్సి ఉంది. ఇదే క్రమంలో నిష్క్రమించిన సహవ్యవస్థాపకుడు గ్రిగ్ కంపెనీ ప్రారంభం గురించి గుర్తుచేసుకున్నారు. 8యేళ్ల కిందట తన అపార్ట్‌మెంట్‌లో కంపెనీని ప్రారంభించినప్పటి నుంచి కలిసి నిర్మించడంపై తాను చాలా గర్వపడుతున్నానని చెప్పారు. బృందంగా కష్టమైన మరియు గొప్ప సమయాలను ఎదుర్కొన్నామని గుర్తుచేసుకున్నారు.

# నయా వ్యాపారంలోకి ముఖేష్ అంబానీ

ముంబై, నవంబరు 18: రిలయన్స్ జియో ఒక క్లౌడ్ ఆధారిత ల్యాప్‌టాప్‌ను ప్రారంభించాలని యోచిస్తోంది. దీనిని 'డంబ్ టెర్మినల్' అని పిలుస్తారు. దీని ధర సుమారు రూ.15వేలు ఉండనుంది. సాదారణంగా ఒక పర్సనల్ కంప్యూటర్ కొనడానికి ప్రస్తుతం రూ.50వేలు ఖర్చువుతుంది. అందుకే హార్డ్‌వేర్ అమ్మ కాలతో పాటుగా దేశంలో వినియోగదారులకు నెలవారీ క్లౌడ్ పర్సనల్ కంప్యూటర్లను సబ్‌స్క్రిప్షన్ ప్రాతిపదికన అందించాలని జియో యోచిస్తోంది. క్లౌడ్ ల్యాప్‌టాప్ మెమరీని, ప్రాసెసింగ్‌ను జియో క్లౌడ్‌కి మారుస్తుంది. దీని కారనంగా వినియోగదారులు వేగవంతమైన సేవలను పొందేందుకు వీలు కల్పించబడుతుంది. కొత్త కంప్యూటర్ లేదా ల్యాప్‌టాప్ కొనుగోలు చేయకూడదనుకునే వారు కంప్యూటింగ్ ఫీచర్‌లను యాక్సెస్ చేయడానికి క్లౌడ్ పిసి సాఫ్ట్‌వేర్‌ను ఏదైనా డెస్క్‌టాప్ లేదా స్మార్ట్‌టివిలో ఇన్‌స్టాల్ చేయవచ్చు. కేవలం జియో ఓఎస్ మాత్రమే కాకుండా విండోస్ కూడా సపోర్ట్ చేస్తుందా లేదా అనే విషయంపై ఇంకా స్పష్టత లేదు. ఈ క్లౌడ్ ల్యాప్‌టాప్‌ను దేశీయ మార్కెట్లలో తీసుకొచ్చేందుకు జియో ఇప్పటికే ప్రముఖ పిసి తయారీ సంస్థలైన హెచ్‌పి, ఏసర్, లెనోవోలతో కలిసి పనిచేస్తోందని తెలిసింది. అలాగే హెచ్‌పి క్రోమోడబుక్స్‌తో ఇప్పటికే ట్రయల్స్ నిర్వహించింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న హైబ్రిడ్ వర్క్ ట్రెండ్, రిమోట్ వర్క్ కోసం డేటా సురక్షితంగా నిర్వహించుకునేందుకు జియో తీసుకొస్తున్న కొత్త సాంకేతికత ఎక్కువగా ఉపయోగపడుతుందని కంపెనీ చెబుతోంది. డిజిటల్ సేవల రంగంలో బలమైన ఉనికిని నెలకొల్పడానికి జియో విస్తృత లక్ష్యంతో భాగంగా తాజా వ్యూహాన్ని తీసుకొస్తోందని నిపుణులు చెబుతున్నారు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat No.22, G Block, Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones : 2706784, 2706785, 2706786, 2706787 2706622, Fax:2706522,.RNI No. 64863. Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act.